
ఆంధ్రసచిత్రవార

పత్రిక



5-4-63

25 నయాపైసలు


శ్రేష్ఠతలో విశిష్టమైన కాఫీ
Fresh Fragrant & Delicious
ANDHRA Coffee
Quality is our Motto
ఆహ్లాదమైనసువాసన
దివ్యమగురుచి
G.V.RAO.GNT.
ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ
H.O. గుంటూరు-2.

ఉత్తరాలు

ముఖచిత్రం

ఉగాది ప్రత్యేక సంచికగా వెలువడిన వార పత్రిక ఆకర్షణీయమైన ముఖచిత్రంతో, చక్కటి కథ (లతో) కాని కథలు కల్గి చాలా బాగుంది. కాని ఎక్కువ సినిమా బొమ్మలు వేయకపోవటం పెద్ద లోటని పించింది.

గుండుమళ్ల వెంకటరామారావు (శ్రీకాకుళం)

* * *

22—3—63 సచిత్ర వారపత్రిక ముఖచిత్రం నా అభిమాన తార దేవిక రూపం నన్ను ఆనందపరచి నది.

కొల్లా (భోపాల్)

తెరమీద - తెర వెనుక

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "తెరమీద, తెర వెనుక" శీర్షిక బాగుంది. ప్రఖ్యాత రచయిత, యువ దర్శకుడు అయిన కె. ప్రత్యగాత్మను గురించి పరిచయం చేసినందుకు చాలా ఆనందించాము.

ఆవంత్స శేషగిరిరావు, మోటూరి కృష్ణ (తాళ్లూరు)

* * *

22—3—63 పత్రికలో '.... తెరవెనుక' కు మరలినందుకు సంతోషం. మా అభిమాన నవ యువ దర్శకులు శ్రీ ప్రత్యగాత్మతో '.... తెర వెనుక' కు శ్రీకారం చుట్టినందుకు మీకు మా ధన్యవాదములు. వారి చిత్రం ముఖచిత్రంగా వేస్తే యింకా బాగుండేది. ప్రేక్షకులయందు సదభిప్రాయ మున్నందుకు ప్రేక్షకుల తరఫున శ్రీ ప్రత్యగాత్మకు మా ధన్యవాదములు. వారి యితర అభిప్రాయములు కూడ సమంజసముగ నున్నవి. '.... తెర వెనుక' ప్రతిభ గలవారందరినీ పరిచయం చేస్తారని ఆశిస్తూ....

"రేవతి" "గంగాధర్" (గుడివాడ)

* * *

నా ఫేవరెట్ అయిన స్నిగ్ధ సుకుమారి కుమారి జమునను పత్రికద్వారా శ్రీ వీరాజీగారు పరిచయం చేసినందుకూ, శ్రీ ఎస్. ఎన్. రాధాకృష్ణన్‌గారి ఎక్కువ ఆకర్షణీయంగా ఉండే జమున ఫోటోలు వేసినందుకూ నా శతకోటి వందనాలు తెలుప లేకుండా ఉండలేను.

కుమారి వందారపు పార్వతి (సి. బి. బళ్లారి)

* * *

మీ కొత్త శీర్షిక తెరమీద— తెరవెనుక చదువుతున్నాను. ఏ పత్రికలో ఏ వ్యాసం చదివినా, నాగేశ్వరరావు, రామారావు, సావిత్రి, జమున, సరోజాదేవిల గురించితప్ప కొత్త హీరోలగురించి వ్రాయరు. మీ పత్రికలోని వ్యాసాలలో పెద్ద హీరోలకు తప్ప నూతన నటీనటులకు అవకాశం లేకపోవడం శోచనీయమైన విషయం. చిత్రవ్యక్తులు శీర్షికలో వర్తమాన నటుల జీవిత చరిత్రలగురించి చదివాము. కానీ వివిధ విషయాలలో వారి అభిప్రాయాల గురించి, అభిరుచుల గురించి ఎవరికీ విపులంగా తెలియదు. కనుక కొత్త నటీనటులను పరిచయం చెయ్యగలరని ఆశిస్తున్నాను.

నీరజ (బొబ్బిలి)

* * *

హమేషా తమాషా

ఆంధ్ర సచిత్ర వారపత్రిక (15—3—63)లో హమేషా తమాషాలో మూడవకాలమందు 'ఇకనుంచి అచ్చు తప్పులు పడకుండా జాగ్రత్త తీసుకుంటాము అనే బదులు ఇకనుంచి అప్పు తచ్చులు పడకుండా జాగ్రత్త తీసుకుంటాము అని ప్రచురించినారు.

మీరు జాగ్రత్తగా ప్రచురిస్తామని చెప్పుతూ, అజాగ్రత్తగా ప్రచురిస్తున్నందుకు మేము చాలా విచారిస్తున్నాము. ఇకనైనా తప్పులు లేకుండా జాగ్రత్తగా ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

కామిశెట్టి సత్యనారాయణ (ఖమ్మం)

ఊ:మెన్ కార్టూన్

ఈ వారం (8—3—63) ఊమెన్‌గారి కార్టూనులో భారతదేశ తటస్థ విధానాన్ని గూర్చి మావోతో రాజాజీ, అశోకమెహతా, లోహియాలను పోల్చుటములో మీ ఉద్దేశ్యము వారి దేశభక్తిని, రాజనీతిజ్ఞతను శంకించటమా? అటువంటి అసందిగ్ధమైన కార్టూనులు ప్రకటించి ఏ విధమైన రాజకీయ పక్షముల ప్రభావమునకు లోనుగాకుండ ఉన్నటువంటి మా అభిమాన వారపత్రికకు తలవంపు తెచ్చుచున్నారు. ఇక ముందటువంటివి ప్రకటించరని ఆశించుచున్నాను.

కోడూరి పాండురంగారావు (అయినవిల్లిలంక)

రూపవిచిత్రం

మధ్య పేజీలో రూపగారు వేసిన గీతల చాటున చుక్క "జమున" అని మేము భావించుచున్నాము. మా ఊహ సరిఅయినదా ? చెప్పండి.

బి. రుక్మిణిదేవి, బి. సాయికుమారి. (విజయవాడ)

* * *

మధ్యపేజీలో ప్రచురించిన "గీతల చాటున దాగిన చుక్క" ఎవరో కాదు; ఆకసమున తళతళ మెరిసే చుక్కవలెనున్న మా అక్క 'జమున'. నిజంకదూ !

పి. ఎస్. వీణారాణి (ఏనమలపాలెం)

శ్రీదేవి

శ్రీ రంగధామ్ గారు వ్రాస్తున్న 'శ్రీదేవి' కథను మొదటినుంచీ చదువుతున్నాను. మొదటి నాలుగైదు వారాలలోనూ కథ చాలా చకచకగానూ, రసవంతంగానూ నడిచింది. వారికి నా ధన్యవాదములు

కానీ, పోయిన మూడు నాలుగు వారాలలోనుంచీ రంగధామ్‌గారి శ్రీదేవికథ— ఏదో "వనితాలోకం"కు వ్రాసిన వ్యాసంలాగు తయారయింది.


ఇదివరలోఉన్న ఆసక్తి (ఆ కథమీద) రానురాను తగ్గిపోతున్నది.

రంగధామ్‌గారు— శరత్‌లాగా స్త్రీని వెనుక వేసుకువచ్చి వారిని ఉద్ధరించాలని ప్రయత్నిస్తున్నారా ?

ఏది ఎట్లాఉన్నా, ఆంధ్రుల అభిమాన పత్రిక ద్వారా, మంచి నవలను అందిస్తున్నందుకు—మీకూ రంగధామ్‌గారికీ నా కృతజ్ఞతాభినందనములు పంపుతున్నాను.

చెరుకుపల్లి (శ్రీ) ★

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండా కూడా కాపాడుకోండి!




ఎందుకంటే : ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని, దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియనే యనంతటా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది!

ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది!

పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!



కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ...ఒక డబ్బా నెలలు వస్తుంది!

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్ నే ఎక్కువ మంది వాడుతున్నారు

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : **5—4—63**

శోభకృన్నామ సం॥ చైత్రమాసం॥ శుద్ధ॥ ద్వాదశి

సంపుటము **55** సంచిక : **31**

స్థాపితము :

1908

*

ముఖ్య సంపాదకుడు :

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వారా Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాల— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.

సంవత్సర చందా : 13-0-0.

*


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



కొల్లావారి 'పరువు-ప్రతిష్ఠ'లో అంజలీదేవి.

మనలోమాట

క్రింది ఫొటోలో అందమయిన పాఠకురాలు చదువుతున్న సంచిక ముఖచిత్రం, ఈ సంచిక ముఖచిత్రం, ఒకేతారవి అవటం విచిత్రం. అంద



మయిన ఈ పాఠకురాలిని గురించి (తక్కిన పాఠకులు) ఈ సంచిక మధ్య పేజీలలో ప్రారంభమయ్యే వ్యాసం చదివి ఆనందించవచ్చు!

* * *

ఈ వారం ముగిసే శ్రీదేవి నవల పాఠకులకు నచ్చినట్లు మా కార్యాలయానికి వచ్చే ఉత్తరాలను బట్టి తెలుస్తున్నది కొత్త సీరియల్ వచ్చే వారం సంచికలో ప్రారంభం అవుతుంది. దానికిసంబంధించిన ప్రకటన 'ఉత్తరాలు' పేజీలో చదవండి!


* * *

ఇంతకు ముందే గ్రేస్ కెల్లీ, ఎలిజబెత్ టేలర్, మారిలిన్ మన్రో లకు సంబంధించిన వ్యాసాలు కొన్ని వేశాము పై వారం మరొక అంతర్జాతీయ తారకు సంబంధించిన వ్యాసం ఒకటి ప్రచురిస్తున్నాము...



సినిమాలూ — జాతీయ సమైక్యతా వ్యాస రచన పోటీలో మూడవ బహుమతి పొందిన శ్రీమతి కె. సరోజిని.

విషయానుక్రమణిక


ఈ గడ్డు సమస్యను నీ భరోసాకే వదిలేస్తున్నా నువ్వే పరిష్కారం చెయ్యి
నదీ జలాలు
కాలం
"ఈయనకో ప్రధానిగిరీ యిప్పిస్తారా?" — అయూబ్ ఖాన్ జైత్ర కోష్ ప్రధాని కావాలని కోరుతున్నారట
ఖాళీ లేదు స్వామీ!
తన బంగారు నియంత్రణ పథకం చాలా మందికి నచ్చిందని మొరార్జీ గారి ఉద్దేశం!
బంగారు నియంత్రణ పథకం
ఉత్తరప్రదేశ్ శాసన సభ్యుల కారణ నిరతి!
ఈ చెర్లో మనవాడు స్నానం చేస్తే మనకు దక్కుతాడా!
ఉప ఎన్నిక
బంగార నియంత్రణ మీద ప్రజల అభిప్రాయం
పన్నుల భారంపై ప్రజల కోపం

శ్రీ కృష్ణ

వివిధ జాడ్యాలకు ఆలవాలమైన కేంద్రప్రభుత్వం!

ధనంకోరే పద్దులపైన ఓటింగు విదేశీ వ్యవహారాల శాఖకు కావలసిన గ్రాంట్లతో ప్రారంభమైంది. 15 ఆగస్టు 1947 తర్వాత అంటే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విదేశీ వ్యవహారాలశాఖ ఎప్పుడూ, ఈనాడు గురైనంత విమర్శకు గురి కాలేదేమో. ఆఖరికి కాంగ్రెసు పక్షీయులు కూడా విమర్శించారు.

భవిష్య చ్చరిత్రకారులు స్వాతంత్ర్యం తర్వాతి యుగాన్ని, నెహ్రూ యుగంగా, బహుశా గాంధీ మహాత్ముని కన్న నెహ్రూ గొప్ప వ్యక్తిగా కూడా చెప్పుకుంటారు. కారణ మేమంటే మహాత్మాగాంధి ఏదైనా తప్పు చేసినప్పుడు బహిరంగంగా ఆ తప్పును ఒప్పుకునేవారు. అలాంటి తప్పుకు పరిహారంగా ఒక్కొక్కప్పుడు నిరశనదీక్ష కూడా అవలంబించే వారు. మరి మన ప్రధానమంత్రి తప్పు చేయనూ లేదు, చేసినా ఒప్పుకోనూ ఒప్పుకోరు. ఒక్క విషయాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. పార్లమెంటులో ప్రసంగిస్తూ మన ప్రధాని, జనరల్ కౌల్‌ను నెపోలియన్ కాలపు సేనాపతి మార్షల్ నేతో సాటైన వాడుగా చెప్పారు. సరిగా పదిహేను రోజులకల్లా ఈ జనరల్ 'నే' ను 'స్వీయ ప్రార్థన'పైన పదవీ విరమణ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించటం జరిగింది. నేఫా యుద్ధం వివరిస్తూ నివేదికను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంగాలేదు. పైగా శ్రీ కౌల్‌కు వేరే ఏదైనా ఉద్యోగం చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ కృష్ణమీనన్ విషయంలో ప్రధాని శ్రీ నెహ్రూకు, కాంగ్రెస్ పక్ష కార్యవర్గానికి మధ్య తీవ్రమైన ఘర్షణ ఏర్పడింది. చిట్టచివరికి శ్రీ కృష్ణమీనన్ రాజీనామాను ప్రధాని అంగీకరించక తప్పిందికాదు. అతి తాజాగా తెలువడిన ఆడిట్ రిపోర్టు చూస్తే శ్రీ కృష్ణమీనన్ ఆధ్వర్యాన రక్షణశాఖ సాధించిన ఘన విజయా లేమిటో తెలుస్తుంది. అయినా అదంతా భారతదేశ అసన్నద్ధతా చరిత్రలో ఒక భాగం! అందువల్ల ఆడిట్ నివేదికలో కొన్ని అతి ప్రాముఖ్యమైన వాటిని ఈ క్రింద ఇస్తున్నాను.

ఆయుధోత్పత్తి కి కర్మాగారాలు, స్థలాలు, భవనాలు తదితర సామగ్రికి 1962 మార్చి 31 కి అయింది. రు. 44.31 కోట్లు. ఇదికాక 1959 సెప్టెంబరు, 1962 జనవరి మధ్యకాలంలో భారత ప్రభుత్వం ఇంకా మూడు కర్మాగారాలు నెలకొల్పేందుకని రు. 29.00 కోట్లు మంజూరు చేసింది. ఈ కర్మాగారాలకు 1961—62 లో అయిన ఖర్చు రూపాయలు 68.60 లక్షలని అంచనా. అయితే ఈ మూడిట్లో ఏ ఒక్కటీ **కూడా ఇంతవరకు ఉత్పత్తి ప్రారంభించనేలేదు!**

'నమూనా' యంత్రపరికరాల కర్మాగారం: ఈ కర్మాగార స్థాపనలో ముఖ్యోద్దేశం, నమూనాలు తయారుచేయటం, యంత్రాలు తత్సంబంధమైన సామగ్రి తయారీ, ఉత్పత్తి. అయితే ఇతర శాఖలనుండి కూడా ఎక్కువపని రావటంచేత, యంత్రాలు, పరికరాల ఉత్పత్తిని 1961—62 లో కొంతవరకు తగ్గించడం జరిగింది. 110 యంత్రాలు, యాంత్రిక సామగ్రి ఉత్పత్తి లక్ష్యమైతే, 1961—62 లో 28 మాత్రమే తయారుచేయటం జరిగింది. అయితే 1959—60 లో 166 యంత్రాలు, 1960—61 లో 188 యంత్రాలూ ఉత్పత్తి అయ్యాయి. 1961—62 లో తయారైన యంత్రాలు పరికరాల ఖరీదు, ఆ ఏడాదిలో తయారైన వివిధ వస్తువుల మొత్తం ధరలో 13% అన్నమాట. అంటే రు. 6.85 లక్షలు. విడి భాగాల తయారీ, శక్తిమాన్ ట్రక్కుల కూర్పు, ఇంకా నానా వివిధ వస్తువులూ ఉత్పత్తులను దాఖలాగా చూపించటం జరిగింది.

ట్రాక్టర్ల తయారీ: 1961 సంవత్సరం ఆడిట్ నివేదికలో ట్రాక్టర్ భాగాలకూర్పు, కామటూన్ ట్రాక్టర్ల తయారీ ఆయుధోత్పత్తి కర్మాగారాలు సాధించిన ఘన విజయాలని పేర్కొనటం జరిగింది. దేశీయంగా ట్రాక్టర్లను నిర్మించటం పై పథకాలను అనుమతించినప్పుడు అన్ని తరగతుల ట్రాక్టరు సుమారు 750—1 వ తరగతివి 290, రెండవ తరగతివి 280, నాల్గవ తరగతివి 180 లను— 1962 డిసెంబరు 31 లోగా తయారుచెయ్యాలని ఉద్దేశించటం జరిగింది. దీనివల్ల రు. 3.20 కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది.

1962 డిసెంబరు 31 వ తేదీలోగా ఈ మూడు వర్గాల్లోను కూడా ఉత్పత్తిలో 70% పెంచటం జరిగింది. 1962 తర్వాత ట్రాక్టర్ల నిర్మాణం పూర్తిగా దేశీయమై పోతుంది.

అయితే 1962 డిసెంబరు నాటికి సాధించిన విజయా లిలా ఉన్నాయి:

అనుకున్న ఉత్పత్తి లక్ష్యం 750 కి బదులు అన్ని రకాలవి 459, (అంటే 1 వ తరగతివి 200, 2వ తరగతివి 148 మిగిలినవి 3, 4 తరగతులవి) మాత్రమే, నిర్మించటమో, కూర్పు చేయటమో జరిగింది.

దీనిలో దేశీయ విభాగాల పాలు, 1, 2, 4 తరగతులవాటివి క్రమంగా 31.16%, 33.31%, 34.35% గా ఉంది. 1961 లో జరిగిందానికన్నా 1962 **లో ట్రాక్టర్ల నిర్మాణంలో దేశీయత పెంపుకు** ఎక్కువగా చేసిందేమీ లేదు. అనుకున్న లక్ష్యం 190 కి బదులు 1962 లో 106 ట్రాక్టర్లను, కూర్పు చేయటమో, నిర్మించటమో జరిగింది. అంటే 1961 లో నెలకు 16 ట్రాక్టర్ల తయారీ లేక కూర్పు జరిగితే ఇప్పుడు 9 మాత్రమే నిర్మించటం జరిగిందన్నమాట.

సుమారు 641 ట్రాక్టర్ల సరఫరాకు ఆర్డర్లు వచ్చాయి. దీనివల్ల రు. 112.50 లక్షల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకునేందుకు వీలౌతుందని అంచనా. ఈ అంచనాల దృష్ట్యా చూస్తే, సుమారు 750 కి గాను రు. 3.20 కోట్లు ధనం విదేశీద్రవ్య మారకంలో లభిస్తుందనేది అంతగా నమ్మదగినది కాదని అంచనా.

ట్రక్కుల నిర్మాణం :

(1) శక్తిమాన్ ట్రక్కులు : 1961 ఆడిట్ నివేదికలో సుమారు 3 టన్నుల బరువు ట్రక్కులకు ఆయుధోత్పత్తి శాలలో, ఎం. ఎ. ఎన్. అనే జర్మనీ సంస్థ సహకారంతో నిర్మించాలని నిర్ణయించటం జరిగి దీనికి జులై 1959 లో ప్రారంభోత్సవం జరిగిందని పేర్కొంది.


మొత్తం ట్రక్కులలో మూడవ సంవత్సరాంతానికి తయారయ్యే ట్రక్కులు 37 శాతం ఉంటుంది. మిగిలిన దేశీయ వస్తువుల క్రింద, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మొదలైన వాటిని భారతదేశంలోని సంస్థల నుండి తీసుకోవటం జరుగుతుంది.

నిస్సాన్ ట్రక్కులు : 1960 లో భారత ప్రభుత్వం, నిస్సాన్ మోటార్ కంపెనీ అనే జపాను సంస్థతో సహకార ఒప్పందం కుదుర్చుకుంది. దేశీయంగా 1 టన్ను బరువు ట్రక్కులు నిర్మించటానికీ సుమారు 3,000 ట్రక్కులకు సరిపడే ఇతరసామగ్రి తయారూ ఈ ఒప్పందం ఉద్దేశ్యం.

1960—61 లో సాలీనా 1200 ట్రక్కుల నిర్మాణంతో ప్రారంభించి మొదటి ఐదేళ్ల వరకూ నిర్మించి తర్వాత దాని దేశీయతా శాతాన్ని 1960—61 లో 30, 61—62 లో 50, 62—63 లో 70, 63—64 లో 80, 64—65 లో 90 గా పెంచుకుపోవాలని నిర్ణయించటం జరిగింది.

ఈ ట్రక్కుల నిర్మాణం 1960 ఆగస్టులో ప్రారంభించటం జరిగింది. 1962 వరకు ఐన రెండేళ్లలో మొదట అనుకున్న 2400 బదులుగా 1192 మాత్రమే తయారుచేయటం జరిగింది. వివిధ వస్తువులకు వచ్చిన ఆర్డర్ల ప్రకారం 1200 లోగా రెండు విభాగాలుగా 1962 జనవరి, జూన్ నెలల్లో విడదీయటం జరిగింది. అందు

46 వ పేజీ చూడండి



ఆఫ్ఘన్ రాజబంధువులు ఇటీవల హైదరాబాద్‌లో సాలర్‌జంగ్ మ్యూజియంను సందర్శించారు.

లోపం ఎక్కడున్నదో తెలియని రవాణా సౌకర్యాలు ఏర్పాట్లు

ఐ. ఎల్. ఎన్.

మిస్టర్ శ్రీనివాస్ హైదరాబాదుకు చిరపరిచితుడే! ఆయన సరదాగా జంట—నగరాల్లో, జంటగానూ, ఒంటరిగానూ కూడా హమేషా సంచరిస్తూనే ఉంటాడు. హైదరాబాదు రాష్ట్రానికి ముఖ్యపట్నంగా ఉన్నప్పుడు యీ పట్నం తీరుతెన్నులు చూసి మురిసిపోయేవాడు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి ముందుగా జరిగిన తర్జన-భర్జనలు, విశాలాంధ్ర విషయంలో యీ ముఖ్యపట్నం అవలంబించిన వైఖరి, అన్నీ కళ్లకు కట్టినట్లే కనిపిస్తూ ఉంటాయి. వేడి గాడ్పులు వెనక్కు పడిపోయినాయి. చల్లటి పన్నీరు—వర్షం కురిసింది. అందరూ ఏకమయిపోయినారు. మనసులు కలుపుకోవటానికి అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్నం హైదరాబాదయిపోయింది. ఆనాడు ఏదో పెద్ద కొండెక్కినంత సంతోషపడ్డాడు. హిందూదేశపు పటంలో హైదరాబాదు—పట్నం అన్ని విధాల విశిష్టతలతో రూపొందుతుందని గంపెడాశ పడ్డాడు. తన కళ్ల యెదుటే యీ రాజధాని నగరం, ఆడపిల్లలాగా, యిట్టే ఎదుక్కుంటూ వచ్చేసింది. జిల్లేడుచెట్లు, రక్కసి పొదలు, గుబుర్లుగా పెరిగిపోయి, సరసంచారానికి చోటు లేకుండా ఉండిపోయిన ప్రదేశాలన్నీ, చదును బారిపోయి, చక్కటి భవనాలతో కళకళలాడిపోతున్నాయి. దూరాన ఉండిపోయిన అన్నదమ్ములు మళ్లా కలుసుకున్నారు. చెయ్యి, చెయ్యివేసి ఏవేవిటో సాధిద్దామని ఆవేశపడిపోయారు; ఆనందపడిపోయారు. ఆ సంతోషంలో తనకు కూడా భాగం లేకపోలేదు. ఈ పరవశంలోనే కొన్నాళ్లపాటు ఉండిపోయి, సంతృప్తిపడ్డాడు. జనాభా పెరిగింది. వాళ్లుండటానికి, పోటీ పడుతూ ఇళ్లు పెరుక్కుంటూ వస్తున్నాయి. వర్తక వ్యాపారాలు శాఖోపశాఖలుగా ఆవరించుకున్నాయి. ఊరు పెరిగిపోయింది. ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి దూరం హెచ్చిపోయింది. దీన్నిబట్టి రహదారి సౌకర్యాలు అధికమయి పోయినాయి. రిక్షాలకు అంతేలేదు. సికింద్రాబాదులో కూడా విచ్చలవిడిగా తిరగటానికి అధికారాలు సంపాదించాయి. సైకిళ్లు సరేసరి! ఈ రెండూ మినహాయిస్తే రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు ఏర్పాటుచేసిన బస్సులు చూస్తుంటే కడుపు నిండిపోతుంది.

అసలిప్పుడు దీని సంగతే తీవ్రంగా ఆలోచిస్తున్నా
నిలబడి ఉన్నాడు; సరిగ్గా 'విజ్ఞానపురి' బ
స్టేజి దగ్గర. సికింద్రాబాదు, హైదరాబాదు
రాలను కలుపుతూ, నాలుగైదు పెద్ద రూ
ఉన్నాయి. కోటీ నుంచి బరకత్ పురామీదుగా, వి
నగర్ తొంగిచూసి, సికింద్రాబాద్ స్టేషన్ వె
'రూట్' కూడా అత్యంత ప్రాముఖ్యమైనదే!
దారిలోనే 'విజ్ఞానపురి' ఈమధ్యనే వెలిసిం
దీని ప్రక్కనే ఆంధ్ర మహిళాసభ భవనాలు చో
చేసుకుంటున్నాయి. వీటిని ఆనుకుని హిందీ వ
విద్యాలయం రాబోతోంది, రాష్ట్రభాష వ్యా
కోసం. ఇంకొంచెం కాలు సాగితే, శంకర మ
ఉండనే ఉంది. రోడ్డుకు రెండు వైపులా కూ
జనసమ్మర్దం ఎక్కువగానే ఉంది. ఇంతకీ విజ్ఞా
పురి బస్సు—స్టేజి సూచించే స్తంభం, చప్పగ
నేలమీద పడిఉంది. అయితే మిస్టర్ శ్రీనివా
హైదరాబాద్ వైపుకు ప్రయాణం చేస్తున్నా
కనుక, ఆ స్తంభం ఎట్లాఉన్నా, తనకేమున్న
ఊరుకోలేదు. ఓసారి అటువైపుకు వెళ్లి బా

45 వ పేజీ చూడ

ఎస్. ఎస్. వీరనగౌర

సమైక్యత

ప్రస్తుతము మన భారతదేశంలో అనేక రాష్ట్రాలున్నాయి. ఈ రాష్ట్రాలన్నీ, ప్రధానంగా భాషా ప్రాతిపదికమీద విభజింపబడినవి. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ విశేషాలు తరువాత వస్తాయి. సాంస్కృతికంగా, ఒక రాష్ట్రానికీ, మరొక రాష్ట్రానికీ స్వల్ప భేదాలున్నా, మొత్తముమీద భారతజాతి అంతా ఒకటే; సంస్కృతి అంతా ఒకటే. మన దేశంలోని వివిధ రాష్ట్రీయులు—వివిధ భాషలను మాట్లాడేవారు ఈ భావమును బాగా మనస్సున కెక్కించుకొంటే గాని, మన దేశంలో జాతీయ సమైక్యత సరిగా సిద్ధించదు. ఈ జాతీయ సమైక్యతను సాధించవలెనంటే, మొట్టమొదట మనము భావైక్యతను (Emotional integration) సాధించాలి. ఇదే సంగతి మన పెద్దవాళ్ళూ, దేశ నాయకులూ, పదే పదే చెపుతూ వస్తున్నారు. మరి దీన్ని ఈ ఆధునిక యుగంలో మన మెలా సాధించవలె నన్నదే ప్రశ్న.

ఈ జాతీయైక్యతా, భావైక్యతలు మనదేశంలో పూర్వ మెలా సాధింపబడినవో చర్చించటం అప్రస్తుతం కాదనుకొంటాను. పూర్వకాలంలో సంస్కృతభాష మూలంగా, మతం మూలంగా సంగీత సాహిత్యాది లలితకళల (Fine arts) మూలంగా ఈ జాతీయైక్యత సాధింపబడింది. శంకర, రామానుజ, మధ్వాచార్యులు తమ భాష్య గ్రంథాలను సంస్కృతంలో రచించారు. దేశం నాలుగు వైపులా తమ మఠాలను స్థాపించారు. ఏ రాష్ట్రీయుడైనా అందువే ఒక జాతికి—ఒక మతానికి చెందినవాడుగా తనను భావించుకొనే వాడు. తీర్థయాత్రాస్థలాలు కూడా ఈ జాతీయైక్యతా భావానికి ఎంతో దోహదం చేసినవి. కాశీ, ప్రయాగాది ఉత్తరాది క్షేత్రాలకు మన దాక్షిణాత్యులు పోతూంటారు. అలాగే మన శ్రీశైలము, తిరుపతి మొదలైన క్షేత్రాలకు ఉత్తరాదివారు వస్తూంటారు. ఈ మత భావనవల్ల కూడా పూర్వం [illegible] ఐక్యత వాళావరకు సిద్ధించినదని చెప్పవచ్చు. [illegible] సంకల్పంలో "భరతవర్షే, భరతఖండే" [illegible]చెప్పుకుంటాము. అలాగే కాళిదాస, వ్యాస, వాల్మీకి [illegible] రచనలు; అజంతా, ఎల్లోరా వంటి శిల్పకళా క్షేత్రాలు [illegible] మనలో సంకుచిత [illegible] భావాలను (Narrow Views) పోగొట్టి, మన[illegible] [illegible]మంతా ఒక అఖండమైన భారత సంస్కృతికి [illegible] వారసులమని భావాన్ని కలిగిస్తాయి.

ప్రస్తుతం మనలో ఇదివరకు ఎన్నడూ [illegible] లేని అనేక భేద భావాలు కనుపిస్తున్నాయి.. [illegible] నేటి మతము నిర్మూలించి జాతీయైక్యతను మరింత ఉజ్జ్వలంగా సాధించాలి. అలా సాధించే సాధనాలలో, నేటి కళలలో విశిష్ట స్థానాన్ని వహించిన సినిమా ప్రముఖపాత్ర వహిస్తుంది. ఎందుచేత నంటే, ఈ "సినిమా" జాతీయైక్యతకు మూలమైన భావైక్యతను మనలో [illegible]ప్తిస్తుంది. కొన్ని గొప్ప ఉత్తమ చలనచిత్రాలు [illegible]నలో అద్వితీయమైన రసానందాన్ని కలిగిస్తాయి. భేద భావాలను మరచిపోవాలంటే, యింతకంటె ఉత్తమ సాధనం వేరే యింకా ఏముంది?

కళారంగాల్లో భేద భావాలకు తావు అంతగా ఉండదు. దీనికి మన సినిమాలే ఉదాహరణ. ఎన్నో తెలుగు—సినిమాలలో తమిళ నటులు నటిస్తున్నారు. అలాగే పెక్కు తమిళ చిత్రాలలో తెలుగు నటులు నటిస్తున్నారు. ఆంధ్రులైన ఎస్. వి. రంగారావు, సావిత్రి, భానుమతి తమిళ చలనచిత్ర రంగంలో ఉత్తమ నటులుగా ప్రశస్తి వహించారు. అలాగే కన్నడ నటీమణులు బి. సరోజా దేవి, పండరీబాయిలాంటి వారు తెలుగు, హిందీ, చిత్రాలలో నటిస్తున్నారు. వీరి నటనా చాతుర్యాన్ని చూచి ఆనందించేటప్పుడు, వీరు ఏ రాష్ట్రం వారనే భావమే మనకు రావటంలేదు. అంటే మనలో భావైక్యత ఉదయిస్తోందన్నమాట. అలాగే మంచిమంచి చిత్రాలు వేరే భాషలలోకి పరివర్తింపబడు (Dubbing) తున్నాయి. వీని వల్ల మనము, మన సోదర రాష్ట్రీయులను బాగా అర్థం చేసుకోవటం జరుగుతోంది. ఇటువంటి చిత్రాలు మంచి ప్రచారంలోకి వస్తున్నాయి. డబ్బింగ్ కాకపోయినా, మూల—గాథలను అనుసరించి తీసిన చిత్రాలు ప్రజల అనన్య ఆదరాభిమానములను పొందుతున్నాయి. ఉదాహరణకు "రక్తసంబంధాన్నే" మనము తీసుకోవచ్చు. ఒక రాష్ట్రంలోని మహాపురుషులను, వారి భావాలను, మరియొక రాష్ట్రంవారు అర్థం చేసుకోవాలంటే ఆధునిక యుగంలో చలనచిత్రాలకంటె వేరొక సాధనం కనిపించదు. కన్నడంలోని "కిత్తూరు

—49 వ పేజీ చూడండి



హిందీ నాట్యతార 'గీతాబాలి'

నాయుడు

'రావు'


"నాయుడూ" మరిడయ్య పిలిస్తే విని, పడుకున్న నాయుడు చెరువుకట్టు దిగి, చింత తోపులోకి దారితీశాడు. ఆరిపోయిన బీడీ చెవిలోంచి తీసి వెలిగిస్తూ "దొర కబురెట్టాడు. గంటాలమ్మ తిరణాలయిన ఆఖరి రోజున అయిదు వందలూ ముట్టచెప్పకపోతే మాటదక్కదన్నాడు. అటు పైన నీ యిష్టం" అన్నాడు మరిడయ్య, నాయుడు కేసి తీక్షణంగా చూస్తూ.

"తిరణాలు మూడు రోజులున్నాయి. తిరణాలు మూడు రోజులు జరుగుతాయి. ఆ రోజుల్లో అయిదు వందలు ఎలా సంపాయించేది? ఓ రెండు నెలలు గడువు కావాలి. అదీ కాక ......"

"నాకేం తెలియదు నాయుడూ, దొర—మాట చెప్పాను. లేకపోతే...." బీడీ నేలమీద పడేసి కాలితో నలిపి పారేశాడు మరిడయ్య. నాయుడు మరి మాట్లాడలేదు. దొరకి నచ్చచెప్పడం కష్టం. అన్న నాటికి అయిదు వందలూ యివ్వకపోతే .... దొర అన్నంత పని చేసి తీరతాడు. నాయుడు గుండెల్లో రాయిపడింది. నీరసంగా అడుగు లేసుకుంటూ కట్టమీదికి దారి తీశాడు.

రావిచెట్టు తిన్నెమీద కూర్చున్నారు. ఊరంతా హడావుడిగా ఉంది; సంక్రాంతి రోజులు. గంటా

—42 వ పేజీ చూడండి





వనితాలోకం

వంటచేయటంలో కొన్ని మెళుకువలు

టి. ప్రభాకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

కుక్కర్‌మీద వండుకున్న అన్నం, కూరలూ చాల రుచిగా ఉంటాయని అనుభవంవల్లా, పలుగురు చెప్పడంవల్లా తెలుస్తుంది. అందరికీ కుక్కర్ కొనుక్కునే సావకాశం ఉండదు. కొందరికి శక్తి ఉన్నా, శ్రద్ధపట్టరు. అటువంటప్పుడు మనమే ఉపాయంతో కుక్కర్ పద్ధతిలో వండుకోవచ్చు; అతి తేలికగా. మరీ వెడల్పుగా కాకుండా, కొంచెం సన్నగా, పొడవుగా ఉండే ఒక పాత్రని (ఏ వేడి నీరు కాచుకునేదో) తీసుకుని, దానికి సరిపోయే మూత (పళ్ళెం కాకుండా ఇంకో పాత్ర కాని, గిన్నె కాని అయితే మంచిది) ఉంటే, పని అవుతుంది. అన్నం, కూరలు ఉడికించటానికి మనం మామూలుగా రోజూ ఉపయోగించే గిన్నెలే ఉపయోగించవచ్చు. సన్నగా పొడవుగా ఉన్న గిన్నెలో సగానికి పైగా నీరు పోసి పైమూత పెట్టి, నీళ్ళు బాగా తెర్లేటట్లు మరిగించాలి. ఈ నీరు మరిగే లోపునే ఆరోజు వండదల్చుకున్న కూరలు తరుక్కుని, కడిగి ఉంచుకోవాలి. ఎన్ని బియ్యం అవసరమో, అవి కడిగి ఉంచాలి. పప్పు, ఇంకో గిన్నెలో కడిగి సిద్ధంగా ఉంచాలి. ఈ వేరువేరు గిన్నెలన్నీ మాత్రం మనం నీరు మరిగించే పాత్రలో ఇమడగల సైజుల్లో ఉండాలి. నీరు బాగా మరిగిన తర్వాత పప్పులోను, బియ్యంలోను (అత్తెసరుకి ఎన్ని నీళ్ళు పోస్తామో సుమారుగా అన్ని నీళ్ళు) కూరల ముక్కలున్న గిన్నెల్లోను పోసి, కొంచెం నీళ్ళు ఉంచేసి ముందు పప్పుగిన్నె, దాని మీద బియ్యంగిన్నె, దానిమీద కూర—గిన్నెలు ఒకదానిమీద ఒకటి పెట్టి (ముందు మూతి వెడల్పు తక్కువగా, క్రమేపి వెడల్పుగా ఉండే గిన్నెలు అమర్చినట్లయితే గిన్నెలు ఒకదానిలో ఒకటి దూరిపోకుండా ఉంటాయి) పైన చిన్న పళ్ళెం మూతపెట్టి, ఆఖరున మూతకోసం ఏర్పరచిన పాత్రను బోర్లించి పొయ్యిమీద పెట్టాలి. పాత్రలో ఉన్న నీటితో అన్నీ అరగంటలో చక్కగా ఉడికిపోయి, కూరలు పోపులకి సిద్ధంగా ఉంటాయి. పప్పు ఉడకడం ఆలస్యం కనుక పప్పుగిన్నె అన్నిటికంటె క్రింద పెట్టాలి. కూరలు పోపులకైతే తర్వాత తిరిగి ఆ ఉడికించిన గిన్నెల్లోనే తీసుకుని మళ్ళీ నీళ్ల పాత్రలో యధాప్రకారం పెట్టి, మూత పెట్టుకుని ఉంచుకుంటే, మనం ఎంత ఆలస్యంగా భోంచేసినా ఎక్కువ చల్లారిపోకుండా ఉంటాయి. మధ్యాహ్నం పన్నెండు గంటలకి అన్నం వడ్డించిన తర్వాత 'అబ్బ, ఇంత వేడిగా వండే వేమిటమ్మా అన్నం' అంటుంది మా అమ్మాయి అమాయకంగా. అన్నానికి తగిన నీరుపోస్తే, అన్నం పువ్వులా అందంగా ఉండటమే కాకుండా ఎంత రుచిగా ఉంటుందని. ఆవిరిమీద ఉడకటంవల్ల చాల ఆరోగ్యకరం కూడాను. భోజనాలైంతర్వాత గిన్నెలు శుభ్రం చేయటం కూడా తేలిక. సాయంత్రానికి ఒకవేళ అన్నం మిగిలిపోయినా, ఆ నీటి పాత్రని ఒకసారి పొయ్యిమీద పెట్టి వేడెక్కిన తర్వాత అన్నం గిన్నె దానిలో ఉంచేస్తే అన్నం మాడిపోవటం, చిమిడిపోవటం ఏమీ లేకుండా, వేడెక్కి ప్రొద్దుట వండినట్లే ఉంటుంది. నీరు మరిగించే పాత్ర సైజు, పైన మూతకి ఉపయోగించే పాత్ర పొడవుని బట్టి మనం ఎన్ని గిన్నెలైనా ఒకదానిమీద ఒకటి పేర్చవచ్చు. ఇంట్లో ఉన్న పాత్రల్లో తగిన వాటిని ఎన్నుకోవటంలోనే ఉంది మన చాకచక్యమంతా. ఇక అన్నం—పదునుకి సరిపోయేలా నీరు పొయ్యటం ఒకటి ముఖ్యం. ఇంకొక్క విషయం కూడా గమనించాలి. గిన్నెలన్నీ పేర్చే పాత్రలో తగినన్ని నీళ్ళు ఉండేలా చూడాలి. ఎక్కువ నీరు ఉంచేస్తే, పైకి పొంగిపోవటం కాని, లోపలి గిన్నెలు ఉడికేటప్పుడు కదిలిపోవటం, ఒరిగిపోవటం కాని జరుగుతుంది. నీళ్ళు సరిపడకపోతే పప్పు, అన్నం, కూరలు ఉడికే లోపునే ఈ నీరంతా ఆవిరైపోయి, గిన్నె ఖాళీ అయి మాడిపోయి, మొదటి గిన్నెలో పప్పు కూడా మాడిపోవటం, పైన ఉన్న అన్నం, కూరలు సరిగ్గా ఉడక్కపోవటం జరుగుతుంది. కొంచెం మెళుకువతో ఒకటి రెండు రోజులు శ్రద్ధ పడితే, ఈ పద్ధతి ఎంత సులువో అర్థమవుతుంది.

పోపు వేసేటప్పుడు, పోపు-సామానులన్నీ కలిపి ఒకసారే నూనెలో వేస్తే తొందరగా వేగేవి తొందరగా మాడిపోతాయి; మిగిలినవి వేగేలోపున. అందుకు మినప్పప్పు వేగడం కొంచెం ఎక్కువ టైం తీసుకుంటుంది కనుక ముందు దాన్ని వేసి, తర్వాత మిరపకాయలు, జీలకర్ర, కరివేపాకు, ఆవాలు, మెంతులు వరుసగా వేస్తే, అన్నీ సమంగా వేగుతాయి. మనం ఎంత నూనె పోసినా, ఎన్ని మసాలాలు వగైరా వేసినా, ఎంత శ్రమపడ్డా, పోపు మాడటమో, సరిగా వేగకపోవటమో జరుగుతే మన శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరైనట్లే.

అప్పడాలు వేయించి గాని, కాల్చి గాని ఏదైనా పెద్ద కళాయిలో పెట్టి మూతపెట్టి ఉంచితే రెండు—రోజులైనా, మెత్తగా తోళ్లలా అవకుండా ఉంటాయి.

ఉడికేవి, మరిగేవి, పొంగి పొర్లిపోకుండా ఓ పొడవు—గరిటె ఆ మరిగే గిన్నెలో పడేసి ఉంచితే పదార్థం పొంగిపోకుండానూ ఉంటుంది, మధ్య మధ్య కలుపుకోటానికీ ఉపయోగిస్తుంది.

పిండివంటలు చేసేటప్పుడు కూడా మనం కొన్ని మెళుకువలు అవలంబిస్తే మన పని తేలిక అవుతుంది.

అసలు పిండివంట అనటంతోనే మనకి మొట్టమొదట భయం ఏమిటంటే వేరుసెనగ నూనెతో వండితే ఒకటి—రెండు రోజులకే వాసన వచ్చేస్తాయి. అనారోగ్యం సంగతి ఎలా ఉన్నా, పప్పు నూనెతో (నువ్వులు) వండాలంటే, పొంగిపోతుంది నూనె; ఎలా అని. అందుకు సాధారణంగా డాక్టర్లు ఎంత వద్దన్నా, డాల్డా వాడుతుంటారు. ఈ భయమేమీ లేకుండా చక్కగా పప్పు-నూనెతోనే శుభ్రంగా వండుకోవచ్చు. నూనె కళాయిలో పోసి పొయ్యిమీద బాగా మరిగించాలి; పెద్ద పెట్టున పొగలు వచ్చేసేంత వరకూ. తర్వాత పొయ్యిమీద నుంచి దించేసి రెండు నిముషాలు పోయేక, వేయించవలసినవి వేస్తే నూనె పొంగదు తర్వాతనుంచి మామూలుగా వేయించుకోవచ్చు. నూనె అసలు పొంగదు.

కాజాలు, పేణీలు మొదలగునవి లోపలినుంచి బాగా గుల్లవిచ్చి, పైని మంచి రంగుతో చక్కగా వేగవలసినవి మాత్రం ప్రతిసారి నూనె దించేసి, పొగలు కొంచెం చల్లారిన తర్వాత నూనెలో వేసి మళ్ళీ పొయ్యిమీద పెట్టటమే ఉత్తమం; శ్రమ అయినా. పొయ్యిమీద మరిగే నూనెలో వేస్తుంటే పైపొర వెంటనే ఎరుపుదనం వచ్చేస్తుంటుంది. ఇంకొంచెంసేపు వేగనిస్తే మాడిపోతాయి లోపల పిండి పిండిగానే ఉండిపోతుంది. ఈ పద్ధతి కొంచెం ఎక్కువ టైము తీసుకున్నా, శ్రమ అయినా పిండివంటమాత్రం, అందంగా, రుచిగా ఉండవలసిన పద్ధతిలో తయారవుతుంది.

పూరీలు చేసేటప్పుడు పీటమీద వత్తేటప్పుడు చల్లటానికి వరిపిండి (బియ్యంపిండి—మరలో

వనితా వాణి

వరుసలూ-వయస్సులూ

చాలామంది పెద్దవాళ్ళు తనకన్న చిన్నవాళ్లను కూడా, పిన్నిగారు, అక్కయ్యగారు అని సంబోధిస్తూంటారు. అది వినటానికి చాలా అసహ్యంగా ఉంటుంది. అట్లాగే మాకు తెలిసిన ఒకావిడకు 50 ఏళ్ళుంటాయి. అయినా ఆవిడ మా అమ్మగారిని అక్కయ్యగారు అని సంబోధించేవారు. మా అమ్మగారికి సుమారు నలభై యేళ్ళు ! అలా సంబోధించేవారికి హైమగారు వ్రాసిన వ్యాసం చాలా విషాదకరముగా తోస్తుంది.

ఎమ్. మీనాక్షి (పాలకొండ)

* * *

ఈ వరసలు పిలవటం మొగవారికి కూడ కొంత మందికి ఉంటుంది. మా బావ ఒకాయన ఉన్నాడు. ఆయన ఎప్పుడూ లేని వరుసకూడాపెట్టి పిలిచేస్తూ ఉంటాడు. ఈ వరుసలు మొగవారికి అందరికి ఉండవు కాని, కొందరికి ఉంటవి.

కాంతం (జంగారెడ్డిగూడెం)

* * *

ఈ వారం వనితావాణిలో "హైమ"గారు వ్రాసిన వరుసలు— వయస్సూ వ్యాసం చదివాము. ఆడవారు తమ వయస్సును దాచుకొనుటకు అలా పిలవటము పరిపాటి అయింది. కానీ, మగవారు కూడా అలా పిలవటము విచిత్రంగానే ఉన్నది. వారు వ్రాసిన పెళ్లికొడుకుని అంతమందిలోను ఆయన ఆ రీతిగా సంబోధించటము చాలా అసభ్యకరముగా ఉన్నది. అటువంటి వారిని మనము ఏమీ అనలేము. అది వారికి వారే గ్రహించాలి. మొత్తానికి వ్యాసం బావుంది.

కుమారి ప్రసూన, కుమారి లక్ష్మి (పెసరవిల్లి)

* * *

పెద్దవారు చిన్నవారిపై గౌరవంకొద్దీ అలా వరుసలు కలుపుకుంటారేగాని మరేమీకాదు.

మన కుటుంబములలోనే చూడండి ! అవ్వ 'మనుమడిని' ఏ విధంగా సంబోధిస్తుంది ? అంత మాత్రంచేత 'నన్ను అలా పిలవగూడదు' అన్నామను కోండి ! అప్పుడు వారి మనస్సు ఎలా ఉంటుందో ? ఆలోచించండి.

పెద్దలు చిన్నవారిని వరుసలు కలుపుకోవడంలో వారికున్న గౌరవమును, ప్రేమను వెల్లడించుకుంటారే గాని హేళన చేయువలెనని మాత్రం కాదు. రచయిత్రిగారి భావన సరియైనది కాదేమో ననిపిస్తుంది.

సిద్ది నర్సమ్మ, సిద్ది రాజమ్మ (తెర్యాల)

* * *

వాళ్ళ కంటికి ఎదుటివారు పెద్దవారిమాదిరిగా కనబడతారో, లేక వారే ఇవతలవారికన్నా చిన్నవారమనే ఉద్దేశ్యంతో పిలుస్తారో తెలియదు. మాకు తెలుసున్న ఆమె ఒకరున్నారు. కనీసం ఆమె నాకన్న 5, 6 యేళ్ళు పెద్దగా ఉంటారు. ఎప్పుడు పిలిచినా, నన్ను 'అక్కయ్యగారు' అనే పిలుస్తుండేది. మావాళ్ళు ఆమె కనపడినప్పుడల్లా, 'మీ అక్కయ్య పిలుస్తోంది వెళ్ళు'అనేవారు. కొంతమందికి వాళ్ళ వయస్సుకు తగ్గట్లు సంబోధిస్తే కోపంకూడా వస్తుంది.

కిళాంబి విజయలక్ష్మి (ఏలూరు)

అ ను మా న ం

రచయిత్రి అనుమానమే పెనుభూతమని వ్రాశారు. 'ఈ పెనుభూతానికి' నిర్మూలనోపాయముకూడ సూచిస్తే బాగుండేది. రచయిత్రికి నా ధన్యవాదములు.

కుమారి కె. వి. రత్నం (కృష్ణా సిమెంటు కాలనీ)

* * *

"అనుమానం" వ్యాసము వనితలకు ఏ విధముగా ఉపయోగపడునో నా కర్థమవటములేదు.

అనుమానం అనే విషయం గూర్చి ప్రతివారికి తెలియును. దాసరి శారదగారు ఏదో ఒక వ్యాసము వ్రాయువలయుననే దృష్టితోనే మాత్రమే వ్రాసినారు. కాని వనితలకు ప్రయోజనకారిగా నుండునట్లు మాత్రము వ్రాయలేదు. ఇటువంటి వ్యాసములవల్ల వనితల కేమాత్రము లాభములేదు.

విజయ (మహబూబ్‌నగర్)

* * *

అనుమానాలు రచయిత్రి చెప్పినట్లు ఒక్కొక్క రకముగా అందరియందు ఉంటాయి. ఇటువంటి వ్యాసము వ్రాసినందుకు దాసరి శారదగారికి నా హృదయ పూర్వక అభివందనలు.

పోణంగి కనకసుభద్ర (ట్రేమల్‌గిరి)

* * *

ఇలాంటి అనుమానాలు గల వ్యక్తులు మన నిత్యజీవితంలో చాలామంది కనిపిస్తారు. మా స్నేహితురాలు కాఫీతాగిన అర్ధగంటకే మర్చిపోయి కాఫీ త్రాగానా ? లేదా ? అని అందరిని అడుగుతుంది. అంత అనుమానం దానికి.

సి. వి. భారతలక్ష్మి (గుంటూరు)

* * *

వంట చేయుటంలో కొన్ని మెళుకువలు

వేసింది) ఉపయోగిస్తే పూరీలు బాగా సాగుతాయి.

మైదా, గోధుమపిండి పూరీలు నూనెలో వేసే ముందు వాటికి పైన అంటుకున్న పిండిని దులిపేసి, నూనెలో వేస్తే పూరీలు శుభ్రంగా ఉంటాయి. నూనె కూడా చాలాసేపటి వరకు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉంటుంది. లేకపోతే ఈ పిండి నూనెలో మాడిపోయి నూనె మడ్డిలా తయారవుతుంది. చివరకు వచ్చేటప్పటికి ఈ మడ్డి పూరీలకు కూడా గరగర అంటుకుంటుంది.

పోతే అట్లు, దోసెలు మొదలగునవి పోసుకునేటప్పుడు ఒకటి—రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. పప్పు ఎంత మెత్తగా రుబ్బితే అంత పల్చగా వస్తాయి అట్లు. రెండవది: పెనంమీద నూనె రాయకుండానే (మొదటి అట్టుకి మాత్రం బాగా రాయాలి మొదట; లేకపోతే పిండి పెనానికి అంటుకుపోయి అట్టు పైకి ఊడిరాదు ఒక(టి)టం.) పిండి పోయటం. సాధారణంగా నూనె రాసి, పిండి పోస్తారు. నూనె రాయుటంవల్ల పిండిని మనం తొందరగా గరిటతో జరపటానికి వీలవదు. ఆ పిండి నూనెలో దొర్లుతున్నట్లు అవుతుంది కాని బాగా పరవబడదు. ఈలోపున మధ్య అట్టు మాడిపోతుందని దళసరిగా అలానే ఉంచెయ్యవలసి వస్తుంది. అలా కాకుండా పెనానికి నూనె రాయకుండా ఉంటే, పిండిని మనం ఎంత వెడల్పుగానైనా (పెనం వెడల్పంతా) సర్దుకోవచ్చు. వెంటనే చుట్టూ కొద్దిగా నూనె చెమ్చాతో పోసి, తిరుగవెయ్యొచ్చు. ఇలా వేస్తే అట్లు, దోసెలు చాల పల్చగా కరకరలాడుతూ ఉండటమే కాకుండా చాలా అవుతాయి కూడా.

సెనగపిండితో పకోడీలు చేసేటప్పుడు సెనగపిండిలో కొద్దిగా మర—ఆడించిన బియ్యపు పిండి కలిపితే, పిండి కలపడం తేలిక. వేగిన తర్వాత పకోడీలు మృదువుగా, కరకరమంటాయి. ఓ చిన్న గరిటెడు మంచినూనె పిండిలో కలిపితే (కాగిన తర్వాత నూనె ఐనా సరే) మరీ గుల్లగా ఉంటాయి.

మన ప్రాంతాల్లో చిలకడదుంపలు (ఎర్ర, తెల్ల దుంపలు) చాలా వస్తాయి. కొంతమంది వాటిని పాకం — పడతారు. అయితే పాకం అంత ముదురుగా ఉండకపోతే సాయంత్రానికే చద్దివాసన వచ్చేస్తాయి. అలా కాకుండా, పాకం కొంచెం ముదిరిన తర్వాత ఉడికిన దుంపల్ని దానిలో వేసి, దానిలో ఉడకనియ్యాలి; ఇంకొంచెంసేపు మధ్య మధ్య కలియబెడుతూ. అలా కొంచెంసేపుండేటప్పటికి ఉడికిన దుంపలేమో అవికూడ కొన్ని చితికి పాకంలో కలుస్తాయి. పాకం కూడా బాగా ముదురుపడి దుంపలకి బాగా అంటుకుని ఇదో రకం జామ్‌లా తయారవుతుంది మంచి రుచితో, ఇది 4, 5 రోజులు నిల్వ కూడా ఉంటుంది. ★

ఆంధ్రసచిత్రవారపత్రిక

నవలా రచన పోటీ

మొదటి బహుమతి : రు. 1000
రెండవ బహుమతి : రు. 600
మూడవ బహుమతి : రు. 400

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సాంఘిక నవలా రచనకు మరొక పోటీ నిర్వహించదలచామని తెలుపటానికి సంతసిస్తున్నాము.

ఈ పోటీకి పంపే నవలలు మా కార్యాలయానికి 22-6-1963 లోగా చేరాలి.

నిబంధనలు

- రచనలు కాగితానికి ఒక వైపుననే వ్రాసి ఉండాలి.
- 250 అరఠావు (ఫుల్ స్కేప్) పేజీలు మించి ఉండరాదు.
- కథా వస్తువు నేటి ఆంధ్రదేశం సాంఘిక జీవితానికి సంబంధించి ఉండాలి.
- రచనలు స్వంతమయినవిగా ఉండాలి. అనువాదాలు పంపకూడదు.
- పోటీలో తుది నిర్ణయం సంపాదకులదే. ఈ విషయంపైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
- రచనలు త్రిప్పిపంపగోరేవారు తగిన పోస్టేజి జతపరచి పంపాలి.
- పోటీలో బహుమతి పొందని నవలలు యోగ్యములయితే విడిగా ప్రచురిస్తాము.
- బహుమతి నవలలకు మొదటి ముద్రణల హక్కులూ ఆంధ్ర సచిత్ర వారపత్రికకే చెంది ఉంటాయి.

రచయితలు ఎప్పటివలె మాతో సహకరించి ఈ పోటీ జయప్రదం చేయగోరుతాము.
ఇంతకుముందు పోటీకి నవలలు పంపినవారందరికీ కృతజ్ఞులము.

రచయిత్రి దాదాపు తెలిసిన (ప్రచురించిన) అనుమానాల లిస్టు యిచ్చారు. అసలావిడ చెప్పదలచుకున్న దేమిటో చెప్పలేకపోయారనటానికి చింతిస్తున్నాను. ఇటువంటి వ్యాసాల వలన కలిగే లాభం యేమిటో ? (పేపరు ఖర్చుతప్ప), ఇంత కంటే మంచి వ్యాసాలు మీకు రావటంలేదని మా (మిత్రుల) 'అనుమానం'. అదీకాక రచయిత్రిగారు ఏమీ తోచక వ్రాశారని యింకో అనుమానం. అదీ యిదీ కాకుండా 'అనుమానం' వ్యాసం చదివినవారికి పొరపాటున టైం వేస్టు చేస్తున్నాం ఈ వ్యాసం (అనుమానం) చదివి అని అనుమానం కల్గవచ్చునని నా అనుమానం. కృష్ణకుమారి (వారణాసి)

* * *

వ్యాసంలో రచయిత్రిగారి ఉదాహరణలు ఏమియును సమంజసముగా లేవు. ఈ వ్యాసం "మతిమరపు"అని అనవచ్చును కానీ, "అనుమానం" అనుటకు ఆస్కారంలేదు.

సహజముగా ఒక వస్తువు పోతే, పదిమందిపై "అనుమానం." తాను పలానాచోటుకు పోతే పని అవుతుందో ? లేదో ? కొందరి భర్తలకు తమభార్యలపై, కొందరి భార్యలకు తమ భర్తలపై అనవసర అనుమానం. తమకు రావలసిన డబ్బు వస్తుందో ? రాదో ? తమవాళ్ళు వస్తారో ? రారో ? ఇలాంటివి అనుమానా లనబడును కానీ, రచయిత్రిగారు ప్రొద్దుపోక వ్రాసిన వ్యాసంలా యున్నది.

దేవకి హరినారాయణగుప్త (మహల్)

ఏమనుకుంటారు?

ఎవరేమనుకుంటే మాకేమని కొందరు నిర్లక్ష్యముగ ఉంటారు. చదువుకొన్న వారే ఇలాంటి విషయాల్లో పొరపాట్లు చేస్తే నిజంగ సిగ్గుపడ వలసిన విషయం. యస్. రుక్మిణి (కావలి)

చిన్నపిల్లలూ-పెద్దమాటలూ

చిన్న పిల్లాడైనా వాని ధోరణి చూస్తుంటే, ఆశ్చర్యమేస్తుంది. పెద్దవాళ్ళ వాడిచేత అనిపిస్తున్నారేమో అనిపిస్తుంది. కాని అందుకు బాధ్యులు తల్లి, తండ్రి. పిల్లలు పెద్దమాటలు మాట్లాడకుండా చిన్నతనమునుండీ అదుపులో పెట్టాలి. లేకపోతే మొక్కై వంగనిది మ్రానై వంగునా? అనే సామెతలా వస్తుంది. సత్యవతి (పెదమడక)

దేశరక్షణకు ఆభరణాలు


అనాదినుండి వనితలకు ఆభరణాలపై ఉన్న మమత మరి ఏ వస్తువుమీదా లేదు. అత్యవసర పరిస్థితులలో ఆభరణాలను త్యజించేవారు కూడా, మన భారత స్త్రీలలో ఉన్నారు. నేటి మన దేశ పరిస్థితిని తలచుకుంటే, మనకోసం పోరాడే మన సోదర సైనికులకోసం ఏ త్యాగమయినా సరే చెయ్యాలని ప్రతి భారత స్త్రీకీ ఉంటుంది. ఏమయినా మనమేదో పెద్ద త్యాగము చేస్తున్నామనే భావన వదలి "ఇది మన ముఖ్య కర్తవ్యం" అనుకుంటే బాగుంటుంది.

దోర్నాదాల రాజేశ్వరి (నెల్లూరు)

* * *

"దేశరక్షణకు ఆభరణాలు" చదివి చాలా సంతోషిస్తున్నాను. వైదేహిగారు చాలా బాగా వ్రాశారు. ఈ వ్యాసము చాలా చిన్నదయినా అర్థం చాలా ఇస్తుంది. ఇకపై ఇలాంటి వ్యాసాలు ప్రచురించి నావంటి వనితలను సంతోషపరచగలరని విశ్వసిస్తున్నాను. టి.ఎన్. కృష్ణకుమారి (హనుమకొండ) ★

చదువుల్రావు - బి. వి. సత్యమూర్తి



డా॥ గాలి బాలసుందరరావు

జీర్ణాశయ వ్రణములు: చికిత్స

లోగడ జీర్ణాశయ వ్రణముల ఆహార చికిత్సను గురించీ, ఔషధ చికిత్సను గురించీ కొద్దిగా తెలుసుకున్నాము.

ఎంత జాగ్రత్తగా చికిత్స సాగించినా కొందరిలో అల్సర్లు మానవు. ఇక అజాగ్రత్తగా ప్రవర్తించేవారిలోనూ, అపథ్యం చేసేవారిలోనూ, ఏ చికిత్సా చేయనివారిలోనూ అల్సర్లు మానక అనేక దుష్ఫలితములను కలిగించడంలో ఆశ్చర్యం ఏముంది? కొన్ని జఠరాశయ వ్రణములు, కారణాంతరముల చేత ఏర్పడి వాటంతట అవే మానిపోవడం అసాధ్యంకాదు. కాని, దువోడిన వ్రణములు ఏర్పడ్డ తరవాత వాటంతట అవే మానడం అసాధ్యమనే చెప్పాలి. ఇప్పుడు ఏ పరిస్థితులలో శస్త్ర చికిత్స అవసరమవుతుందో, శస్త్రచికిత్సానంతరం రోగి ఎలా ప్రవర్తించాలో తెలుసుకొందాము:

(1) మానని అల్సరు అంతకంతకు లోతై, జీర్ణాశయపు — గోడను తొలుచుకుని అందులో చిల్లి ఏర్పరుస్తుంది. ఈ పరిస్థితిని 'పెర్‌ఫొరేషను' (Perforation) అంటారు. అప్పుడు ఉదర కుహరంలోని జీర్ణాశయంలో ఉండే వస్తువులు పోయి, దానిని అంటిఉండే పెరిటోనియం (Peritorium) అనే సీరస్—పొర, ఇన్‌ఫ్లేం అవుతుంది. ఆ రోగ స్థితిని 'పెరిటోనైటిస్' (Peritonitis) అంటారు. అప్పుడు కొన్ని గంటలలో శస్త్రచికిత్స జరగకపోతే ప్రాణాపాయం తప్పదు.

(2) రక్త స్రావము (Haemorrhage): జీర్ణాశయపు — గోడను అల్సరు తినివేసినప్పుడు, అందులో ఉన్న రక్తనాళములు చిట్లి, రక్తస్రావం ఏర్పడవచ్చును. ఈ రక్తస్రావం అతి వేగంగా, అత్యధికంగా జరిగినప్పుడు, ఎర్రని రక్తమునే. రోగి వాంతి చేసుకొంటాడు. కాని, సాధారణంగా జఠరాశయంలోకి ప్రవేశించిన రక్తము కొన్ని రసాయనిక వికృతులు చెంది, కాఫీ—పొడరు రంగుతో వాంతిలో బయటకు వస్తుంది. ఇలా జరగగానే, శస్త్రచికిత్స చేయవలసిన పనిలేదు. రక్తస్రావ నిరోధకములూ (Anti Haemorrhagic Substances) రక్తమును త్వరగా గడ్డకట్టించి తెగిన ఆర్టెరీ మూతిని మూసివేయగల మందులూ (Coagulents) వాడి కొన్ని జాగరూకతలు వహిస్తే ఔషధ చికిత్సతోనే రక్తస్రావం నిలచిపోవచ్చును. కాని, ఈ రక్తస్రావం పదేపదే ఏర్పడుతుంటే శస్త్రచికిత్స తప్పకుండా అవసరమవుతుంది.

(3) ఒక్కొక్కప్పుడు రెండు—మూడు అల్సర్లు కలిసి కానీ, బాగుగానే పెద్ద అల్సరు ఏర్పడి మానినప్పుడు గానీ, జఠరాశయం, డమరుకాకారం పొంది, రూపు మారి, దాని ద్వారం మరీ చిన్నదైపోవచ్చును. ఈ స్థితి పైలోరస్ దగ్గిర ఏర్పడితే, ఆహార — గతికే ఆటంకం ఏర్పడవచ్చును. అప్పుడు అల్సరు మానినా, ఆటంకంవల్ల శస్త్రచికిత్స అవసరం అవుతోంది. లేకపోతే ఆహారం ఎగదన్ని, దీర్ఘమూ, ఇతర సాధనలతో దుర్నివార్యమూ అయిన వాంతి ఏర్పడుతుంది.

(4) ఎంత దీర్ఘకాలం తీవ్రమయిన ఔషధ చికిత్స చేసినా, తగ్గని శూల రోగిని బాధిస్తున్నప్పుడు శస్త్రచికిత్స అవసరమవుతుంది.

(5) ఒక్కొక్కప్పుడు దీర్ఘమయిన ఇరిటేషనువల్ల అల్సరు కేన్సరు రూపమును ధరిస్తుంది. అప్పుడూ శస్త్రచికిత్స అవసరమవుతుంది.

(6) కొన్ని సందర్భములలో, జఠరాశయం గోడ పెద్దపేగు—గోడను అంటుకుపోతుంది. అప్పుడు జఠరాశయం—గోడలో ఏర్పడిన అల్సరు, అంతకంతకు లోతై జఠరాశయంలోనుంచి స్థూలాంత్రములోకి పాకి, ఒక 'సొరంగం' ఏర్పడుతుంది. అప్పుడు అవిలోమ తరంగ సంచలనానికి ఫలితంగా మలంతో కూడిన వాంతి యేర్పడుతుంది. ఆ పరిస్థితిలో శస్త్రచికిత్స అత్యవసరమవుతుంది.

(7) ఔషధ చికిత్సకు సాధ్యమైనా, తగినంత కాలం హాస్పిటల్‌లో ఉండి చికిత్స చేయించుకోటానికి అనుకూలమైన పరిస్థితులు రోగికి లేనప్పుడూ, పరిసరములను మార్చడానికి వీలు లేనప్పుడూ, దుర్భరమైనప్పుడూ, జఠరాశయంలో ఆహారం దువోడినంతో ప్రవేశించడానికే వీలు లేనప్పుడూ, వెంటనే శస్త్రచికిత్సకు పూనుకోవలసి ఉంటుంది.

శస్త్రచికిత్స :— జఠరాశయంలో మానని అల్సర్లు ఏర్పడితే, జఠరాశయమునే తీసివేసి చిన్నపేగులో మొదటి భాగమైన జెజునమును మిగిలిన జఠరాశయ — భాగంతో కుట్టివేయవలసి వస్తుంది. ఈ శస్త్రచికిత్సను "టోటల్ గేస్ట్రెక్టమీ" (Total Gastrectomy) అంటారు. గేస్ట్రియం అంటే జఠరాశయం. 'ఎక్టమీ' అంటే కోసి తీసివేయడం.

ఒక్కొక్కప్పుడు జఠరాశయంలో వ్రణభూయిష్ఠమైన "పైలోరస్" భాగమును మాత్రమే కోసివేసి, మిగిలిన "ఫండస్" గోడకు 'జెజునం' గోడను కుట్టివేస్తారు. ఈ శస్త్రమును పార్షియల్ గేస్ట్రెక్టమీ (Partial Gastrectomy) అంటారు. అంటే, జఠరాశయంలో ఒక భాగమును కోసివేయడం అని అర్థం కాని, ఈ ఆపరేషన్లు ఎప్పుడో గాని, అవసరం కావు. సాధారణంగా అల్సర్లు పైలోరస్ చివరనో, దువోడినంలోనో ఏర్పడతవి. ఆమ్లగుణం ఉన్న జఠరాశయ పదార్థములు, ఆ అల్సర్ల మీదుగా పోయినప్పుడు, భగ్గున మండి, శూల ఏర్పడుతుంది. అందుకని జఠరాశయం క్రింది వైపునా, జెజునం లోనూ, రంధ్రములు చేసి, ఆ రంధ్రముల గోడలను పొరల—వారీగా కుడితే, అలా ఏర్పడిన ద్వారంగుండా జఠరాశయంలోనుంచి ఆహారం సరాసరి జెజునంలోకి పోతుంది. ఈ విధమైన శస్త్రచికిత్సే సామాన్యంగా జరుగుతూ ఉంటుంది. ఈ చికిత్సను 'గేస్ట్రో జెజునాస్టమీ' అంటారు. స్టోమం (Stomum) అంటే నోరు లేక దారి అని అర్థం. గేస్ట్రియంలోనుంచి జెజునంలోకి దారి ఏర్పరచే ఆపరేషన్ అని యీ మాట కర్థం. ఈ చికిత్సలో తాత్కాలికంగా అధికామ్లస్థితిలో ఉన్న ఆహార పదార్థములను వేరుగా జెజునంలోకి పంపినందున, అవి అల్సరు మీదుగా పోవడం తప్పి, బాధ లేకుండా పోవచ్చును. కాని, జెజునంలోనూ క్షార గుణవే (Alkalinity) అధికం జఠరాశయంలో ఉండే అధికామ్ల వస్తువుల సంపర్కంవల్లా, రోగి అజాగ్రత్తవల్లా, జఠరాశయ—జెజున సంధి వద్ద, మళ్లీ అల్సరు ఏర్పడవచ్చును. ఇటువంటి అల్సర్లను "సంధి వ్రణములు" (Junctional-ulcers) అంటారు.

ఈ పై ఆపరేషన్లన్నీ మహా శస్త్రచికిత్సకు సంబంధించినవి (Major surgery). అనుభవమూ, నైపుణ్యమూ, పరికరములు ఉన్నవారు తప్ప, వీటిని ఇతరులు చేయలేరు; చేయరాదు. పైన ఉదహరించిన వాటిలో ఏది లోపించినా ప్రాణాపాయం ఏర్పడుతుంది

ఔషధ చికిత్సతోనో, శస్త్రచికిత్సలోనో, అల్సరు—బాధనుంచి తప్పించుకున్న రోగులు, మళ్లీ అవి తలెత్తకుండా ఉండాలంటే, విధిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి; అవి:

(1) తేలికగా జీర్ణమయ్యేదీ, మసాలా దినుసులు లేనిదీ అయిన ఆహారమును ప్రతి రెండున్నర గంటలకూ తీసుకుంటూ ఉండాలి.

(2) ఆహారం హడావిడి పడకుండా నెమ్మదిగా బాగా నమిలి మింగాలి. ఉద్రేక స్థితిలోనూ, అలిసి ఉన్నప్పుడూ ఆహారం తీసుకోరాదు. కొంచెం విశ్రాంతి తీసుకుని, మనస్సూ, శరీరమూ కుదుటపడ్డ తర్వాతనే ఆహారం తీసుకోవాలి.

(3) పరగడుపున చుట్టా, బీడీ, సిగరెట్లు కాల్చరాదు. అజీర్ణంతో బాధపడేవారు అసలే కాల్చరాదు.

(4) పని ఎక్కువగా ఉన్నప్పుడూ, అది మనస్సుకు అశాంతిని కలిగించేదయినప్పుడూ, వారానికి ఒకరోజు పరిపూర్ణ విశ్రాంతి తీసుకుని, ఆరోజున కూడా ప్రతి రెండున్నర గంటలకు ద్రవాహారం తీసుకుంటూ గడపాలి. రాత్రిళ్ళు నిద్ర పట్టకపోతే, నిద్ర పట్టడానికి జీర్ణం చెడగొట్టని నిద్ర—మందులు సేవించాలి.

(5) తీవ్రమయిన శీతోష్ణస్థితి మార్పులను ఎదుర్కోకుండా చూచుకోవాలి. జలుబు, గొంతునొప్పి, ఇన్‌ఫ్లుయెంజావంటి వ్యాధులు వచ్చి

44 వ పేజి చూడండి

శ్రీదేవి

రంగధామ్

జరిగిన కథ

దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరావు కుమారుడు; భార్య అనసూయమ్మను హింసిస్తూ ఉంటాడు. దుర్గాప్రసాద్ కుమార్తె శ్రీదేవి జగన్నాథం వద్ద సంగీతం నేర్చుకుంటూ ఉంటుంది. సంపన్న కుటుంబీకుడే అయినా దుర్గాప్రసాద్ పిల్లలను, భార్యను ఉపేక్షించి, త్రాగుడూ, స్త్రీలోలతలకు అలవడతాడు. విశ్వేశ్వరావుగారి విధవప్ప చెల్లెలు సుభద్రమ్మ అనే ఆమెతో శ్రీదేవికి అని పరిచయం అవుతుంది. అక్కడ శ్రీదేవికి ఆమె మరిది వేణుతో పరిచయమై, అతనంటే ఆకర్షణ ఏర్పడుతుంది. శ్రీదేవికి, శ్యామల, సావిత్రి అనేవారు ఆత్మీయులౌతారు. వేణూ శ్రీదేవీ, పారిపోయి వివాహం చేసుకుంటారు. మోజుతీరిన వేణు శ్రీదేవిని నిరాదరిస్తాడు. సావిత్రి శ్రీదేవి నోదారుస్తుంది. శ్రీదేవి పుట్టింటినుండి డబ్బు తెప్పించలేదనే కోపంతో వేణు నళినితో ఇల్లువదలిపోతాడు. శ్రీదేవికి సరస్వతీబాయ్, సుందరమ్మ, శారద, మీనాక్షమ్మ అనే స్త్రీలతో పరిచయమౌతుంది. మెట్రిక్‌కు ప్రైవేటుగాకట్టి ఉత్తీర్ణురాలౌతుంది. క్షయవ్యాధిలో సావిత్రి మరణిస్తుంది. శ్రీదేవికి కాలేజీలో హేమలత ఆమె అన్న ఆనంద్ పరిచయమౌతారు.

14

అల్పాహారవిందు ముగియగానే, శ్రీదేవి వీణా వాద్యం ప్రారంభమవుతుందని అందరికీ చెప్పాడు. అందరూ ఫలహారం ముగించి కాఫీ త్రాగే సమయంలో, శ్రీదేవి ఆ హాలులో గోడనున్న రాధాకృష్ణుల ఫొటోవైపు తదేకదీక్షతో చూడటం గమనించాడు ఆనంద్.

హాలులో అల్పాహారవిందు కాగానే, స్త్రీ పురుషులంతా వరండాలోకి వచ్చారు. వేదికా, క్రింద కూచొనడానికి మరికొన్ని తివాసీలూ ఏర్పాటు చెయ్యడానికి వీలుగా కొద్దిసేపు వారు హాలు ఖాళీచేశారు.

సంగీత కచేరికి ఏర్పాట్లన్నీ అయినాయని శ్రీదేవితో చెప్పడానికి ఆనంద్ ఆమెవద్దకు వెళ్ళాడు. ఆమె, మృదంగం వాయించే కమల అనే ఒక స్త్రీతో మాట్లాడుతోంది. వారిద్దరినీ వేదికవద్దకు తీసుకువెళ్ళి కూర్చోపెట్టాడు. ఇద్దరికీ రజనిచేత పూలహారాలు వేయించాడు. ఆ సమయంలో అతను శ్రీదేవితో మెల్లిగా ఏదో అనటం, దానికామె నవ్వుతూ తలఊపడం జరిగింది.

స్త్రీ పురుషులు వేర్వేరు బారులుతీర్చి కచ్చేరి వినటానికి కూర్చున్నారు. శ్రీదేవి వీణతీగలను మీటి, శ్రుతి సరిగా ఉందో లేదో చూసుకుని, 'రాధా సమేతా కృష్ణ' అనే పాటతో ప్రారంభించింది వీణా వాయిద్యం. హేమలత తెల్లబోయింది. పురుషులలో కూర్చున్న ఆనంద్‌వేపు కసిగా చూసింది. ఆనంద్ చిరునవ్వు నవ్వాడు.

ఆ రోజు సుమారు మూడు గంటలసేపు లలిత సంగీతమే వాయించింది. హిందుస్థానీ భజన్‌లను కొన్నిటిని వాయించింది. భావగీతాలు, అష్టపదులూ, చాలా వాయించింది. మాధుర్యంతో పాటు మార్దవం, సౌందర్యంతోబాటు సౌకుమార్యం, గంభీరతతోపాటు లాలిత్యం, ఆమె వాయిద్యంలో విశిష్టంగా గోచరించాయి. ఆనాడు వచ్చిన వారందరూ, తామేదో అపూర్వ గానం వింటున్నామనుకోసాగారు. రాత్రి ఎనిమిది గంటలు దాటాక, ఆమె వీణను దూరంగా పెట్టి, లేచి వెళ్ళిపోతుంటేకూడా ఒక్కరికీ కదలబుద్ధిపుట్టలేదు. ఆ వీణలోంచి ఏదో ధ్వని వస్తున్నట్లే వారికి తోచసాగింది. చివరికెలాగో అందరూ కదిలారు. "చాలా అద్భుతంగా" ఉంది అని అందరూ అనుకుంటూ బయటకు వడిచారు.

విద్యార్థినులంతా శ్రీదేవి—చుట్టూ మూగి విపరీతంగా పొగడడం మొదలుపెట్టారు. హేమలత, శ్రీదేవి—రెండుచేతులు పట్టుకొని, "ఎంత బాగా వాయించారండీ !" అంది. డాక్టర్‌రాజుగారూ, ఆయన—భార్యా వచ్చి, "చాలా బాగుందమ్మా నీ వాయిద్యం" అని మెచ్చుకున్నారు.

అతిథులందరినీ సాగనంపి ఆనంద్, శ్రీదేవి వద్దకు వచ్చి, "మీరు భోజనంచేసి వెళ్ళరుగాని ఉండండి" అని చెప్పాడు. విద్యార్థినులుకూడా ఒకరొకరే వెళ్ళిపోయారు. శ్రీదేవి మాత్రమే మిగిలిపోయింది. రజని నిద్రపోయాడు. వాడిని తన గదిలో పక్కమీద పడుకోబెట్టి వచ్చాడు ఆనంద్.

హేమలతా,ఆనంద్,శ్రీదేవిలు—ముగ్గురూ కూచొని భోజనం చేశారు. రాజుగారూ, ఆయన—భార్యా, రాత్రిభోజనం చెయ్యరు.

"మొత్తానికి నీ పంతమే నెగ్గింది అన్నయ్యా!" అంది హేమలత భోంచేస్తూ.

"ఏమిటి ?" అని అడిగింది శ్రీదేవి.

"అదేమిటో డాన్నే అడగండి" అన్నాడు ఆనంద్.

శ్రీదేవి హేమలతవేపు చూసింది.

"అయినా మీ రిలా చేస్తారనుకోలేదండీ" అంది హేమలత, శ్రీదేవివైపు నిష్ఠూరంగా చూస్తూ.

శ్రీదేవి, "విషయమేమిటో చెప్పకుండా మాట్లాడితే, ఎలా ?"

"నేనూ, మా అన్నయ్యా మధ్యాహ్నం, మీరు ఏ పాటతో ప్రోగ్రాం ప్రారంభిస్తారా? అని ఆలోచించి, సరస్వతీ ప్రార్థనతోనని నేనూ, రాధాకృష్ణుల ప్రార్థనతోనని మా అన్నయ్య పందెం వేశాం. మీరు మా అన్నయ్యమాటే నెగ్గించారు" అంది హేమలత.

శ్రీదేవి నవ్వి, "మరి పందెం సంగతి నువ్వు చెప్పలేదు" అంది.

"అయితే బేబీ, ముందు మీదగ్గిర తన పాట పాడమని కాన్వాసు చేసిందా? అది రూల్సుకు వ్యతిరేకమే !" అన్నాడు ఆనంద్.

"ఆహా ! నువ్వు మాత్రం రూల్సు పాటించావేమిటి? నువ్వు, నీ పాట పాడమని ఆమె నడగటం నేను చూడలేదనుకున్నావా. మీ యిద్దరూ ఒకటైపోయారు" అంది హేమలత. శ్రీదేవీ, ఆనంద్ నవ్వు నాపుకోలేకపోయారు. హేమలతను ఓదార్చడానికి, "ఈసారి తను హేమలత కోరిన పాటతోనే ప్రోగ్రాం ప్రారంభిస్తానని శ్రీదేవి వాగ్దానంచేసింది. భోజనాలయ్యాక, శ్రీదేవి తను ఇంటికివెళ్ళిపోతానంది. రజనిని నిద్రలేపటం అనవసరమనీ, వాడిని ప్రొద్దున్న తీసుకు వస్తానని ఆనంద్ చెప్పాడు.

డాక్టర్‌రాజుగారింట్లో అందరివద్దా సెలవు తీసుకొని, శ్రీదేవి వెళ్లి కారులో కూర్చుంది. ఆనంద్ కారు స్టార్టు చేశాడు. కారులో వారిద్దరే ఉన్నారు. బయట వెన్నెల ఆనందదాయకంగా వ్యాపించి ఉంది.

కొద్దిదూరం డ్రయివ్ చేశాక ఆనంద్, వెనక్కు తిరిగి, "మీరు మరోలా భావించకపోతే ఇద్దరం ఈ వెన్నెలలో కాస్సేపు దూరంగా, ఏకాంతంగా గడుపుదామనిఉంది. అనుజ్ఞ ఇస్తారా ?" అని అడిగాడు. శ్రీదేవి మనసు చాలా ఉల్లాసంగా ఉంది. అతనలా అడగడం ఆమెకు సంతోషమైంది. ఆమెలో ఆనాడు ఒక విధమైన ఉత్సాహం పొంగివస్తూ ఉంది. ఆమెచేతిలో వీణ, వింతమాధురుల నొలికించడానికి ఆమెలోని ఉత్సాహమే కారణం. ప్రకృతిలో ప్రతిజీవికి ఏదో ఒక సమయంలో చెప్పలేని ఆనందం కలుగుతూండడం సహజమే. మానవులలో అది వాక్కుద్వారానో, క్రియద్వారానో, కళాసృష్టిరూపంగానో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా మనసులోని భావాల్ని బైటపెట్టగల భాషను సృష్టించుకొన్న మానవుడు, ఇతరజీవులకన్నా ఎన్నో విధాల ఎక్కువగా తన ఆనందాన్ని వెల్లడించగలడు. ఆ సమయంలో అతని హృదయం, సృష్టి అంతటిలోనూ ఉన్న సౌందర్యంతో తాదాత్మ్యం పొందాలని చూస్తుంది. శ్రీదేవికి కూడా ఆ విధంగానే తోచింది. "పదండి; నాకూ కొద్దిగా తిరగాలనే ఉంది" అంది.

ఊరికి దూరంగా ఒక నిర్జనమైన రోడ్డువద్ద కారాపాడు ఆనంద్. శ్రీదేవి, ఆనంద్—ఇద్దరూ కారు దిగి, బయటకు వచ్చారు. ఆ రోడ్డుకు ఒకవైపున పొలాలూ, మరొకవైపున తోటా ఉన్నాయి. ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి. చంద్రుడు, కొలువుతీర్చినట్లు, ఉన్నంతగా ప్రకాశిస్తున్నాడు. వెన్నెల, తమచుట్టూ ఉన్న ప్రదేశాన్ని ప్రకాశంతో ముంచెత్తినట్లు ఉంది. ఇద్దరూ కొద్దిదూరం నడిచారు.

"ఇవాళ మీ వాద్యం ఎంత బాగుందో చెప్పలేను" అన్నాడు.

"ఈ వెన్నెలంత బాగుందని చెప్పడానికా ఇక్కడికి తీసుకువచ్చారు" అంది నవ్వుతూ.

"నిజంగానే, చక్కని ఉపమానం ఇచ్చారు. ఈ వెన్నెలంతా చంద్రుడిలోంచికదా వస్తుంది. అలాగే మీలోంచి ఆ వాద్యమూనూ."

"అయితే నన్ను చంద్రుడితో పోలుస్తున్నారా?"

"మిమ్మల్ని దేనితో పోల్చడమూ నా కిష్టము ఉండదు. కాని, ఒక్కొక్క విషయం చెప్పడానికి ఒక్కొక్క పోలిక అవసరం. అందుకని ఉపమానం చెప్పక తప్పదు" అన్నాడు.

"మీకు కవిత్వం కూడా వచ్చు ననుకుంటాను"

"కావ్యం రాదు గాని, కవిత్వం చెప్పేటంత స్ఫూర్తి మాత్రం అప్పుడప్పుడు కలుగుతూ ఉంది"

"అంటే ?" అంది శ్రీదేవి, నడుస్తున్నదల్లా ఆగి

"అంటే, ఒక్కొక్కప్పుడు ఎటువంటి ఆనందం కలుగుతుందంటే, నేనే కవినైతే, ఆ ఆనందాన్ని సుందరమైన మాటల్తో చెప్పగలననిపిస్తుంది ఇక్కడ కాస్సేపు కూచుందామా ?" అని, రోడ్డుకు కొద్ది దూరంలో ఉన్న గుట్టను చూపించాడు ఇద్దరూ అక్కడికి వెళ్ళి కూర్చున్నారు

శ్రీదేవి. "నాకూ ఒక్కొక్కప్పుడు అలాగే అనిపిస్తుంది బాగా ఆనందం కలిగినప్పుడు, చిన్న బాధకూడా కలుగుతుంది. ఎందుకో మరుక్షణంలో విచారం ప్రవేశిస్తుంది. ఆనందంలో ఏదో సాధిద్దామనుకుంటాం; కాని మరుక్షణంలో, మనమేమీ సాధించలేమని కూడా అనిపిస్తుంది కొద్దిగా నిస్పృహా కూడా కలుగుతుంది." అంది

"అది మనస్తత్వానికి సంబంధించిన విషయం. జీవితంలో కొన్ని భావాలతోపాటు, కొన్ని అనుభూతులు కూడా లభిస్తాయి. ఆ భావాలతోబాటు ఆ అనుభూతుల ముద్రకూడా మనమీద ఉంటూనే ఉంటుంది అంటే, ఒక వ్యక్తి తను జీవితంలో మొదటిసారి ఎక్కువ ఆనందాన్ని అనుభవించగల్గిన సంఘటనే, తరువాత కొన్ని విషాద సంఘటనలకు దారితీస్తే, జీవితంలో ఆనందం కలిగినప్పుడల్లా, విషాదం కలుగుతుంది" అన్నాడు ఆనంద్. శ్రీదేవి అతని మాటల్ని శ్రద్ధగా వింటోంది. ఆమెకు

39-వ పేజీ చూడండి





"నన్ను పెళ్లిచేసుకోవడం నీకు ఇష్టమేనా?" అని అడిగాడు శంకరం. సిగ్గుతో తలవంచుకుంది గౌరి.

"త్వరగా చెప్పు. ఇప్పుడు సిగ్గుపడ్డానికి టైము లేదు. మామయ్య వచ్చేస్తాడు" అని హెచ్చరించాడు శంకరం.

గౌరి మాట్లాడలేదు.

"చిన్నప్పటినుండి మన ఇద్దరికీ పెళ్లి చేస్తానని మా అమ్మ అంటూండేది. ఆమె బ్రతికే ఉంటే మన పెళ్లి ఏనాడో జరగవలసి ఉండేది. కాని, నాకు ఆ అదృష్టంలేదు. మీ తండ్రికి మన పెళ్లి ప్రస్తావన లేనేలేదు. నేనంటే నీకు నిజంగా ఇష్టం ఉంటే చెప్పు. సిగ్గుపడటం దేనికి ? నువ్వు కొంత ధైర్యం చెప్పావంటే మామయ్యచేత ఎలాగైనా ఒప్పిస్తాను." అన్నాడు శంకరం.

తీరవలసిందే. మామయ్య రానీ, వెంటనే తేల్చిపారేస్తాను" అన్నాడు శంకరం. మాట పూర్తి కాకుండానే మామయ్య వచ్చాడు.

"ఏమిట్రా తేల్చిపారేస్తావ్ ?" అన్నాడు మామయ్య.

"నా పెళ్లిమాట" అన్నాడు శంకరం ధైర్యంగా.

"నీకు పెళ్లిఒక్కటే తక్కువ" అన్నాడు మామయ్య.

"అంత చవకగా కనిపిస్తున్నానా ?" అన్నాడు శంకరం.

"ఒక ఉద్యోగంలేదు; పయాపైసా ఆర్జించే శక్తిలేదు. మీ తండ్రి సంపాదించిన ఆస్తికాస్తా ఎగరగొట్టేశావు. పెళ్లి చేసుకొంటే, పెళ్లాం బిడ్డల్ని ఎలాగ పోషిద్దామనుకున్నావురా ?" అన్నాడు మామయ్య.

"నాదే సంబంధం. నాది మేనరికం. నా తర్వాతే ఏ సంబంధం అయినా. 'మేనరికం తప్పించకు, నా కూతుర్ని చేసుకో' అని నువ్వు నన్ను బ్రతిమాలవలసిన మాట. అటువంటిది నేను అడుగుతూంటే బిర్రబిగిస్తున్నావ్" అన్నాడు శంకరం.

"మేనరికం అయినంత మాత్రాన ఒక అప్రయోజకుడికి పిల్ల నివ్వమని ఎక్కడా లేదు. నీ విలాసాలకి ఎక్కడా డబ్బు అందడంలేదు. గౌరిని చేసుకుంటే, నాకు భగవంతుడిచ్చిన నాలుగు డబ్బులూ నేను కళ్లు మూయగానే నీ చేతిలో పడతాయని నీ ప్లాను" అన్నాడు మామయ్య.

"ఇదిగో మామయ్యా! నువ్వు ఏమైనానసరే అను, కాని నేను నీ డబ్బుకోసం గౌరిని పెళ్లాడుతానంటున్నాని మాత్రం అనవద్దు. నాకు కావలసింది గౌరి



"నువ్వేదీ ఉద్యోగం చెయ్యవని మా నాన్నకు కోపం" అన్నది గౌరి.

"లక్ష ఉద్యోగాలు చేస్తాను. కాని, కాస్తోకూస్తో బి. ఏ ప్యాసయినవాణ్ణి. గుమాస్తాగిరీ చెయ్యడం నాకు ఇష్టం ఉండదు" అన్నాడు శంకరం.

"పెద్ద ఉద్యోగాలు వాళ్లు ఇవ్వరు" అన్నది గౌరి.

"అందుకే మనం ఖాళీగా ఉండిపోవలసివచ్చింది. ఇంతకి నేను అడిగిన దానికి సమాధానం ఇచ్చావు కావు" అన్నాడు శంకరం.

"నాకు ఇష్టంఉంటే ఏం లాభం — అందరికీ ఇష్టం ఉండాలి కదూ" అన్నది గౌరి తలదించుకుని.

"అంటే నీకు ఇష్టమేనన్నమాట. ఎంత ఆనందకరమైనమాట విన్నాను. ఇన్నాళ్లకు నా అదృష్టం పండింది. ఇక ఎలాగైనా మన పెళ్లి జరిగి

"కాగితంపెడితే కావలిసినన్ని ఉద్యోగాలు కాళ్ళ వద్దకు వస్తాయ్. నేను బి. ఏ. ప్యాసయినాను. ఆ మాట మర్చిపోకు" అన్నాడు శంకరం.

"ఆఁ ! ప్యాసయినావ్. ఏమిటి లాభం. నీకు వళ్ళు వంగదు. ఇంతకీ నువ్వు చేసుకోదల్చుకునే అమ్మాయి వ్రాత అలాగేఉంటే ఎవ్వరేం చేయగలరు? ఎక్కడ చూచావ్ సంబంధం?" అన్నాడు మామయ్య.

"ఎక్కడ చూడడం ఏమిటి— గౌరిని చేసుకొంటాను" అన్నాడు శంకరం.

"ఏమిటీ ? గౌరినే? దాని గొంతుకే కొయ్యాలని చూస్తున్నావా ? ఛస్తే దానిని నీకిచ్చి పెళ్లి చెయ్యను" అన్నాడు మామయ్య.

"నా కంటె దొడ్డసంబంధం నీ కెక్కడ దొరుకుతుందయ్యా" అన్నాడు శంకరం.

"అసలు నీదీ ఒక సంబంధమేనా అని" అన్నాడు మామయ్య.

కాని, నీ డబ్బుకాదు. గౌరిని చేసుకోవాలని నాకు, నన్నే చేసుకోవాలని గౌరికీ, మనసారా ఉన్నది. కావలిస్తే గౌరిని అడుగు" అన్నాడు శంకరం.


"చిన్నపిల్ల; దాని కేం తెలుస్తుంది? అయినా మా గౌరి అంత తెలివితక్కువదికాదు. నీ సంగతి దానికి బాగా తెలుసును. ఏమమ్మా! వీడిని పెళ్లి చేసుకోవడం నీకు ఇష్టంలేదుకదూ ?" అని అడిగాడు మామయ్య.

"బావ తెలివైన వాడు. తలుచుకొంటే ఏ ఉద్యోగం అయినా సంపాదించుకోగలడు" అన్నది గౌరి.

"అంటే నీ ఉద్దేశం ఏమిటి? ఓహో! డొంక తిరుగుడుగా ఇష్టమేనని చెప్పడమా ? సరిసరి నిన్నుకూడా అప్పుడే లొంగదీశాడన్నమాట" అని మండి పడ్డాడు మామయ్య.

"ఏమిటి మాటలు ?" అంటూ గౌరి—తల్లి వంటింటిలోనుంచి వచ్చింది.

34వ పేజీ చూడండి



విద్యార్థి సణుగుడు

నేటి బాలలే
రేపటి పౌరులు
ఇప్పటి విద్యార్థులే
ఎప్పటికో అధికారులు !

నేటి అధికారుల కసలు జాలే లేదు !
లేకపోతే ఏమిటి ?
విద్యార్థులకు సదుపాయా అక్కర్లేదూ !
అవన్నీ వారు సర్దనవసరంలేదూ ?

విద్యార్థులపై జాలెవరికుంది ?
కనీసం కూడు తిన్నాక .
ఒక్క కునుకైనా తియ్యకుండా
కాలేజీకి వెళ్లటం ఎలా ?



'గురూ ! నాకు చాలా నీరసంగా
ఉంది కనీసం ఈ హోటలు బిల్లు
కూడా ఎత్తే ఓపిక లేదు ..'

టైమైందంటూ అన్నం
ముక్కునోట కుక్కుకుని
కాలేజీలకు — పాఠశాలలకు పోవటం
ప్చ్ ! నా కేం నచ్చలేదు ! !

అమ్మో ! ఏకబిగిని మూడేసి గంటలు
క్లాసులో కూర్చోవటం సాధ్యమేనా !
అబ్బే ! అదేం కుదరదు

ఏమైనా సరే గంట గంటకు మధ్య
మాకూ విశ్రాంతి కావలసిందే !

ఎప్పుడూ మాస్టర్లు—
కావలసిన పాఠాలే చెప్పకూడదు
మా యిష్టం వచ్చినప్పుడు,
మా కేం పాఠాలు కావాలంటే—
అవే చెప్పాలి.

మాకు క్లాసులో మాట్లాడుకునేందుకు
స్వతంత్రం ఇవ్వాలి !
మరి స్వతంత్రుడైన భారతీయు డెప్పుడు
ఏ సమయంలోను తలదించకూడదు గదా !

ఆడపిల్లల్ని మే మేదైనా అంటే—
మధ్యలో మాస్టర్ల కెందుకూ తాపం ?
అప్పుడే వస్తుంది మాకూ కోపం !

చదవలేదంటూ ఎప్పుడూ క్లాసుల్లో
మాస్టర్లు దెప్పిపొడవటాలు
అసలుండనే ఉండకూడదు !
ఒక భారతీయుణ్ని మరొక భారతీయుడు
దెప్పిపొడవటం సబబేనా ?

బోటనీ జువాలజీ అంటూ
లెఖ్ఖలు ఫిజిక్సంటూ
ఈ మాస్టర్లు మా ప్రాణం తీస్తారు గాని!
కథలు వ్రాయటం గురించి గాని—
గేయాలు ఎలా వ్రాయాలో నని గాని—
విద్యార్థులకు నేర్పాలని వీళ్లకుండదే ?

ఈ కాలేజీలన్నీ ఎందుకు దండుక్కా !
మా విద్యార్థి—లోకం వ్రాసే
కథలు—గేయాలు అచ్చేయించేందు కొక
పత్రికను స్థాపించకూడదూ !
విద్యార్థులచేత కథలు వ్రాయించి
వారిని ప్రోత్సహించకూడదూ ?




"మొరార్జీగారి ధర్మమాని మీపాత చిత్తా
అవర్జాల కొన్నింటిని నేను వంట చెరు
కుగా వాడుకుంటున్నాను."

అవున్లే ! .
విద్యార్థుల సదుపాయాలకై
మీరు బాధపడటం దేనికి ?
సదుపాయాలు లేని ఈ చదువులతో
సతమతమవుతూ
మేమే బాధపడతాం

అందుకే సహనానికి మారుపేరు
'విద్యార్థిలోకం' అంటారంతా ! ?

'భారతి' (ఏలూరు) ★



"పనేదయినా చెప్పినప్పుడెల్లా 'అలాగే గురూ' అనద్దన్నానా.."

డి. జె. పెడ్నేకర్

నెత్తురు చిమ్మిన నడిరోడ్డు

(బొంబాయి - ఇండియా)

ఉదయం సుమారు పదకొండు గంటలయింది. ఆరోజు ఏప్రియల్ 20, 1951 సంవత్సరం.

బొంబాయి నగరంలో, బాస్టన్ వీధిలో ఉన్న లాయడ్స్ బ్యాంకు వెనక గేటు ముందు ఓ టాక్సీ ఆగింది. అదే టాక్సీ — కోసం ఎదురుచూస్తున్న ముగ్గురు బ్యాంకు ఉద్యోగస్తులు, ఒక ఖాకీ యూనిఫారమ్‌లో ఉన్న రామమాధుర అనే వ్యక్తి లాయడ్స్ బ్యాంకు మెట్లు దిగారు. ఖాకీ దుస్తుల్లో ఉన్నత నడుంచుట్టూ ఓ పట్కా, గొలుసూ ఉండి, దాని కొక పెట్టె ఉంది. అందులో 12,00,000 (పన్నెండు లక్షలు) రూపాయ లున్నాయి. వాళ్ళు టాక్సీలో ఎక్కబోయే సమ యానికి ఎక్కణ్ణుంచో "ఢాం—ఢాం" అని ఓ తుపాకీ పేలింది. వెంటనే ఓ అయిదుగురు వ్యక్తులు మెరుపుల్లా టాక్సీమీద పడ్డారు. ఒకతను టాక్సీ తలుపు తీసి, డ్రైవర్ని తుపాకితో కాల్చి — బయటికి లాగిపారేశాడు. మరొకడు ఖాకీ—దుస్తుల వ్యక్తిదగ్గరున్న పెట్టె లాక్కోలేక — అతనిమీద తుపాకి పేల్చి, పెట్టెను ఊడలాక్కుని, టాక్సీ లోకి దూకాడు. ఉత్తరక్షణంలో టాక్సీ మెరుపులా కదిలింది. అప్పుడే బయటికొచ్చిన మరో ఉద్దరిమీద కూడా పిస్తోళ్ల వర్షం కురిసింది. సబ్ ఎకౌంటెంట్—బ్రైట్లింగ్ మాత్రం ప్రాణా లకు తెగించి టాక్సీవెంట కూడా పడ్డాడు. దారిలో ఏదైనా కారు నాపుదామని చూశాడు కానీ, ఫలితం లేకపోయేసరికి — రోడ్డు ప్రక్కనున్న మోటారు సైకిలు ఎక్కి, గమ్మున ఆ టాక్సీని వెంబడించాడు. చూస్తూండగానే జనసమ్మర్దమైన బొంబాయి రోడ్లను దూసుకుంటూ ఆ టాక్సీ అంతర్ధాన మయిపోయింది. ఇండియాలో జరిగిన పెద్ద దోపి డీలలోకి యీ దోపిడి అగ్రస్థానా న్నలంకరించింది.

ఓ ఇరవై రోజులు జరిగాయి.

*　　*　　*

ఢిల్లీకి కొంచెం దూరంలో ఉన్న ఓఘాద్ (Oghad) అనే ఊళ్లో ఒక ఇంట్లో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. వధూవరులు పీటల మీద కూర్చుని — చెప్పినట్టు 'తతంగం' పూర్తి చేస్తున్నారు. పెళ్లిచేయిస్తున్న బ్రాహ్మణుడు ఎలుగెత్తి మంత్రాలను చదువుతున్నాడు. కర్పూర, సుగంధ వాసనలు ఘుమ్మని వస్తున్నాయి. పెళ్లి వేదికకు కొంచెం అసింట్గా నిలబడి పెళ్లికూతురు—తండ్రి ఆనందబాష్పాలతో నిండిన కళ్లతో పెళ్లిని చూస్తు న్నాడు. ప్లిమత్ కారులో పెళ్లికి తరలివచ్చే అంత భాగ్యవంతుణ్ణి అల్లుడిగా పొందినందుకు అతని మనస్సు బ్రహ్మానందం పొందింది. ఇంతలో కొంత మంది వచ్చి పందిట్లో నిలబడ్డారు. పెళ్లికూతురు తండ్రి వాళ్లకేసి తేరబారి చూసి, తన అల్లుడు హర్నారాయణ్ స్నేహితులు కాబో లనుకున్నాడు.

పెళ్లికొడుకు తలపాగా గుడ్డకు, పెళ్లికూతురు పైట చెంగుకూ ముడిపడింది. వారి దాంపత్య జీవితాన్ని ఆహూతులు ఆశీర్వదించారు. మేలి ముసుగులో మెరుస్తున్న పెళ్లికూతురి ముఖం చూడాలన్న ఉబలాటంతో పెళ్లికొడుకు తన ముఖంమీంచి వేళ్లాడుతూన్న మల్లె దండల్ని ఒత్తిగిల్లించి — ఎదురుగా నిలబడిఉన్న అపరిచిత వ్యక్తుల్ని చూసి ఆశ్చర్యపోయాడు. మామగారి తరఫువాళ్ళేమో అనుకోబోయాడు గాని, వాళ్ల వరస చూస్తే—ఢిల్లీ ప్రాంతవాసుల్లా కూడా లేరు.

అగ్నిగుండం చుట్టూ మూడుసార్లు తిరగ డంతో పెళ్లి సంపూర్తి అయింది. వెనకాల నిల బడిఉన్న గుంపులోంచి ఒక వ్యక్తి ముందుకు వచ్చి; పెళ్లికొడుకు భుజంమీద చెయ్యేసి "మిస్టర్ హర్నారాయణ్! మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాము" అన్నాడు.

*　　*　　*

బొంబాయి నగరంలో జరిగిన యీ హత్య, దోపిడి ఢిల్లీలో తేలింది.

పట్టపగలు జనసమ్మర్దం ముమ్మరంగా ఉన్న వీధిలో యీ సంఘటన ఒక చక్కని సినిమాలా జరిగింది. వేసుకున్న పథకం ప్రకారం, ముగ్గుర్ని గాయపరచి, ఒకణ్ణి చంపినా, సొమ్ముతో "వాళ్లు" చక్కగా పరారయ్యారు. క్షణాలమీద జరిగిన ఈ సంఘటనకు—చుట్టుపక్కలున్న జనం కొయ్యబారి తేరుకునేసరికి — వాళ్లు మెరుపులా మాయ మయ్యారు. ఎక్కడా ఏమాత్రం 'జాడలూ' వదల కుండా అతి చాకచక్యంగా చేసిన యీ దోపిడీ, హత్యాకాండ కేసు నా కప్పగించారు.

*　　*　　*

'ఆనాడు' కాల్పు విని, లాయడ్స్ బ్యాంకు టెలి ఫోన్ ఆపరేటర్ కిటికీలోంచి ఆ కాండ చూసి గమ్మున పోలీసు — స్టేషనుకు ఫోను చెయ్యడంవల్ల సిబ్బంది వచ్చి -- చుట్టుపక్కల వివరాలు తెలుసు కుని, టాక్సీ గాని, మరేదైనా గాని, బొంబాయి నగర సరిహద్దులు దాటకుండా ఉండేలా కట్టు బాట్లు చేశారు. మరో మూడు గంటల్లో— మారిన్ డ్రైవ్ ప్రాంతాల్లో ఉన్న ఒక సినిమా హాలు వెనకపక్క ఒక టాక్సీ ఉన్నట్టు వార్త చేరింది. పోలీసులు గమ్మున ఆ ప్రదేశానికి వెళ్లి ఆ టాక్సీని వశపరచుకున్నారు. ఖాకీ—దుస్తులతను కట్టుకున్న బెల్టు — గొలుసు దొరికాయి. టాక్సీని వేలుముద్రల కోసం పరీక్షించాము. కాని, దొరికిన ముద్రలు మాజీ- నేరస్తుల వేలిముద్రలతో ఏకీభ వించలేదు. మాకు అనుమానమున్న పాత నేరస్తుల నందర్నీ లాక్కొచ్చి, విచారించి, (ఫలితంలేక) పంపా రించాము.

"హంతకులను, దోపిడీ ముఠాదారులనూ పట్టు కున్నవారికి, లేక ఆచూకీ కనుక్కున్నవారికి పదివే ల్రూపాయలు బహుమానం" అని వార్తాపత్రి కల్లో ప్రకటనలు వచ్చాయి. ఆనక ముమ్మరంగా ఈ విషయంమీద — మా అపరాధ పరిశోధక శాఖకు వేలకు వేలు ఉత్తరాలు రావడం మొద లెట్టాయి. కొందరు పోలీసులకు సాయంచేసి, నేరస్తులను పట్టేద్దామన్న మంచి బుద్ధితో రాస్తే, మరికొందరు తమ తమ విరోధుల్ని యిందులో యిరి కించి, పగ తీర్చుకోడానికి ప్రయత్నాలు సాగిం చారు. ఏది ఏమైనా అనుమానించదగిన ఏ విష యాన్నీ కూడా వదలకుండా, ఏ పుట్టలో ఏ పాముంటుందో అని, అన్ని పుట్టలూ వెతికాము.

పోయిన డబ్బు—నోట్ల నెంబర్లు యిస్తూ అన్ని బ్యాంకులను హెచ్చరించాము. ఆ నోట్ల కట్టలన్నీ "కువైట్" నుంచీ, 'బెహ్రెయిన్' నుంచీ, —ఇరాన్, మిడిల్ ఈస్ట్ బ్యాంకుల ద్వారా బొంబాయికి వచ్చిన వంద—రూపాయల కట్టలు, పద్ధతి ప్రకారం లాయడ్స్ బ్యాంకు క్యాషియర్ వాటిని తనిఖీ చేసి, సంతకం చేశాడు. ఆనక వాటిని రిజర్వ్‌బ్యాంకుకు తీసుకు వెళ్లబోతుండగా ఈ అవాంతరం జరిగింది. ప్రతి నోట్ల కట్ట మీదా, లాయడ్స్—ఇరానియన్ బ్యాంకు ముద్రలూ లాయడ్స్ బ్యాంకు క్యాషియర్ చేవ్రాలూ ఉన్నాయి కనుక వంద—రూపాయలు తీసుకునే ముందు పోలీసులచేత తనిఖీ చేయించి మరీ తీసుకోవడం అవసరమని—పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు, హోటళ్లకు, షాపులకు తెలియజేశాము. ఇంత చేసినా, గమ్మున ప్రయోజనం కనబడలేదు.

ఆనాటి సంఘటన చూచాయగా చూసినవారు —ఆ దోపిడీదారులు ముసుగుల్లాంటి నేమీ వేసుకో లేదనీ, వస్త్రధారణ మామూలుగానే ఉందనీ, ఆ ఐదుగురిలో ఒకతను మాత్రం టోపీ పెట్టుకుని ఉన్నాడనీ చెప్పారు. నేరస్తుల ఫోటోలు కొన్ని చూపి, పోల్చగలరేమో చూశాము. కాని అంతు చిక్కలేదు. వాళ్లు చెప్పిన విషయాల్లో, ఒక చిన్న 'కీలకం' దొరికింది. వేష, భాష, ముఖ కవళి

33-వ పేజీ చూడండి

నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన-8

ముత్తుస్వామి దీక్షితుల వారి కీర్తనలు

2

రాగము : కలావతి
తాళము : ఆది

ఆరోహణం : సారిగమపధనిధపస
అవరోహణం : సానీధపమరిగమరిస

31 వది జనక రాగము : చతుశ్శ్రుతి రిషభం, అంతర గాంధారం, మధ్యమం,
శుద్ధ దైవతం, శుద్ధ నిషాదము : ఎల్లప్పుడును గానము సేయందగును.

పల్లవి : 1. పా ధా ; నీ ధా ; పా ధ ప । మా ప మ మా గా । మ ప మా పా మా ॥
క లా వ తీ క మ – । ల – – స న । యు వ తీ – ॥

2. పా ధా ; నీ ధా పమ ప ధ ప మ । మా ప మ మమ గగ । మప మాపామా ॥
క లా వ తీ – – క మ – – । ల – – స – న – । యు –వ తీ – ॥
పామా రీ; సా; నీ ధ । పా ధా సా సా । సా మా రీ గ మ ॥
క – ల్యా ణం క ల । య తు స ర । – స్వ తీ – – ॥

3. పాధా; నీ నిధ ధా ప ధ ప మ । మా ప మ మ మ గ గ । మ ప మ గ
క లా వ తీ– – క – మ – । ల – – స – న – । యు– వ –
పప మమ ॥ పాధా; ॥
తీ– – – ॥ క లా ॥

అనుపల్లవి : పామా; రీ గా; మా; । పా; మా రీ । గా మా రీ; ॥
బ ల బలా మం । త్రా ర్ణ రూ । పి – ణీ ॥
పా; పా పా ; ధా; నీ । నిధా; పధా । ; ధా సాం; ॥
భా ర తీ మా తృ । క శ రీ । – రి ణీ ॥

పా ధా; నీ ధా పా; మా రీ గా మా మా రీ; సా; । మా గా మా పా
మ లా ళి వి దా రి ణీ – వా – గ్వా ణీ । మ ను క ర

పా; ధా; । నీ; ధా; పా ధా నీ ధా ధా పా మా ॥ పాధా ॥
వే ణీ । వీ ణా ప – – – – – ణీ ॥ కలా ॥

చరణము : మా మా; రీ;; పా; । మా; గా; । మా; గా; ॥
శ ర జ్యోత్స్నా । శు భ్రా । కా రా ॥
ధా నీ ధా ధా పా; పా; । మా; రీగా । మా; రీ; ॥
శ శి వ ద నా కా శ్మీ ర వి । హా రా ॥
పా సా; పా; పా ధా; । నీ ధా; పా । ధా ధా సా; ॥
న గా శా ర దా । పరాం కు । శ ధ రా ॥
సాం నీ ధా; ధా పా పా; । మా రీ గా మా । రీ రీ సా; ॥
వ ర దా భ య పా । శు – పు స్త । క క రా ॥

సా మా; గా మా పా ధా; నీ ధా; పా; ధా సాం; ।
సు గా ర్చి త ప దాం బు జ శో భ నా ।

సా; సాం రీ గా మా రీ । సాం సా; ధా నీ ధా పా; ॥
శ్వే త పం క – జ । స నా సు ర ద నా ॥

మా గా; మా రీ గా మా మా మా రీ సా పాధా నీధా ।
శు గా గి గు గు గు హా హృ ద య రం జ నీ ।


పాధా; సా; మా మా; । గా; మా పా; గా మా; ॥ పాధా ॥
ము రా రి స్నుషా । కా ని రం జ నీ ॥ కలా ॥

పుస్తకము, పాశము, అంకుశను వీటిని చేత ధరించియు, అభయమిచ్చు చేయి గలిగియు, సకల విద్యాధారిణియై యుండు, తెల్లని వస్త్రధారిణియై నెలకొని యున్న ఆ కలావల్లి యావన్మందికి మంగళ శుభ మిచ్చునుగాక.

సమర్పణ : తిరువారూర్ బాలుస్వామి దీక్షితార్

గ్రహస్థితి

కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శని కేతువులు; కుంభంలో శుక్రుడు; మీనంలో సూర్య బుధ గురువులు; సింహ కన్య తులలలో చంద్రుడు.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

5-4-1963 శుక్రవారము మొదలు 11-4-1963 గురువారము వరకు

ఈ వారము ధరలు

కందులు, మినుములు వీటి—ధరలు కొంత తగ్గుముఖం అవుతవి. నూవుల ధర మామూలుగా ఉంటుంది. నూలు, నూలు వస్త్రాలు ధరలు మందీలో నిలుస్తవి. నూనెల రకాల ధరలలో మొదట తేజీ సూచించి, తిరిగి మందీ వస్తుంది. కర్పూరము ధర పెరుగుతుంది.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తిలో ప్రత్యేకంగా మీయందు అభిమానం చూపగలవారు లభిస్తారు. శ్రమ తగ్గుతుంది. కుటుంబ విషయాలలో మనశ్శాంతి లభిస్తుంది. ప్రయాణాలు మీరు అనుకున్నంత సంతృప్తిగా జరుగవు. శుభ సంతోషవార్తలు తెలుస్తవి. కారణం లేని కలహాలు ఆరంభంఅయి తిరిగి వెంటనే సమసిపోతవి. ముందు మీరు అనుకొన్నట్లు ధన కష్టం ఏమీ ఉండదు. పెద్దమనుష్యుల సలహా మీకు బాగా లాభిస్తుంది. ఆదాయంతోపాటు ఖర్చుకూడా ధారాళంగా ఉంటుంది. వారాంతంలో కుటుంబంలో అనారోగ్యాలు సూచిస్తవి. సంఘంలో మంచి పేరు లభిస్తుంది. ఇష్టవస్తు లాభం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రతిదీ ముందు భయంగా కనుపిస్తుంది. ధైర్యంతో ముందుకు పోతూ ఉంటే, ఏ కార్యమైనా సులభంగా చేయగలుగుతారు. వృత్తిలో ఇతరుల యుక్తిమాటలు మిమ్ములను కలవరపెట్టగల సమయం. ప్రధాన విషయాలలో అపకారం జరగదు. మీకు అనవసరమనిపించే విషయాలలోనే వృధా కాలక్షేపం చేయవలసివస్తుంది. దైవానుగ్రహంవల్ల వ్యవహార విషయాలలో ఇంతకుముందున్న తీవ్రత బాగా తగ్గిపోతుంది. మామూలు ప్రసంగాలలో తొందరపాటు లేకుండా చూచుకొనండి. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. రావలసిన ధనం వస్తుంది.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

బాహ్య విషయాలలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొంటారు. ధనముయొక్క అవసరాలు పెరుగుతవు. దైవకార్యాలు సాగుతవి. బంధుమిత్రులలో ఒకరిద్దరు మిమ్ములను ఈర్ష్యగా చూస్తారు. ఎన్ని పనులు నెరవేరుస్తున్నా, కార్యభారం పెరుగుతూ ఉంటుంది. అయితే సంఘంలో మీ మాట చెలామణీ అవుతుంది. వారం రెండవ భాగంలో అకస్మాత్తుగా ఆదుర్దా కలిగే సంఘటనలు కలుగుతవి.

మీ వ్రాతలలోను, ఉద్యోగసంబంధమైన పనులలోను జాగ్రత్తగా ఉండండి. దూరపు ప్రయాణాలు చేయవలసివస్తుంది. అధికారులతో సంప్రదింపులకు మంచిది.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

నోటితో మాట్లాడుతూ నొసలుతో వెక్కిరించే రకం మనుష్యులతో కలవవలసివస్తుంది. జాగ్రత్తగా ఉండండి. వృత్తిలో మీరు అనుకొన్నంత చురుకుగా ఏదీ జరగదు. అయితే అందువల్ల అపకారం ఎంతమాత్రం ఉండదు. మీ ఆరోగ్యం ఇంతకుముందుకన్నా మేలుగా ఉంటుంది. ఉద్యోగ వృత్తులలో అనుకూలమైన మార్పులు గోచరిస్తవి. ఆదాయం బాగుంటుంది. మీ మాటయొక్క విలువ బాగుంటుంది. కొన్ని సమయాలలో ఓర్పు లేక పడటంవల్ల హృదయంలో ఆవేదన, నరముల బలహీనత కలిగే అవకాశాలున్నవి. విద్యావిషయకంగా మంచికాలం. తలవనితలంపుగా ధనలాభం ఉంటుంది.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

సమయం మంచిది. మీ కోర్కెలకు అనుగుణంగా పరిస్థితులు కలిసివస్తుంటవి. కొంచెం నిదానం కావచ్చు. ప్రయాణం చేస్తారు. లరచు ఎదిమందికి సంబంధించిన పనులలో స్థానం లభిస్తుంది. ధన, కుటుంబ విషయాలలో కలిగిన సమస్యలు తీరిపోతవి. ఉత్తరదిక్కునుంచి సంతోష వార్తలు వింటారు. అకస్మాత్తుగా మీ శక్తికి మించిన ధనవ్యయం చేయవలసివస్తుంది. దైవకార్యాలు మొదలయినవాటిలో పాల్గొంటారు. సంఘంలో మంచి పేరు తెచ్చుకుంటారు. ఇతరుల స్త్రీ పరిచయాలతో కార్యభారం పెరిగే అవకాశాలున్నవి జాగ్రత్త.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

పనులు సాఫీగా సాగుతవి. వృత్తిలో తోటివారు సహకరిస్తారు. సంతోషవార్తలు వింటారు. శ్రమమాత్రం తెలియదు. కుటుంబ విషయాలలో మనశ్శాంతి తగ్గుతుంది. అనారోగ్యాలు, డబ్బుకు వత్తిడి మిమ్ములను నిరుత్సాహపరిచే అవకాశాలున్నవి. తీర్థయాత్రలు మొదలయిన పుణ్యకార్యాలకు అవకాశం లభిస్తుంది. ఇతరులకు సహాయం చేయవలసిన అవసరాలు ఏర్పడుతవి. అధికారులు మీ శ్రమను గుర్తించి తగిన ఉపకారం చేస్తారు. వారం చివరలో చల్లని మాటలతో నిష్ఠూరాలు మాట్లాడేవారు తటస్థపడతారు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

గతకాలంలోని శ్రమ ఈ సమయంలో ఫలిస్తుంది. మానసికంగా విశ్రాంతి లభిస్తుంది. మీరు చాయిదావేసుకొంటూ వస్తున్న పనులను నెరవేర్చి మాటను కాపాడుకొంటారు. విలువగల వస్తువులు కొంటారు. మీ ఆరోగ్యంలో వచ్చే మార్పులవల్ల శ్రమను సహించలేకపోతారు. నరముల అదురుపాటు, ఉదర సంబంధమైన బాధలు కనుపించవచ్చు. ప్రతి పని ప్రతిబంధకాలతో సాగించవలసివస్తుంది. అయితే మధ్యలో ఆగుతుందనే భయంలేదు. బాహ్యాడంబరము, పేర ప్రతిష్ఠలు బాగుంటవి. మంచివారి సహవాసం లభిస్తుంది. ముఖ్యంగా ఈ సమయంలో మీ జాగ్రత్త మిమ్ములను కాపాడుతుంది. విరోధులను నిగ్రహించగలుగుతారు.

* * *

వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

చాలా అనుకూలమైన ... క్రొత్త ... నలు, క్రొత్త పనులు చురుకుగా జరిగి గౌరవం

పొందగలుగుతారు. అధికారుల మన్నన లభిస్తుంది. శుభవార్తలు తెలుస్తవి. ఆర్థికంగా మీ స్థితి చాలా బాగుంటుంది. పడమర, ఉత్తర దిక్కులకు ప్రయాణం చేయవలసి రావచ్చు. భారమైన పనులను కూడా సులభంగా చేయగలమనే ధైర్యంతోపాటు అవకాశాలు కూడా లభిస్తవి. ప్రతివిషయంలోను మిమ్ముల్ను ప్రోత్సహించగల మనుష్యులు లభిస్తారు. ఇతరుల కుయుక్తులను, విమర్శలను లెక్కపెట్టవద్దు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఇంతకు మీ ఊహకు అందని విషయాలు సులభంగా అనుభవంలో తెలుసుకుంటారు. మనస్సు తేటపడుతుంది. ధనాదాయం బాగుంటుంది. పిల్లల ఆరోగ్యం బాగుండదు. కాని, విశేషంగా ఇబ్బందిపెట్టే అవకాశాలు లేవు. బంధువుల వద్ద నుంచి క్షేమ లాభ వార్తలు వింటారు. మీ క్రింద పనిచేయువారికి మీవలన అసంతృప్తి కలుగకుండా చూచుకొనండి. ముందుగా ఫలితం తెలుసుకొనటానికి అవకాశంలేని సాహసకార్యాలలో ప్రవేశించవద్దు. మిత్రులతో కలిగిన అభిప్రాయభేదాలు సర్దుమణిగిపోతవి. వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన ఆదుర్దా తగ్గిపోతుంది.

* * *

మకరం :

ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

క్రమంగా మీ స్థితి బాగుంటుంది. పదిమంది మంచి స్నేహితులు లభిస్తారు. ధన సహాయం లభిస్తుంది. మీ ఆరోగ్య విషయంలో ఆదుర్దా పడవలసిన పనిలేదు. కాని, సంపూర్ణమైన తృప్తి మాత్రం కలుగదు. వ్యవహార రంగంలో ఆదుర్దా తగ్గిపోతుంది. విద్యా, వినోద కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలు లభిస్తవి. సంఘ కార్యాలలో గాని, రాజకీయాలలో గాని ప్రోత్సాహకరమైన సమయంకాదు. శ్రమ, ఇతరులవల్ల ప్రతిబంధకాలు వస్తూఉంటవి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. వృత్తిలో ఇంతకుముందుకన్నా సంతృప్తి కనుపిస్తుంది.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

చేతినిండా కావలసినంత పని. అయితే ఫలితం వృథా కాదు. అధికారుల సహాయము, సహాయకులు లాభిస్తవి. సంఘంలో మెప్పు లభిస్తుంది. పెద్ద మొత్తాలు ధనం వినియోగించతగిన పనులు, వ్యాపారాలు మొదలయినవి కలసివస్తవి. మీ వృత్తిరీత్యా ఇతరులకు మేలు చేయగలుగుతారు. చాలా కాలంనుంచి నెరవేరకుండా మిమ్ముల్ను చికాకుపెడుతున్న వ్యవహారాలు సుముఖంగా ఒకదారికి వస్తవి. బంధుమిత్రులవద్దనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. ధర్మకార్యాల నిమిత్తం ధన వ్యయం చేస్తారు. ఈ సమయంలో క్రొత్త పనులలో ప్రవేశించవద్దు.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.

శక్తికి మించిన శ్రమ ఒక్కొక్క సమయంలో చికాకు కూడా కలుగుతుంది. అయితే ఓపిక పట్టవలసిన సమయం. మీ ఆలోచనలు ఒకప్రక్క ముందుకు సాగుతున్నా మరొకప్రక్క ఆటంకాలు, చికాకు కనిపిస్తూ ఉంటవి. ఆడంబరము, హడావుడి లేకుండా పనులు నెరవేరటానికి మార్గం చూచుకొనండి. ప్రస్తుతం ఆదాయం సాధారణంగా ఉన్నా, మంచివారి స్నేహము, పరోపకార కార్యాలు, దైవచింతన మొదలయినవి లభిస్తవి. కుటుంబంలో సంతోషము, సుఖము లభిస్తవి. మీరు నిర్వహించు పనులలో ఎవరు ఎన్నివంకలు పెట్టినా, మీ నిర్ణయమే ఖాయం అవుతూ ఉంటుంది. పదిమందీ మీ మాటను ఆమోదిస్తారు. ★



సరాగమాలు

వి ఎ కె రంగారావు

ఆమధ్య తిరుపతిలో ఆంధ్ర వెటర్నరీ కళాశాల వారు వార్షికోత్సవం జరుపుకున్నారు. మిత్రులైన వి. వి. చలం ఆహ్వానాన నేనుకూడా వెళ్లటం తటస్థించింది. ఎప్పుడూ ఉండే పెద్దవాళ్లమాటలూ, వందన కృతజ్ఞత సమర్పణలూ ముగిసిన తరువాత ఛేష్మైన వెరైటీ ప్రోగ్రామ్ యేర్పాటుచేశారు. చిట్టచివరనున్నవి పాట కచ్చేరీ—తప్ప తక్కినదంతా కళాశాల విద్యార్థులు శ్రమించి సమర్పించిన విందే. ఈ విందులో అన్నిటికంటె నాకు కడు రుచ్యముగా తోచినది ఎన్. లక్ష్మణాచార్ పాడిన "క్షణమధునా" అనే అష్టపది రాగం నాకు మొదట తెలియలేదు. అది విభాస రాగమని వారే తరువాత తెలిపారు. వారి కంఠం శాస్త్రీయ శిక్షణ పొందినదే గనుక అపూర్వమైన ఆ రాగానికీ, అనుపమైన ఆ అష్టపదికీ—రెంటికీ సమాన న్యాయం జరిగింది. వారి పాడటంలోకన్నా, అందం నాకు వారి కంఠంలో వినిపించింది. ఎంతో మృదువుగా ప్రతి—పదాన్ని పలికారు. జయదేవుని అమర భావాలకు మధుర—జీవ ప్రతిష్ఠ చేశారు. పాటల పోటీలో వీరికే ప్రథమ బహుమతి వచ్చింది. నారాయణరావు పాడిన "నీలిమేఘాలలో" కూడ చాలా బాగుంది కాని, సినిమా—పాట పాడి ఛేషనిపించుకునేకంటే జయదేవుని గీతం శాస్త్రీయ ఫణితిలో పాడి ఓహో అనిపించుకొనడం మేలనుకున్నారేమో నిర్ణేతలు. నిజమే; వాటి విలువ యెక్కడ? సినిమా—పాటల స్థాయి యెంత ?

తదుపరి అప్పారావు మౌత్ఆర్గన్ పైన "కహీ దీప్ జలే కహీ దిల్" బ్రహ్మాండంగా వాయించారు. బ్రహ్మాండంగా అనటానికి రెండు కారణాలు ఉన్నవి. అసలు మౌత్ఆర్గన్ మొద్దు—వాయిద్యం. బండ వరసలు గాని నిండుగా పలకవు దానిపై. రెండవది: ఆ పాట క్లిష్టత. ఇన్ని అడ్డంకులున్నా, ఆ పాటను సజీవంగా సృష్టిచేసి శ్రోతల మన్ననలు కరతాళ ధ్వనుల ద్వారా అందుకున్నారు.

ఈ ప్రోగ్రామ్‌లోనే మరొక అంశంలేమి నన్ను చాలా నిరుత్సాహ— పరచింది. ఈ ప్రోగ్రామ్‌లో శ్రీ ఎమ్మెస్ మార్తాండరావు (రాజమండ్రి వాస్తవ్యులు) నాట్యం చేస్తారని అనుకున్నారు. అనుకోడమేమిటి, నన్ను పిలిచిన చలం 'తప్పక చేస్తారు' అని అన్నారు. ఈ వినూత్న ప్రదర్శన చూడటానికే నేను తిరుపతి వెళ్లింది. కాని మార్తాండరావు ఆ ప్రోగ్రామ్ సమయానికి ఆకస్మాదస్వస్థతకు గురవటంచేత ఆఖరి క్షణంలో ఆ నాట్యం రద్దు చేయబడింది. నా నిరుత్సాహం కొంతవరకు తగ్గటానికి కారణం ఆ ముందురోజురాత్రి వారు స్టేజి రిహార్సలు చేస్తుండగా, కాస్సేపు చూడటానికి అవకాశం కలగడం. వారు చేసింది ఇటాలియన్ మాంబో—ఆట. కాళ్లూ, నడుమూ, చేతులూ, పిరుదులూ, మెడా, యితర శరీరాంగాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనట్టు వెనక్కీ, ముందుకీ; పైకీ క్రిందకీ, ప్రక్కకీ; నిలువుగా, యేటవాలుగా కదిలించడమే ఈ నృత్యపు పరమార్థంగా కనిపించింది. ఈ వింత కదిలికల నాట్యంలో నేర్పరులవటమే కాక, మార్తాండరావు మేజువాణి పద్ధతి నృత్యంలో కూడ నేర్పరులట. ఇంతకు మూడేళ్లముందు వీరూ, సీతన్ననే మరొక విద్యార్థి కలిసి కళాశాల ఉత్సవాలలోనే, మేజువాణి భాగోత ప్రదర్శన చేశారట కూడాను.

విద్యార్థుల ప్రోగ్రామ్ అయిన తరువాత, ఒక గంటన్నరసేపు సంగీత దర్శకులు బి. గోపాలం, వారి సతీమణి శ్రీమతి రేణుక సుగమ సంగీతాన్ని వినిపించారు. తొంభై నిముషాలసేపు విద్యార్థులు గంధర్వ మంత్రముగ్ధులై స్వర స్వర్గలోకాల్లో విహరించారు.

"అభయ మభయమయ్యా" అంటూ వెంకటేశ్వర ప్రార్థనతో మొదలుపెట్టారు శ్రీ గోపాలం. వేణుగోపాల్ రచన; గోపాలం వరుస. ఇంతకుముందు ప్రైవేటు రికార్డుగా కూడ విడుదలైంది "తిరుపతి వేంకటరమణ" అనీ, రవిప్రసాద్ సాహిత్యంతో కూడి (నెం. ఎన్ 96205.) తరువాత గిడుతూరి సూర్యం వ్రాసిన "మేలి ముసుగు తీయబోతే" అనేపాటను ఖవాలి పద్ధతిని పాడి, ఫూల్‌సాహెబ్, వేషం వేసిన కోదండరామిరెడ్డి, నేనే కాక తక్కిన ప్రేక్షకులందరిచేత వహ్వా అనిపించుకున్నారు. "బికారి రాముడు" చిత్రం కోసం తామే వరస కట్టిన త్రాగుడు పాట "తంబీ తంబీ యింగే వా" పాడుతుంటే శ్రోతలంతా తన్మయత్వంతో తూగుతూ, ఆనందరసాన్ని త్రాగుతూ విన్నారు. ఈ రంజనకు వారి తూలే వరస, సోలే విరుపులు యెంతగా తోడ్పడ్డాయో అసమానమైన ఆరుద్ర రచన కూడా అంతటిదే. హుషారైన మేళవింపది. వారు పాడిన మరొక హాస్యగీతం, రావి కొండలరావు వ్రాసిన "సగమే మాయ" రేడియో సంగీత హాస్య రూపకంలోనిది "మాఁవయ్యా చంద మావఁయ్య" అన్నది. రచన చిత్రంగా ఉంది. ఆ మావఁ లేని సినిమాయే లేదట; రోమాన్సే రాదట. ఊహ రంగేళీలా ఉంది కాని, "ఎవరక్కడ నీకు తెలుగు ?" లక్షణమైన తెలుగు పాటలో ఇంగిలీషు మాటలను ఉపయోగించుట కడు ధూర్తము. కాదా మాధవా ?

ఈ కచ్చేరి మొదలై అరగంటైన తరువాత తమతమ హాస్టళ్ల తలుపులు మూసే వేళ ఆసన్నమైనదని కాబోలు ఆరు—డజనుల ఆడపిల్లలు ఒకే సారి లేచారు. సరీగా ఆ సమయానికే గోపాలం, రేణుక కలిసి, పెండ్యాల—పింగళి అనుపమ హాస్య సృష్టి "అంచెలంచెలు" యెత్తుకున్నారు. లేచి వెళ్తున్న వారు అంచెలంచెలుగా తిరిగివచ్చి కూర్చున్నారు. ఆ పాట ప్రత్యేకత అటువంటిది. ఈ యుగళ గీతం యింకా రికార్డుగా రాకపోవటం చాలా విచారించతగ్గ విషయం.



నెప్ట్యూన్ స్టుడియోలో చిత్రకళావారి సెట్ మీద జగ్గయ్య, కృష్ణకుమారి, కాంతారావు, రాజశ్రీ, (రూప)

గోపాలం, రేణుక పాడిన తక్కిన రెండు ద్వైత గీతాలు ఆలకించిన వారిని ఉఱికించినట్లే ఉన్నాయి. "బికారి రాముడు"లోని పద్మరాజు సాహిత్యం "ఈదినం నా మనం ప్రాంతోరణం." "అప్పగింతలు" లోని వార్ల చిరంజీవి సాహిత్యం 'మల్లెపందిరి పూసే వేళ, మరితొందర చేసే వేళ"—ఈ రెండు పాటలను ఆనందించినట్లు శ్రోతలు మరే పాటనూ ఆనందించలేదేమో. తేలికైన వరుసలు, చక్కటి రచన, పైగా ప్రేమగీతాలు—అందులో జంట పాటలు. ఇద్దరూ చక్కగా పాడారు. మరెందుకు నచ్చవు ?

శ్రీమతి రేణుక ఒక్కరే మూడు పాటలు పాడారు. "బికారి రాముడు"లోని "నిదురమ్మా" ఎండా కాలంలో మందానిలములాగ చల్లగా నిద్రపుచ్చే జోలపాట. "శ్రీ కృష్ణార్జున యుద్ధం"లోని "స్వాముల సేవకు వేళాయె"—సినిమాలో ఈపాటకు ఏమాత్రం స్థానం లేకపోయినా కేవలం స్వర సంపత్తివలన నిలిచినపాటయిది. వారుపాడిన మూడవ పాట మకుటాయమానంగా ఉంది: "రాగము పాడూ" అనేది. సి. రామచంద్ర విమలకాంతి అందులో ఉన్నది. దీనికితోడు తీయని స్వరాల—మాల. నాకు కావలసిన దేముంటుంది.

గోపాలం పాడిన సోలో పాటలన్నిటికీ మణిపూసలు "ఈ చల్లని రేయి తిరిగి రానేరాదు" ఆరుద్ర రచన; "రేపటి ఉదయం" సి. నారాయణరెడ్డి రచన. మొదటిది పదంపద్ధతిలో, శంకరాభరణంలో ధీరంగా ఉంది. (ఈ పాటను గోపాలం ఈమధ్యనే హెచ్. ఎం. వి. వారికి రికార్డు చేశారు.) సి. నారేది రాజకీయ గీతం. ఒక హార్మోనియం, తబలా సహాయంతో ఆ పాట పాడటంలో ఎన్ని రంగులు, ఎంత వైవిధ్యం చూపించారో గోపాలం ! అందరూ దంగైపోయి, పాట అయిన కొద్దిక్షణాలదాకా మౌనంగా ఉండిపోయారు. ఆతరువాతచప్పట్లవర్షం కురిసింది.

పాడబడిన దరిదాపు ఇరవై పాటల్లోనూ అన్ని తరగతుల శ్రోతలను అపారంగా సంతోష పెట్టింది




'పరువు ప్రతిష్ఠ'లో గిరిజ.

గోపాలం ఆఖరున పాడిన పాట "మరుకేళి దేలించరా" అనే జావళి. బేహాగ్ రాగంలో మొదలై, రాగమాలికగా స్వర మాలికలను అల్లుతూ సాగిన పదముల మణిమాల యిది. ఆనంద్ కుమార్ సాహిత్యం; స్వర కల్పన బి. గోపాలం. ప్రేక్షకులను అంతగా ఈ శాస్త్రీయగీతం మురిపించటానికి కారణం తరళ సంగతులలో, సరళ స్వరావళులతో ఈ జావళిని సాగించిన గోపాలం పద్ధతి. రచన జావళీల ఫక్కీలోనే ఉంది. ఈ పాట యెంత శ్లేషంగ్గా ఉందో, ఆ నాడు విన్న ఆ శ్రోతలకు తెలుసు; నాకు తెలుసు. రేపు మే లో ఇదే పాటను గోపాలం, కోమల పాడిన రికార్డు హెచ్. ఎం. వి. వారు విడుదలచేస్తే మీకూ తెలుస్తుంది. ఈ పాట ప్రత్యేకంగా ఆ వార్షికోత్సవాని కని తయారు చేయబడిందట. కాలేజీ విద్యార్థులు వార్షికోత్సవార్థం యిటువంటి ప్రౌఢమైన జావళి తయారు చేయటం కొంత వింత అనిపించినా, ఎవరి కోసం చేయబడిందో ఆ విద్యార్థులే మెచ్చుకున్నారు కాబట్టి మరొక మాట అనటానికి గాని, మరొ మాటు అనుకోవటానికి గాని ఆస్కారం లేదు.

తదనంతరం డాక్టరు సుబ్బారాయుడుగారు గాయకులకు బహుమతి—ప్రదానం చేశారు. తబలా అతినేర్పుతో వాయించిన బెడ్సన్ గారినిఅభినందించారు.

* * *

పాఠకుల లేఖలు : హైదరాబాదునుంచి కె. వి. పార్థసారధిగారు వ్రాశారు: చిట్టిబాబు—కచ్చేరి గురించి వ్రాసినప్పుడు మృదంగం వాయించిన వారి పేరు నే నెందుకు వ్రాయలేదో తెల్పమని. దానికి ఒక కారణం ఉన్నా, అది యిక్కడ ప్రస్తావించ నవసరం లేదనుకుంటాను. వారి పేరు గురువాయూర్ దొరై. ఈ మధ్య చిట్టిబాబు, కొలంబియా వారికి "సామజ వరగమన" (హిందోళం) రికార్డు చేసినప్పుడు వారే వాయించారు. చిట్టిబాబు గురించి మీరు వేసిన ప్రశ్నలకు సమాధానాలు: మద్రాసు—రేడియోలో అప్పుడప్పుడు వాయిస్తూనే



'అనుబంధాలు'లో గుమ్మడి.



'ఈడూ - జోడూచిత్రం'లో మణిమాల అనే కొత్తమ్మాయి.

ఉంటారు. ఏప్రిలు 24వ తేదీ సాయంత్రం రెండు అరగంటలు వాయిస్తున్నారు. మే నెల పదవ తేదీన వేమవరంలో శ్రీ త్యాగరాజేశ్వర నారాయణ దాస బాపూజీ సంగీత విద్వత్సభలో ఒక కచ్చేరి ఉంది. ఏప్రిలు 17వ తేదీన నవ్యఢిల్లీలో ఒకటి ఉంది. హైదరాబాదు వారెవరైనా అడిగితే, యెందుకు చేయరూ! తప్పక చేస్తారనే అనుకుంటున్నాను. వారి అడ్రసు పత్రికాముఖంగా తెల్పటానికి అవకాశం ఉండదు. నాకు వేరేఉత్తరం వ్రాస్తే, నేనుతెల్పగలను.

కర్నూలు సుబ్బరామ శర్మగారికి: "నీ సరి నీవే" వరస చేసిన సాలూరు కబీర్‌షాగారికి, సాలూరు రాజేశ్వరరావుగారికి యెటువంటి బంధుత్వమూ లేదు; ఇద్దరూ సంగీతకారులనే బాంధవ్యం తప్ప. ఇద్దరూ ఒక ఊరివారే. కబీర్‌షా మద్రాసులో ఉండరు. సాలూరులోనే ఉంటారు. అక్కడ ఒక వాద్య బృందాన్ని నడుపుతున్నారు. అయిదు వాద్యాలతోనే యెంతో నిండైన నాదం అందించగల సామర్థ్యం వారికీ, ఆ బృందానికీ ఉన్నది. వారికి తబలా వాయించేది సాంబశివరావు. సూర్యనారాయణ మువ్వలు, మూర్తి వేణువు వాయిస్తారు. వారి బృందానికి పాట పాడేది అప్పారావు. అప్పుడప్పుడు కబీర్‌షా కూడ పాడతారు. రికార్డులో వారి బృందం వాయించక పోవటానికి కారణం ఆ బృందం సాలూర్లో ఉండటం; రికార్డింగ్ మద్రాసులో జరగటమే. కబీర్‌షా చేసిన వరసలు యింకా వినాలంటే మరి మూడు నెలలు ఓపికపట్టాలి.

విజయవాడ సుజాతగారికి: ఫలాని వారి పాటలు ప్రైవేటు రికార్డులు యిప్పించమని నాకు వ్రాసే కన్నా, హెచ్. ఎం. వి. కంపెనీవారికి, కొలంబియా కంపెనీవారికి వ్రాస్తే యెక్కువ ఫలితం ఉంటుంది. వారికందజేయవలసిన ఉత్తరాలు నాకు వ్రాస్తే, నేను వారికి పంపుతాను.

తెరమీద
తెరవెనుక



'తారాపథాన్నందుకున్న అందాల భామ

'కృష్ణకుమారి'

రాజీ





పొడుగ్గా సన్నగా వుండటం కృష్ణ కుమారి ప్రత్యేకత: ఇవాళ తెనుగు తెరకదో ప్రత్యేక అందం కూడా.

సాంఘికాలు, పౌరాణికాలు, జానపదాలు అని మూడు రకాలు సినిమాలు. ఆఖరిజాతి చిత్రమైన 'నవ్వితే నవరత్నాలు'లో చిత్రంగా జొరబడి, దరిమిలాన సాంఘికాలకు ఇంచక్కా నప్పుతుందనిపించుకున్న తార కృష్ణ కుమారి.

ఈ మధ్యకాలంలో ('61 నుంచి '63) ముచ్చటగా మూడు రకాల చిత్రాలలోను అగుపిస్తూనే వచ్చింది. పరాయి భాషమీద అంతగా మోజులేని కృష్ణకుమారి ఓసారి కన్నడ చిత్రసీమలో ఉత్తమ నటిగా కూడా ప్రశంసలు పొందింది. కాని ఇప్పుడు ఫక్తు తెనుగుచిత్రాల్లో కథానాయికగా ఈమె మెచ్చుకోదగినంత కృషి చేస్తోంది.

ఈ అమ్మాయి కృషిలో సిన్సియారిటీ ఎక్కువగా వున్నది టాలంట్ కూడా పుష్కలంగా నేవుంది.

అందేతనే యివాళ తారాప్రధాన ప్రకాశిస్తున్న ఈ వర్ధమాన నటి యీ శీర్షికలో ఇంత త్వరగా చోటుచేసుకున్నది.

'వారెవ్వా జోరుహై' అన్నట్లు ఉషారుగా ఇరుగు పొరుగులో హీరో రామారావుకు జోటుగా యిటీవల నటించిన కృష్ణకుమారికి '62 వ సంవత్సరం మంచి సంవత్సరం.

చూడగానే పొడుగ్గా ఏపుగా సంప్రదాయ సంస్కారాను వుణికి పుచ్చుకున్నట్లగుపించే తార కృష్ణకుమారికి 'భార్యాభర్తలు' (61) చిత్రం మరీ మంచి పేరుతెచ్చింది. అలాగే '62లో 'స్వర్ణ గౌరి' సాంఘికంకాదు)తో ప్రశంసనీయంగా నటించింది.

ప్రస్తుతం బిజీ స్టార్

పాఠకులకు ఈ సచిత్ర వ్యాసం తయారు చెయ్యటానికి ముందు కొంచెం రోజులు యీ అమ్మాయి ఇక్కడ దొరకనేలేదు. హైదరాబాదులో వుంది తర్వాతకూడా చాలా 'బిజీగా' వున్నది యిప్పుడు. ఈ ఏడాది చాలా చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. కుమారి టేకుమళ్ల కృష్ణకుమారి కాబట్టి రకరకాల పాత్రధారణ యీమెను సావకాశవంతంగా రాణింపజేస్తుందని జోస్యం చెపితే అది నిజం అవచ్చును.

అసలు కథకి ముందుకథ

డాక్టర్లు—ముఖ్యంగా లేడీ డాక్టర్లు జోస్యం చెబితే అది ఎప్పుడూ నిజం అవుతుందీ అనేందుకు వీల్లేదు గాని ఒక్కోసారి ముఖ్యంగా కుమారి కృష్ణకుమారి లాంటి అమ్మాయిల రూపురేఖ విలాసాదులను చూసి చెప్పినప్పుడు మాత్రం నిజం అయిపోవచ్చును.

ఇప్పుడు సన్నగా, "చాలా" అని ఒప్పుకోవల్సినంత "పొడుగ్గా" నాజూగ్గా వుండే కృష్ణ కుమారి, పుట్టినప్పుడు వాళ్లనాన్నగారు ఉద్యోగధర్మంగా పశ్చిమ బెంగాల్ నైహాతీలో వుండేవారు. ఈ అమ్మాయి ఓ మార్చినెల ఆరోతారీఖున పుట్టింది. అప్పుడే 'నవ్వితే రాలిన నవరత్నాలు' చూసి కాదు గాని సన్నగా లేతగా పొడుగ్గా వున్న చిరుచేతుల వేళ్లను చూసి "ఏమండోయ్! మీ అమ్మాయి లక్షణాలు చూస్తుంటే యీ పిల్ల పెరిగి పెద్దదై కళాకారిణి అవుతుందేమో" అనేసింది ఆ డాక్టరమ్మ.

క్రిష్ణకుమారి వాళ్ల నాన్నగారు వెంకోజీగారు, "విదేశాలు వెళితే నాలిక్కాల్చుకోవాలి" అనే అభిప్రాయాన్ని వ్యతిరేకించిన వ్యక్తి— అంతేకాదు; 'సినిమాలంటే "చెడ్డ అలవాటూ" అని గాని అందులో వేషంవేస్తే పాడైపోతారనో" నమ్మకంగాని ఉన్నవారు కూడాకాదు.

అదృష్టం తట్టిన తలుపు

ఆ విధంగా పెరిగిన కృష్ణకుమారి డ్యాన్సు నేర్చుకొంది. స్కూలు ఫైనల్ మెట్రిక్యులేషన్ ప్యాసైంది. నేరుగా సినిమాల్లోకి వెళ్ళి "నే నటిస్తాను" అని మాత్రం అనలేదు. అదృష్టంవచ్చి తలుపుతడితే 'సరే'

ఈ సచిత్ర వ్యాసంలోని కుమారి కృష్ణకుమారి ఫోటోలు తీసినది శ్రీ పి. ప్రభాకర్.

తెరమీద-తెర వెనుక

వెళ్దామనే ఉద్దేశంతో మాత్రం అందంగా పెరిగింది ఈ అమ్మాయి కా అదృష్టం సింద్రెల్లా కథలా వచ్చింది.

ఈ కథ చెప్పుతూన్నప్పుడు నే నడిగాను కుమారి కృష్ణకుమారిని.

“అవేళ సరదు కథా వశాన సినిమాల్లో అడుగు పెట్టిన తర్వాత అంటే 1951 నుంచి 63 వరకు గడిచిన సంవత్సరాలలో చాలా సినిమాల్లో నటించిన తరువాత యివాళ నిశ్చింతయే గదా...” అని.

“లేదు నే నెప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటాను.... సినిమా రంగమన్నాక కాస్త జారుడు నేల కిందే జమ గనుక— నొప్పించక తానొవ్వక అనే పద్ధతిలో అందరితో ‘మంచి’గా మెలుగుతూ ఉంటాను” అన్నది. “భార్యా భర్తల్లో” అద్భుతంగా నటించి ఆ చిత్ర విజయానికి దోహదంచేసిన” కుమారి కృష్ణకుమారి.

సింద్రెలా కథలాంటి అసలు కథ

మద్రాసులో యిప్పుడు మరోపేరుతో వుంది గాని, అప్పుడు రాజకుమారి అనే ఓ థియేటర్ ఉండేది. ఆ రోజుల్లో ‘స్వప్నసుందరి’ సినిమా అక్కడ ఝూమ్మని ఆడుతూండేది. కృష్ణకుమారి అనే ‘సింద్రెల్లా’ సన్నంగా అందంగా తాజాపువ్వులా ఆ బయస్కోపు చూడడానికి వెళ్ళింది. సత్సంప్రదాయం, సంస్కారం కొలికిపూడే యీ అమ్మాయి కా థియేటర్లో నో మంచి ప్రొడ్యూసర్‌గారి అమ్మాయితో పరిచయమైంది. ఆయన తన కథకు అతికే సింద్రేలాకై వెతుకుతున్నాడు. అంచాత ఆ మర్నాడు కృష్ణకుమారి సినిమా నటి అయింది.

‘నవ్వితే నవరత్నాలు’ తర్వాత కృష్ణకుమారి ‘చిన్న కోడలు’ ‘చిన్నమ్మకథ’ ‘పల్లెపడుచు’ మొదలైన చిత్రాల్లో నటించగలిగింది.

మంచిపేరు తెచ్చిన మైలురాళ్లు

ఈ అమ్మాయికి మంచిపేరు ‘మరదలు పెళ్లి’తో వచ్చింది. క్రిష్ణకుమారిలో వున్న లక్షణాల్లో అప్పుడు నలుగుర్నీ ఆకర్షించినది ఆపిల్ల శరీర సౌష్ఠవం. తెలుగు చిత్రసీమ దక్షిణాది సంప్రదాయ మింతేనా? అన్నట్లు మొదట్నుంచి సన్నగా, పొడుగ్గా ఉన్న అమ్మాయిలకు అబ్బాయిల కు కూడా ఎక్కువ నోచుకోలేదు. ఒకరిద్దరున్నా, వారు సామాన్య సాధారణ ప్రొడ్యూసర్ డైరక్టర్లకు అందకుండానే ఉండి పోయారు. అంచేత కృష్ణకుమారికి ఏటా ఛాన్సులు వస్తూనే వున్నాయి. అందరూ మంచి చిత్రమన్న పిచ్చిపుల్లయ్య లోను, వెన్నరుగా విజయవంతమైన చిత్రం ‘అంతా మనవాళ్లేలోను’ కూడా కృష్ణకుమారి నటించింది. 1954లో ‘బంగారుపాప’లో నటించిన యీమెకు సిద్ధహస్తుడైన శ్రీ బి. ఎన్. తప్పిదు దొరికింది. అదో మైలురాయి. ఆలాగే దరిమిలాన అనేక సాంఘిక, పౌరాణిక జానపద చిత్రాలలో నటిస్తూ వచ్చిన కృష్ణకుమారికి ‘55వ సంవత్సరం మాత్రం గడ్డుగా గడిచింది. 56లో ‘ఇలవేలుపు’లో మళ్లీ మంచి ప్రశంసలనే పొందింది.

‘దేవాంతకుడు’ చిత్రం ప్రేక్షకులు మరచి పోలే దనుకుంటాను. అదో మలుపు.



కాల్‌షీట్లకు లేట్‌గా వెళ్లే నైజం ఈ స్టార్‌లో అస్సలు లేదు. ఈ ఎక్స్‌ప్రెషను ‘షేక్‌స్పియరియన్’ అవడానికి కారణం బహుశా ఒకే టైములోవున్న రెండు అపాయింట్‌మెంట్లై వుంటాయి.

తెరమీద-తెరవెనుక

సుకుమారి కృష్ణకుమారి

వినమ్రంగా సరళంగా, 'నమస్కారమండీ! అని ఆదరంగా అతిథులను ఆహ్వానించగల కృష్ణకుమారి సుప్రసిద్ధమైన మర్యాదలకు, న్యాయానికి పుట్టినిల్లు. మంచి సంప్రదాయాలకూ, వాత్సల్యానికి కట్టుబాట్లుగల కుటుంబంనించి వచ్చిన ఈ సుకుమారి నిజ జీవితంలో తెర జీవితానికి భిన్నమైన లావణ్యముంది. చదువుకున్న అమ్మాయిలలోను నాగరికత అబ్బిన తరుణాంగులలోనూ, కొత్త వాతావరణంలోను వెలుగుల మధ్యకి వచ్చినప్పుడూ అగుపించే బెరుకుతనం యీమెకుగల మంచిలక్షణాల్లో ఒకటి. ఐతే అన్నదమ్ములూ అక్కచెల్లెళ్ళూ, అయినవాళ్ళూ అందరూ గల కుటుంబంలో పుట్టి పెరిగిందేమో కృష్ణకుమారిలో కలుపుగోలుతనం, యితరులను నొప్పించకుండా మెలిగే వైఖరి స్పష్టంగా అగుపిస్తాయి.

ఇన్ని చిత్రాల్లో ఇన్ని రకాల మనుషుల మధ్య ఇన్ని సంవత్సరాలు నటిస్తున్నప్పుడు, ఇన్ని సందర్భాలు, ఇన్ని సంఘటనలూ యీ అమ్మాయి చవిచూసే వుండక పోవచ్చును. ఇన్ని పరిస్థితులలో యీ పిల్ల చెప్పుచేతలకు లొంగని పెద్దలకు లొంగి వుండవు కూడాను. ఐతే కృష్ణకుమారి సర్వసాధారణంగా 'ఛురు'న కోపం తెచ్చుకుని 'గిర్రు'న తిరిగి పోయి పేచీలు తెచ్చుకున్న సందర్భాలు అస్సలు లేవు. సహనం, సమన్వయ సూత్రం—ఈ రెండూ యీమె అలవాటు చేసుకున్న సుగుణాలు.

'కృషి'కి మరోపేరు 'కళ'

ఒక సినిమాలో తాను నటించే పాత్రను 'ఎలా ఒప్పించాలి?' అనే ప్రయత్నం ఎలా జరుగుతోంది' అడిగాను నేను.

"బహుశా అది అంతర్గతంగా జరుగుతుంది అనుకుంటాను. కథ విన్నప్పుడు స్క్రిప్టు తెల్సుకున్నప్పుడు యీ పాత్రను ఎలా చేస్తేనేమో అనే ఆలోచన ప్రారంభమవుతుంది నిజజీవితంలో



"దేవుడిమీద భక్తి మనిషిని అన్నివేళలా కాపాడే శక్తి"

అటువంటి తత్వం అనుభవం కాక పోవచ్చునుగాని ఎక్కడైనా చూడటం, చదవడంగా అటువంటి పడొచ్చు" అంటుంటారు. దాన్ని ఆధారంగా "చేసుకున్నాక తతిమ్మాది దర్శకుల రచయితల సాయంతోనే జరిగిపోతుంది"

సాధారణంగా మేకప్ లో కి వెళ్ళిం తర్వాత కృష్ణకుమారి తక్కువా, ధరిస్తున్న "పాత్ర వైఖరి" యెక్కువా, మనసులో మెదులుతాయి అనుకుంటాను" అన్నది కృష్ణకుమారి.

నిజంగా యీ పద్ధతి మంచిదేనని పెద్దలంటారు. తనను తాను మరిచిపోకుండా పాత్రలో లీనమవడంవేరు; తనను తాను మరిచిపోవడంవేరు. మొదటి పద్ధతివల్ల "అతి"కి పోగల భయం లేకుండా పాత్ర 'కతి'కినట్లు నటించగల అవకాశాల ఎక్కువగా వుంటాయి కూడా.

మంచిమనసుకు మంచికాలం

ఓ పిడది కో పిడాది ఈ అమ్మాయిమీద నిర్మాతలకు భరోసా ఏర్పడ్డది ప్రేక్షకులకు ఎర్రగా సన్నగా నాజూగ్గా పారిపోయే వేనా లావెక్కి పోకుండా అగుపిస్తున్న ఈ గ్లామర్‌పైన మోజూ ఈమె సిన్సియర్ నటనమీద అభిమానమూ కూడా పెరుగుతూ వచ్చాయి. ఇటీవల నిర్మాతల భరోసా బాగా పెరిగి వాళ్ళ చిత్రాల్లో రకరకాల పాత్రలకు 'బుక్' చేసుకోడం జరిగింది. విమర్శకుల సదభిప్రాయం కూడా ప్రేక్షకుల ఇష్టాన్ని గుర్తించడంతో ప్రస్తుతం కృష్ణకుమారి నటనకు 'పరిణతి' రావల్సివున్నది. ఈ 'సంవత్సరం ఈమె అగ్రస్థాయికి బంగారం సోపానాలు కడుతున్నది. మంచి భవిష్యత్తుకు చక్కని అవకాశాల బాటలు వేర్పరుస్తున్నది. అనుభవం పాఠాలు అధ్యయనం సూత్రాలూ పై ఏటికి కృష్ణకుమారిని తారాపథాన మరో మండలంపైకి తీసుకొని వెళ్తాయి.

(సశేషం)



'అహా! అక్కయ్యా! నీ ఆట నైన్‌త్ వండర్' అంటాడు తంబుడు. "తంబ్రా! కాన్‌సెంట్రేషన్ పోతూంది" అంటుంది వాళ్ళక్కయ్య. ఈమెకు క్యారంస్ అంటే ఇష్టం. పేకాట రాదని అంటాడు.

కలు బట్టి ఆ ఐదుగురు 'నార్త్ ఇండియన్స్' (North Indians) వారిలా ఉన్నారని—చెప్పారు.

కనుక బొంబాయిలో ఉన్న హోటళ్ళు, వసతి గృహాలూ తిరిగి—'తేదీలలో' బస చేసిన వాళ్ల వివరాలను తనిఖీ చెయ్య నారంభించాము. 'ఏస్టోరియా' హోటలు తనిఖీ చేస్తుండగా ఒకచోట అనుమానం వచ్చింది—ఏప్రియల్ నెలలో—ఆంఖ్ లాల్, హర్నారాయణ్, శర్మ—అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీనుంచి వచ్చి బస చేసినట్లుంది. వచ్చినవారు ఏప్రియల్ 20 న యీ సంఘటన జరిగిన నాటి నుంచే మళ్లీ హోటలుకు రానట్లు కూడా తెలిసింది. ఆ ముగ్గురూ వయస్సులో ఉన్నవారేననీ, ఢిల్లీనుంచి "వ్యాపార విషయం" మీద బొంబాయి వచ్చినట్లు, కలవారిలాగా ఉన్నట్లూ కూడా తెలిసింది.

వాళ్లే మాకు కావలసినవాళ్లని నిశ్చయించుకుని, ఢిల్లీ పోలీసు—శాఖకి యీ వివరాలు తెలియజేస్తూ, సహాయం కోరాము. వాళ్ల "వ్యాపార విషయం" బైటపడింది. మూడు సంవత్సరాల క్రితం ఢిల్లీలో, లాయడ్స్ బ్యాంకు నుంచి జట్కా బండిమీద తీసుకెళుతున్న 1,35,000 రూపాయలు ఈ విధంగానే మాయమయ్యాయనీ, 'ఈ' ముగ్గుర్ని అరెస్టు చేసినా, సరియైన ఆధారాలు లేక, కేసు నిలవలేదనీ వార్తలు వచ్చాయి. ఆ ముగ్గురే యీ ముగ్గురని నిశ్చయం అయింది. ఇక మిగిలిన యిద్దరూ దొరక్కపోరనిపించింది.

ఈ కేసు బొంబాయినుంచి ఢిల్లీకి గంతు వేసింది. అక్కడ యింకా చాలా విషయాలు తెలిశాయి. ఆంఖ్ లాల్‌కి అప్పనంగా బోలెడు డబ్బు వచ్చిందనీ, ఏం చెయ్యాలో తోచక—ఓ సినిమా హాలు కట్టే ప్రయత్నంలో ఉన్నాడనీ, ఈలోగా కాలక్షేపం కోసం ఓ కొత్త అమెరికన్ ప్లిమత్ కారు కొన్నట్లు కూడా తెలిసింది. హర్నారాయణ్ ఒక మిఠాయికొట్టు సొంతదారనీ, దూబరా మనిషనీ, కలిసొచ్చిన బోలెడు డబ్బుతో పెళ్లి చేసుకోబోతున్నాడనీ, మూడో వ్యక్తి శర్మ (తన వాటాతో) ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లో పార్ట్‌నర్ అయ్యాడనీ తెలుసుకున్నాము.

గమ్మున ముగ్గుర్నీ అరెస్టు చెయ్యొచ్చు గానీ, వాళ్లు దాచిన 'ఆ' ధనం ఆచూకీ, మిగతా విషయాలూ, వివరంగా తెలుసుకుని మరీ రంగంలో దూకడం మంచిదని ఆగాము. ఈలోగా వాళ్ల ముగ్గురినీ వెంబడిస్తూ విషయాలు సేకరించవలసిందిగా ముగ్గురు డిటెక్టివ్‌లను నియోగించి, ఇతరత్రా మరికొన్ని విషయాలు రాబట్టాము.

మే 8 వ తేదీన ఆంఖ్ లాల్, హర్నారాయణ్ తమ తమ సొంత కార్లలో ఢిల్లీ నుంచి బయల్దేరారని తెలిసింది. ఇహ ఆపిస్తే మొదటికే మోసం అని యమునా నదిమీదున్న— బ్రిడ్జి దగ్గర కాపలా కాశాము, 'అవుట్ పోస్ట్' దగ్గర పోలీసులు ఆంఖ్ లాల్—కారును పట్టుకున్నారు. తీరా చూస్తే కారులో అతను లేడు. లోపల ఉన్న వాళ్లు హర్నారాయణ్ బంధువులనీ, అతని పెళ్లికి వెళ్లుతున్నట్లు తెలిసింది. ఆంఖ్ లాల్ రానున్న ఆపదను పసిగట్టి కొంచెం అవింటా కారు దిగి, టాక్సీలో తప్పించుకు పారిపోయుంటాడని అనుకున్నాము.

నెత్తురు చిమ్మిన రోడ్డు

22 వ పేజీ తరువాయి

'ఫ్లయింగ్ స్క్వాడ్'వాళ్ళు చివరికి అతన్ని పట్టుకున్నారు.

* * *

హర్నారాయణ్ తప్పించుకున్నా—ఢిల్లీకి డెబ్బై మైళ్ల దూరంలో ఉన్న పోగ్వాద్ అనే ఊళ్లో అతని పెళ్లి జరగబోతోందని తెలియడంవల్ల కొందరు డిటెక్టివులు ఆ "పిలవని పేరంటా"నికి వెళ్లారు.

వాళ్లు వెళ్లేసరికి హర్నారాయణ్ పెళ్లి పీటలమీదున్నాడు. పెళ్లి నిశ్చింతగానే జరిగింది. పెళ్లికొడుకు కీడును గుర్తించి భయపడ్డాడు. కాని వాళ్లు ఆ రాత్రి అతన్నిఏమీ చేయలేదు. వాళ్లు కూడా ఆ నాటి పెళ్లివిందులో పాల్గొని, హర్నారాయణ్ ఎటూ పారిపోకుండా కాపలా కాశారు. ఏ పెళ్లికోసమైతే ఈ దోపిడి చేశాడో— ఆ పెళ్లి ఆనందం— పాపం! హర్నారాయణ్‌కు పన్నెండు గంటల భాగ్యమే అయింది.

"ఏరా! హోటల్ భోజనం పడటంలేదనేగా పెళ్ళి చేసుకొని వచ్చావ్! మళ్లీ హోటల్లోనే తింటున్నావేం ?"

"పెళ్ళికాని క్రితం అలా అనుకున్నా. ఇప్పుడు హోటలే నయమనిపించింది."

కె. రంగారావు

ఆంఖ్ లాల్, హర్నారాయణ్ ఢిల్లీనుంచి బొంబాయి బదిలీ అయ్యారు. ఆ నాడు యీ సంఘటన చూసిన జనం వీళ్ళిద్దర్నీ గుర్తుపట్టారు. మరో కొన్నాళ్ళు వాళ్ళని ప్రశ్నలు వెయ్యగా వెయ్యగా రానురానూ సహనాన్నీ, బింకాన్నీ కోల్పోయి బెంబేలపడడంవల్ల మరికొన్ని విషయాలు వాళ్ళ నోటినుండే రాబట్టాము.

బొంబాయికి ఎనిమిదివందల మైళ్ళ దూరంలో ఉన్న మధ్య (Madhya) అనే ఊళ్ళో ఉన్న ఆంఖ్ లాల్ యిల్లు సోదాచేశాము. ఇంట్లో అతని భార్యఉంది. మూడు రివాల్వర్లు, 6,47,400 రూపాయలు దొరికాయి. ఢిల్లీలో అతని 'వాసం'లో పాతేసిన 4000 రూపాయలు కూడా దొరికాయి. కానీ, దొరకవలసిన డబ్బు యింకా చాలా ఉంది. మాకు 'బాగా తెలిసిన' రోబీదాస్ అనే క్రిస్టియన్— ఆనాడు వాళ్ళ కారు డ్రైవ్ చేసినట్లు ఆచూకీ తెలిసింది. అతన్ని పట్టుకోడానికి మీరట్ వెళ్ళాము. అతను మీరట్‌నుంచి పారిపోయాడు. ఇద్దరు డిటెక్టివులు అతన్ని వెంబడిస్తూ— మీరట్ నుంచి డేరాడూన్, అట్నుంచి (హిమాలయ దగ్గర) ముస్సోరి హిల్‌స్టేషన్‌కు వెళ్ళారు. రోబీదాస్ స్నేహితులమనీ, పక్కఊళ్ళో ఉంటున్నామనీ అతనికోసం వచ్చామనీ కనబడ్డ గైడ్ (Guide) కి చెప్పి, రోబీదాస్ అనవాళ్లు చెబుతూ అతన్ని గురించి ఆరాతియ్యడం ప్రారంభించారు. ఒక 'గైడ్' ఆ ఆనవాలు గల మనిషి హిమాలయన్ క్లబ్‌లో ఉంటున్నట్లు చెప్పాడు. సరాసరి అతను లేని సమయానికి హిమాలయన్ క్లబ్‌కి వెళ్ళి అతని వస్తువులు తనిఖీ చేసేసరికి—(అవే నోట్లు) 9000 రూపాయలు దొరికాయి. బ్యాంకుముద్రలూ అవీ ఉన్నాయి. ఆ డబ్బు స్వాధీన పరచుకుని, అప్పుడే వస్తున్న రోబీదాస్‌తో సహా మీరట్ వచ్చారు. ఐదుగురిలో ముగ్గురు చిక్కారు. ఇక మిగిలిన యిద్దరు చిక్కడం ఏమంత కష్టమయిన పని కాదు.

శర్మ, తన 'సోదరు'లకు పట్టిన గతి తెలుసుకుని, గమ్మున పరారయిపోయి— ఎనిమిది నెలలు తిరిగేసరికి ఓ నాడు తక్కున బెరిల్లి స్టేషనులో పోలీసులను కలుసుకుని— సోదర బృందాన్ని చేరాడు.

మిగిలిన అతని పేరు బంకేలాల్ అని తెలిసింది. పోలీసుల అన్వేషణ డేరాడూన్ ప్రాంతాల్లో ప్రారంభమయ్యేసరికి అతను పారిపోయి, ఇండియా మధ్య భాగంలోఉన్న దట్టమైన అరణ్యాలు పట్టిపోయినట్లు తెలిసింది. ఆనక అతన్ని గురించిన వార్తలేవీ రాలేదు. అతనింకా బ్రతికే ఉన్నట్లూ ఆ అడవుల్లో నివాస మేర్పరుచుకున్న ప్రఖ్యాత బందిపోటు ముఠాకి నాయకుడైనట్లు ఆచూకీ తెలిసింది. ఆ గ్యాంగుకి పూర్వం— సింగ్అనే అతను నాయకుడుగా ఉండేవాడు. "ఇండియా రాబిన్ హుడ్"అని పేరు సంపాదించుకుని, కొన్నాళ్ళ క్రితం జరిగిన పోలీసు—కాల్పులలో ప్రాణాలు పోగొట్టుకున్నాడు!

అప్పటికిపోయిన డబ్బులో మాకు—7,44,000 రూపాయలు, రెండు కార్లూ, నగలూ—వగైరా చిక్కాయి. బంకేలాల్, అతని వాటా చిక్కలేదు.

* * *

ఓ మంచి ముహూర్తం చూసుకుని— ఆంఖ్ లాల్ తనకి దోపిడితో సంబంధంలేదనీ, తనకీ, శర్మకీ, మంచి బలమైన సాక్ష్యముందనీ, బొంబాయికి వెయ్యిమైళ్ళ దూరంలోఉన్న అలహాబాదు కోర్టుకి ఆ నాడు హాజరైనట్లు ఋజువు చెయ్యగలననీ వాదించడం ఆరంభించాడు.

ఈ విషయాన్ని తేల్చుకోడానికి ఒక డిటెక్టివ్ అలహాబాదు వెళ్ళాడు. ఏప్రియల్ 20 న ప్రమాణపూర్వకంగా న్యాయాధికారి యెదుట చేసిన సంతకాలలో, వీళ్ళ సంతకాలుకూడా ఉన్నాయనీ, కానీ— ఆ సంతకాల క్రింద—జడ్జి చేవ్రాలు లేదనీ, కనుక— మోసంచేసి—ఆ రిజిస్టరులో వీళ్ళ పేర్లు ఎక్కించి ఉండవచ్చుననీ తేల్చి చెప్పాడు.

కేసు విచారణ కొచ్చేలోగా అజీర్తి జబ్బుతో రోబీదాస్ జైల్లోనే చనిపోయాడు.

విచారణ సెప్టెంబరు 1952 న ప్రారంభమై నలభై రెండు రోజుల్లో తేలిపోయింది. ఆంఖ్ లాల్, హర్నారాయణ్, శర్మలమీద కేసు ఋజువయింది. యావజ్జీవ కారాగార శిక్షపడింది.

కానీ— నాటికీ, నేటికీ బంకేలాల్ మాత్రం పట్టుబడనేలేదు. కాని, చిక్కితే దక్కే ఫలితం మాత్రం అతను తెలుసుకోలేక పోడు. ★

ప్రాప్తం

20—పేజీ తరువాయి

"నీ మొహం—మాటలు, చెవిటి మాలోకం" అన్నాడు మామయ్య.

"ఏమిటే గొడవ ?" అని గౌరిని అడిగింది గౌరి తల్లి, గౌరి మాట్లాడలేదు.

"గౌరిని వాడికిచ్చి పెళ్లిచెయ్యమంటున్నాడు" అని చెవిలో అరిచాడు మామయ్య.

"ఇన్నాళ్లకయినా బుద్ధి పుట్టిందా నాయనా! ఎప్పటికైనా నీ నోటివెంట ఆ మాట వస్తుందా అనే చూస్తున్నాను. మీ చిన్నప్పుడు మీ అమ్మ, నేను అదే అనుకొనేవాళ్లం. గౌరి—పెళ్లిమాట నేను ఎప్పుడెత్తినా, మీ మామయ్య విరుచుకుపడిపోతారు" అన్నది గౌరి తల్లి.

"తమరి ఉద్దేశం అదే అన్నమాట. ఇక దయ చెయ్యి; చెవిటి మాలోకం" అన్నాడు మామయ్య.

"బావకి కట్నంకూడా ఇవ్వనక్కరలేదు" అన్నది గౌరి మళ్లా.

"వాడి గురించి నువ్వేమీ వకాల్తా పుచ్చుకో నవసరంలేదు. మీ అందరికీ అంత ఇష్టంగా ఉంటే, అలాగే కానివ్వండి. కాని, శంకరం! ఒక్క షరతు ఉద్యోగం చేస్తావో, వ్యాపారం చేస్తావో; నువ్వు స్వతంత్రంగా ఆర్జించడం మొదలెట్టాలి. నీకు ఒక సంవత్సరం గడువు ఇచ్చాను. ఈ లోగా నువ్వు కుటుంబాన్ని పోషించుకోగలవని నాకు ఋజువు చెయ్యాలి. అలాగైతేనే, నీకు గౌరినిచ్చి పెళ్లి చేయటం. ఇప్పట్లాగే మాత్రం నా కంఠంలో ప్రాణం ఉండగా, గౌరిని నీకు ఇవ్వడం కల్ల" అన్నాడు మామయ్య.

"అలాగ అన్నావ్ భేషైన మాట. సంవత్సరం వరకూ ఎందుకు, ఈలోగానే నా శక్తి సామర్థ్యాలు నీకు ఋజువు చేస్తాను. అప్పటివరకు మళ్లీ మీ ఇంట్లో కాలుపెట్టను" అని ప్రతిజ్ఞ చేశాడు శంకరం. వెంటనే వాళ్ల ఊరు వెళ్లిపోవడానికి సిద్ధపడ్డాడు.

2

ఇక ఏదో ఉద్యోగం చెయ్యక తప్పదు అనుకున్నాడు శంకరం రైలులో కూర్చుని. ఉద్యోగం చెయ్యడం అంటే, తనకు మొదటినుండీ అయిష్టమే. పోనీ ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడిలేదు. ఇంతకూ తను ఎన్నాళ్లు ఉద్యోగం చెయ్యాలి ? మామయ్య కళ్లు మూసేవరకే. ఆ తర్వాత తన ఇష్టం. కొద్దికాలం ఏ కష్టం అయినా భరించాలి గౌరి కావాలంటే — నిజం చెప్పాలంటే మామయ్య ఆస్తితోసహా — ఇంకొక గత్యంతరం లేదు. కాని మామయ్య సంగతి చూస్తే ఇంత వేగం కళ్లు మూసే అవకాశం ఏ మాత్రం ఉన్నట్టు కనబడడం లేదు అనుకొన్నాడు శంకరం విషాదంగా నవ్వుకుంటూ.

తన ఆలోచనలతో రైలు—గమనాన్ని శంకరం గమనించలేదు. అప్పటి కప్పుడే విజయవాడ స్టేషను వచ్చింది. దిగేవారంతా దిగిపోయారు; ఎక్కేవారు ఎక్కుతున్నారు.

అచ్చంగా తన సూటుకేసువంటిదే చేతితో పట్టుకొని, తను కూర్చున్న పెట్టెలోకే ఒక వ్యక్తి ప్రవేశించాడు. అంతేకాదు; తను కూర్చున్న చోటుకే

ఆ వ్యక్తి వచ్చాడు. ఈ సంఘటనతోటే శంకరం ఆలోచనలకు అంతరాయం కలిగింది.

"మీ పక్కసీటు ఖాళీగా ఉందనుకుంటాను" అన్నాడు వ్యక్తి.

"ఖాళీగానే ఉన్నట్టుంది" అన్నాడు శంకరం, ఆ సూటుకేసువైపు చూస్తూ.

బల్ల క్రింద తన సూటుకేసు ప్రక్కనే, వ్యక్తి ఆ సూటుకేసు పెట్టి శంకరం ప్రక్కనే కూర్చున్నాడు. రెండు సూటుకేసులు అచ్చంగా ఒక్కలా ఉన్నై. ఇవి ఏ కంపెనీలోనో తోబుట్టువులు. ఇప్పుడిక్కడ అనుకోకుండా కలుగుతున్నై. ఇలాగే మనుష్యులు కూడా అనుకొన్నాడు శంకరం.

తన సూటుకేసువంటిదే ఇంకొకటి అదే బల్ల క్రింద ఉన్నట్టు తెలుసుకోవడానికి వ్యక్తికి అవకాశం లేకపోయింది.

"నేను వచ్చేసరికి మీతో మీరే ఏదో నవ్వుకొంటున్నారు" అన్నాడు వ్యక్తి.

"ఆఁ— అవును ఏదో జ్ఞాపకంవచ్చింది" అన్నాడు శంకరం.

"మీ రెంతవరకూ వెళ్తారు ?" అని అడిగాడు వ్యక్తి.

"ఏలూరు."

"ఏలూరు మీ స్వస్థలం అనుకొంటాను."

"అవును; అక్కడ మా ఇల్లు ఉన్నది" అన్నాడు శంకరం.

"ఏ పేటలో ?"

"—పేటలో."

"మా అత్తవారుకూడా ఏలూరే లెండి. అందుకని అడిగాను" అన్నాడు వ్యక్తి.

"అంటే మీ రిప్పుడు ఏలూరు వస్తున్నారా ?"

"లేదు లెండి. మరికాస్త దూరం పోవాలి."

శంకరంతో మాట్లాడుతున్నంతసేపూ వ్యక్తి కళ్ళుమాత్రం స్టేషనంతా పరికించి చూస్తున్నై. సంభాషణ ముగిశాక, ఆ పరిశీలన ఎక్కువ అయింది.

మొదటి ఘంట కొట్టారు. రెండవ ఘంటకూడా కొట్టేశారు. లౌడు స్పీకర్లు వీడ్కోలు సందేశాన్ని అందజేస్తున్నై. ఇంతలో ఆ చివరనున్న తలుపు తెరచుకొని ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు, ఇద్దరు జవాన్లు ఖంగారుగా ఆ పెట్టెలో వాళ్లని చూడగానే, వ్యక్తి హఠాత్తుగా లేచి, "అన్నట్టు మరిచిపోయానే" అంటూ చివాలున బెంచిక్రిందనున్న సూటుకేసు తీసుకొని ఈ చివరి ద్వారంగుండ నడుస్తున్న రైలులోంచి దిగివెళ్లిపోయాడు.

అతడి ప్రవర్తన శంకరానికి ఆశ్చర్యం కలిగించింది ఈ ప్రపంచంలో అనేక రకాల మనుష్యులు ఉంటారనుకొన్నాడు. తిరిగి తన పాత ఆలోచనలో పడ్డాడు. మామయ్య ఉన్నాడంటే అతడిది ఒక రకం. పిల్లికి బిచ్చం పెట్టడు. డబ్బుకోసం ఏ పని చెయ్యడానికైనా సిద్ధమే; మహా గడసరి. అటువంటివాడికి గౌరి వంటి అమాయకురాలు కుమార్తె కావడం ఆశ్చర్యం. తననే పెళ్లాడుతానని గౌరి తండ్రికి ఎంత సున్నితంగా చెప్పింది ! సాధ్యమైనంత త్వరలో గౌరిని పొందాలి. రైలు దిగిన ఉత్తరక్షణంనుండే తన కిక ఉద్యోగ ప్రయత్నమే అనుకొన్నాడు శంకరం.

పవరుపేట స్టేషను రాగానే పోర్టరుచేత పెట్టె దింపించుకొని, రిక్షాలో వేయించుకొని ఇంటికి వెళ్లిపోయాడు.

రైలులో తన సూటుకేసు, వ్యక్తి సూటుకేసూ మారిపోయాయని ఇంటివద్ద చూసుకొన్నాడు శంకరం. తన పెట్టెకు తాళం వెయ్యడం ఎన్నడూ అలవాటు లేదు. ఈ సూటుకేసుకు నిగనిగ లాడుతూ తాళం—కప్ప కనిపిస్తున్నది. ఏమి చెయ్యాలో శంకరానికి తెలియలేదు. పోలీసు స్టేషనుకు అప్పగించాలా ? పేపరులో ప్రకటన వేయించాలా ? అంతకంటే వ్యక్తి పేరూ, చిరునామా దొరికితే ఒక్క కార్డుముక్క వ్రాసి పడేస్తే, గొడవ ఉండదు అనుకొన్నాడు శంకరం. ఈ పెట్టెలో ఆ వివరాలు లభించవచ్చును. పెట్టె మూత తెరిచి చూడాలన్న నిశ్చయానికి వచ్చాడు శంకరం. వీలైనంతవరకూ పెట్టె పాడైపోకుండా వెనకనించి విప్పి, మూత తెరిచాడు.

మీదనే ఉన్న తువ్వాలు పక్కైరా ఏవో రెండు మూడు బట్టలు పైకి తీశాడు శంకరం. వెంటనే అతడి కళ్లు జిగ్గుమన్నై. పెట్టెలో వంద నోట్లు ఒక కట్ట చొప్పున కొత్త, నూరు—రూపాయల నోట్లు మూడు కట్టలు ఉన్నై.

ముప్ఫైవేలు; ముప్ఫైవేల రూపాయలు అనాయాసంగా, అనుకోకుండా తన చేతిలో పడినై. ఈ సొమ్ము కేవలం దైవికంగా తన వద్దకు ఎందుకు చేరినట్టు ? ఏదో కారణం ఉంటుంది. శంకరం ఆలోచించాడు. తక్కున మెరుపులాంటి ఆలోచన కలిగింది.


ఈ సొమ్ము ఈ పళంగా మామయ్యకు చూపించి, ఇదిగో ముప్ఫైవేల రూపాయలు, ముప్ఫై నిముషాలలో ఆర్జించాను; ఇక గౌరినిచ్చి పెళ్లిచెయ్యమనవచ్చును. మామయ్య మరి కాదనలేడు. వచ్చినట్టు తన పెళ్లికి ఒప్పుకోవలసిందే. పెళ్లి అయ్యాక ఈ సొమ్ము ఏం చెయ్యడమో అప్పుడు గౌరితో ఆలోచించవచ్చును. అంతవరకు ఈ సొమ్ము తనవద్దనే ఉండాలి.

తన ఆచూకీ కనుక్కొని వెతుక్కుంటూ ఈలోగా ఆ వ్యక్తి వస్తాడేమో అని భయం పట్టుకుంది శంకరానికి. ముందు ఈ సూటుకేసు ఇంట్లో కనపడనివ్వకూడదు అనుకున్నాడు. మూడు నోట్ల కట్టలు పైకి తీశాడు. ఎంత బరువుగా, ఎంత అందంగా ఉన్నై. ఇంతసొమ్ము ఇదివరకు ఎన్నడూ తను చేతితో పట్టుకోలేదు. నోట్లు పరుపుక్రింద దాచాడు. పెట్టెలో ఇంకేమైనా ఉన్నాయేమో అని అడుగువరకు చూశాడు. చెప్పుకోతగ్గవేమీ లేవు. వ్యక్తి పేరూ, ఎడ్రసు అసలు లేవేలేవు. తువ్వాలుతో సహా అన్నీ తిరిగి సూటుకేసులో పెట్టి మూత బిగించి తీసుకువెళ్లి, నూతిలో పారేశాడు. ఇక స్నానం, భోజనం చేసి కాస్సేపు విశ్రాంతి తీసుకోవడం, సాయంత్రం అలా బజారుకు పోయి ఒక హేండ్‌బ్యాగ్, గౌరికి పువ్వులు కొనడం, మళ్లీ ఈ రాత్రే మామయ్య ఇంటికి ప్రయాణం — ఇది తర్వాత కార్యక్రమం అని నిర్ణయించుకొన్నాడు శంకరం.

రాత్రి—ప్రయాణంలో ఒక సదుపాయం ఉన్నది. ప్యాసింజరు ట్రెయినులో కనీసం మూడు నాలుగు బోగీలలో దీపాలుండవు. చీకట్లో మీది బెర్తుమీద హేండ్‌బ్యాగు తలక్రింద పెట్టుకొని పడుకొన్నాడా, తనూ ఆ వ్యక్తీ ఇక తారసపడతామనే భయం ఉండదు.

3

శంకరం — పీడ మనకు వదిలినట్లే అనుకున్నాడు మామయ్య వాకిట్లో కూర్చుని. వీడు స్వశక్తితో భార్యా బిడ్డల్ని పోషించగలనని రుజువు చెయ్యడం సంవత్సరంలో కాదు, పది సంవత్సరాలలోనైనా జరగదు. గౌరిని శంకరానికి ఇవ్వడం తనకు సుతరాం ఇష్టంలేదు. ఉన్న ఒక్క పిల్లను లేనివాడికి యిచ్చి పెళ్లి చెయ్యవలసినంత ఖర్మం



"...పైగా ఒక్కదమ్మిడీ పన్ను కట్టడు:..."

వీడెచ్చింది ? కాని గౌరి, దాని తల్లి కూడా ఈ శంకరం అంటే ఇష్టంగా ఉన్నారు. తను పెట్టిన షరతుతో పిల్లిద్దరి నోళ్లల్లో మూత పడినట్టే. ఈ దెబ్బతో శంకరం తిరిగి ఈ ఇంట్లో కాలు పెట్టడం ఉండదు. అని అనుకుంటున్న మామయ్యకు చేతిలో హాండ్‌బ్యాగుతో సహా శంకరం ప్రత్యక్షం అయ్యాడు. మామయ్య గతుక్కుమన్నాడు.

"అదెవరు ? శంకరం ! నిన్న పెళ్లి ఇవ్వాళే తిరిగి వచ్చావేమిటి ? ఏవిధంగానైనా ఆర్జన ప్రారంభించేవరకూ మళ్లీ ఈ గుమ్మం తొక్కనన్నావే" అని హేళనగా పలకరించాడు మామయ్య.

"ఆ మాట అన్నవాణ్ణే మళ్లీ వచ్చానంటే దాని అర్థం గ్రహించుకో" అంటూ, ఆగకుండా శంకరం లోనికి వెళ్లిపోయాడు.

లోనికి చూచాడు మామయ్య. శంకరం తిన్నగా ఇనప్పెట్టె ఉన్న గదిలోకి వెళ్తున్నాడు. అతడి ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. తనకు జవాబు చెప్పు నిలవకుండా సరాసరి ఇనప్పెట్టె ఉన్న గదిలోకి శంకరం వెళ్లడానికి కారణం ఏమిటి ? తన హాండ్‌బ్యాగు దాచడానికా ? ఎప్పుడు వచ్చినా తన సూటుకేసు చావిట్లో పారేసేవాడు. ఇప్పుడు భద్రంగా చేతి—సంచి దాచడానికి కారణం ఏమిటి ? దాని సంగతేమిటో తెలుసుకోవాలన్న అభిలాషతో మామయ్య వెళ్లి తలుపు చాటునుండి చూడడం మొదలెట్టాడు.

శంకరం గదిలోకి వెళ్లి తన హాండ్‌బ్యాగు తెరిచి గౌరికోసం తెచ్చిన పువ్వుల పొట్లం పైకి తీశాడు. నోట్ల కట్టలు భద్రంగా ఉన్నాయా లేవా అనే సందేహం కలిగింది. చేతిని తిరిగి సంచిలోనికి పోనిచ్చి చూచాడు. మూడు కట్టలు ఉన్నై. వాటిని పైకి తీసి ఒక్కసారి రెండు చేతులతో మనసారా పట్టుకున్నాడు. వాటి నిగారింపు కళ్లారా చూచి ఆనందించాడు. తిరిగి వాటిని యథాస్థానంలో జాగ్రత్తపరచి పువ్వులు పట్టుకొని గౌరి కోసం వెళ్లాడు.

అయ్య బాబో! ఎంత సొమ్మో ! అనుకున్నాడు మామయ్య. వీడికి ఎక్కడనుంచి వచ్చింది చెప్మా ? దొంగతనం చేశాడా అని మామయ్యకి అనుమానం కలిగింది. కాని వెంటనే దొంగతనం చేసిన డబ్బు మాత్రం కాదని నిశ్చయించుకొన్నాడు. తను శంకర్ని బాగా ఎరుగును. వాడికి కొన్ని దుర్గుణాలు ఉన్నమాట వాస్తవం. కాని అందులో దొంగతనం మాత్రం లేదు. పైగా దొంగతనం చెయ్యడానికి తెలివితేటలు ఉండాలి; అవి వీడికి శూన్యం. ఏవిధంగా ప్రాప్తించిన ధనమైనా ఇది వీడివద్ద ఉండడం ప్రమాదం, అనవసరమూను. పైగా వీ డిప్పుడు ఈ సొమ్ము చూపించి గౌరిని ఇచ్చి పెళ్లి చెయ్యమంటే ఏమిటి చెయ్యడం ? అది గాక, ఎన్నడ్డ సొమ్మంతా తన చేతిలోనే పడాలనే మనస్తత్వం మామయ్యది. మామయ్యకు మరి మనస్సు నిలవలేదు. ఎలాగైతే అలాగ అవుతుంది. అటునుంచి సరుక్కు రమ్మన్నారు పెద్దలు అనే నిశ్చయానికి వచ్చాడు మామయ్య. రెండు క్షణాలు పూర్తికాకుండా సంచిలోనుంచి మూడు నోట్ల కట్టలు తీసి తన ఇనప్పెట్టెలో పడేసి ఇనప్పెట్టె

ప్రాప్తం

తాళం వేసి, ఏమీ ఎరగనట్టు చావిట్లోకి వచ్చి కూర్చున్నాడు మామయ్య.

మామయ్య చావిట్లోకి వచ్చి కూర్చున్నాడో లేదో, లోపలనుండి శంకరం వచ్చాడు. వెనకనుండి సిగ్గుపడుతూ గౌరి కూడా వచ్చింది.

"ఏంరా శంకరం! ఏమిటి కథ ?" అన్నాడు మామయ్య.

"మా పెళ్లి మాట ఏమిటి ?" అన్నాడు శంకరం.

"నిన్న అంత ఘర్షణ జరిగాక మళ్లీ మొదటికి వచ్చావా" అన్నాడు మామయ్య.

"ఆ మాట నాకు తెలుసును. ఈ క్షణంలో గౌరిని నా స్వశక్తితో పోషించుకోగలనని రుజువు చేస్తా ననుకో. మా పెళ్లి ఎప్పుడు చేస్తావ్ ?" అని శంకరం అడిగాడు.

"నీ ఇష్టం వచ్చినప్పుడు" అన్నాడు మామయ్య.

"ఆడిన మాట తప్పకు" అంటూ శంకరం వెళ్లి హాండ్‌బ్యాగు తీసుకొచ్చాడు. "ఇదిగో చూడు" అని బ్యాగులో చెయ్యి పెట్టాడు. పెట్టిన చెయ్యి

"మీ వయస్సెంత ?" అని అడిగాడు లాయరుగారు స్త్రీ సాక్షిని. ఆవిడ తటపటాయించింది.

"ప్రతినిముషం మీ వయస్సు అధికం అయిపోతోంది తెలుసా? త్వరగా చెప్పండి!" అని గదమాయించాడు లాయరుగారు.

కె. వి. ఎస్. (చీరాల)

పైకి తియ్యలేదు. మొహం మాత్రం వెలవెల బోయింది.

"ఏ—వీ, ఏవీ" అంటున్నాడు శంకరం.

"ఏమిటి" అన్నాడు మామయ్య.

"ముప్పైవేల రూపాయలు" అన్నాడు శంకరం.

"నీకేమైనా మతి పోయిందా ? సంచీలో చెయ్యి పెట్టి ముప్పైవేల రూపాయలు ఏవీ అంటా వేమిటి" అన్నాడు మామయ్య గట్టిగా.

"నేను తెచ్చాను."

"నీ కెక్కడివి ?"

"సంపాదించాను."

"దొంగతనం చేశావా ?"

"దొంగతనం చేసేటంత నీచుణ్ణికాను. నాకు దేవుడిచ్చాడు."

"అయితే ఆ దేవుడే మళ్లీ వాటిని మాయం చేసి ఉంటాడు."

"ఆపని నువ్వే చేశావని నా అనుమానం" అనేశాడు శంకరం.

"తెలివితక్కువగా మాట్లాడకు" అన్నాడు మామయ్య.

"ఇంకెవరు తీస్తారు ? నేను రాగానే చూసుకొన్నాను. మూడు కట్టలూ ఉన్నై. నేను తెచ్చిన పువ్వులు గౌరికి ఇచ్చి వచ్చేసరికి మరి లేవు. నువ్వు ఒక్కడివే ఇక్కడ ఉన్నావాయె" అన్నాడు శంకరం.

"అంటే నేను తీసినట్టే ? అసలు నీలాంటి దద్దమ్మ చేతి — సంచిలో ముప్పైవేల రూపాయలుంటాయని నేనెలాగ అనుకుంటాను ? ఇదో అభాండం నా నెత్తిని పడేస్తే భయపడి గౌరిని వెంటనే నీకిచ్చి పెళ్లిచేస్తా ననుకొన్నావా ? నీ అంతటి తెలివితక్కువవాణ్ణే కాను. అనవసర ప్రస్తావన కట్టిపెట్టు" అన్నాడు మామయ్య కోపంగా.

"ఛీ, ఏం బ్రతుకు" అనుకొన్నాడు శంకరం. ఒక క్షణంలో ఆశ, ఉత్తర క్షణంలో నిరాశ. ఏమి చెయ్యాలో తెలియలేదు. తల వేడెక్కిపోయింది. హాండ్‌బ్యాగు క్రింద పారేశాడు. "అలా కాస్సేపు తిరిగి వస్తా"నని గౌరితో చెప్పి చర చర మెట్లు దిగి వెళ్లిపోయాడు.

4

ఎక్కడికి వెళ్తున్నాడో, ఎందుకు వెళ్తున్నాడో తెలియలేదు శంకరానికి. మెదడు ఒకటే దిమ్మ అయిపోయింది. "సార్ సార్" అంటూ ఎవరో వెంట పడ్డట్టు తెలుసుకోవడంతో అతడు తిరిగి ఈ లోకంలోకి వచ్చాడు. ఎవరు పిలుస్తున్నదీ చూచాడు. "పేపర్ సార్" అంటూ ఒక కుర్రాడు చేతికి పేపరు అందించాడు. అప్రయత్నంగా జేబులో డబ్బులు తీసి వాడికిచ్చి పేపరు తీసుకున్నాడు. తను బజారులో ఉన్నట్టు తెలుసుకున్నాడు. ఎదురుగా కాఫీ — హోటలు కనిపించింది. దేహ, మానసిక పరిస్థితులు దుర్బలంగా ఉన్నై. ఒక కప్పు కాఫీ తాగాలనుకొన్నాడు.

కాఫీ త్రాగుతూ శంకరం పేపరువైపు చూచాడు. "భారీఎత్తున దొంగనోట్లు ముద్రిస్తున్నవారి అరెస్టు" అని పెద్ద అక్షరాలు కనిపించినై. "ఏమిటి" అనుకొని శ్రద్ధగా చదవసాగాడు: "నూరు రూపాయల నోట్లు దొంగతనంగా అచ్చువేయబడుతున్నట్టు సమాచారం తెలుసుకుని నిన్నటిదినం పోలీసు అధికార్లు ఫలానా ఊళ్లో దాడిచేశారు. అచ్చు అవుతున్నవి, చలామణికి సిద్ధంగా ఉన్నవీ — కొన్ని లక్షల విలువగల వంద—రూపాయల నోట్లు, వాటిని ముద్రిస్తున్న పరికరాలు దొరికాయి. అయితే ఇప్పటికే కొన్ని లక్షల విలువగల నోట్లు చలామణి అయిపోయినై. కాని, ఈ నోట్లు ఎవరు సరఫరా చేస్తున్నదీ, ఎవరు చలామణి చేస్తున్నదీ మొదలైన పూర్తి వివరాలు పోలీసులకు తెలిసిపోయినై. ఇంకా అనేకమంది (అందులో కొందరు ప్రముఖులు కూడా) త్వరలో అరెస్టు కాబోతున్నారు" అని ఉన్నది.

తనకు దొరికినవి దొంగనోట్లే; సందేహం లేదు అనుకొన్నాడు శంకరం. నిన్న రైలులో వ్యక్తి యొక్క ప్రవర్తన ఇప్పుడు తనకు బోధపడింది. ఎంత ప్రమాదం తప్పింది అనుకున్నాడు శంకరం. నిజంగా తను అదృష్టవంతుడే. సుమారు ఇరవై నాల్గు గంటలు దొంగనోట్లు తనవద్దనే ఉన్నై. ఎవరికి తెలిసినా, ఈపాటికి తను శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉండవలసింది. ఎందుకూ పనికిరాని

ఆ వెధవ నోట్లు పోయినందుకు సంతోషించకూడా ఇంతసేపు విచారించాడు కూడాను. ఎంత అవివేకం అనుకున్నాడు శంకరం. ఇంతకీ ఆ నోట్లు ఎలాగ మాయం అయినట్లు ? మామయ్య సంగతి తనకు పూర్తిగా తెలుసును. వాటిని అతడు కొట్టేశాడనే శంకరానికి నమ్మకం. కాని, అడిగితే తను తియ్యలేదని దబాయించాడు; తనను పరాభవించాడు కూడా. ఇప్పుడు అమాకి తెలిసి పోలీసులు పట్టుకుంటే మామయ్య—రోగం కుదురుతుంది అనుకొన్నాడు సంతోషంతో.

కాని, ఈ ఆలోచనతో శంకరం మనస్సు సమాధాన పడలేదు. ఇందులో కాస్త తన నేరం కూడా ఉన్నట్లు తోచింది. అవి దొంగనోట్లని మామయ్యని ఒకసారి హెచ్చరించడం న్యాయం. తన బాధ్యత తగ్గుతుంది. గౌరి తనని అపార్థం చేసుకోదు. ఆ తర్వాత మామయ్య ఖర్మం ఎలా ఉంటే అలా ఉంటుంది. కాఫీ త్రాగడం పూర్తిచేసి శంకరం తొందరగా ఇంటికి వెళ్లాడు.

మామయ్య యథాస్థానంలోనే కూర్చుని ఉన్నాడు. గౌరి కూడా అక్కడే ఉన్నది. శంకరం, మామయ్య పక్కనే కూర్చొని "నోట్లు నువ్వు తియ్యలేదన్న మాట నిజమేనా"అని అడిగాడు.

"అదిగో, మళ్లీ మొదలెట్టావ్ ? నీకు బుద్ధి ఉన్నదా లేదా ?" అని మామయ్య అడిగాడు తీవ్రంగా.

"తియ్యకపోతే బాధలేదులే. నీకు కారాగృహ ప్రాప్తి తప్పినట్లే. అవి దొంగనోట్లు" అన్నాడు శంకరం.

"ఏమిటీ" అన్నాడు మామయ్య అదిరిపడి.

"ఈ పత్రిక చదువు" అని శంకరం పెద్ద అక్షరాలు, మామయ్య కళ్లలో పెట్టాడు.

పత్రిక చదవడం పూర్తిచేసి మామయ్య "ఈ దొంగనోట్లు నీకెలాగ దొరికాయ్" అని అడిగాడు.

అవి తనకు ఎలాగ లభ్యమైనదీ, అవి దొంగ నోట్లే అని తను నిశ్చయించడానికి గల కారణాలు శంకరం వివరంగా చెప్పాడు.

మామయ్య రెండు నిముషాలు మౌనంగా కూర్చొని "శంకరం" అన్నాడు.

శంకరం పలికాడు.

"నువ్వు చాలా మంచివాడివి"అన్నాడు మామయ్య.

"నేనే ?"

"మహా బుద్ధిమంతుడివి."

"నిజమే ?"

"నువ్వు నా మేనల్లుడు కావడం—"

"— 'అల్లుడు కావడం' అను."

"పోనీ, అలాగే అనుకుందాం — నా అదృష్టం. నువ్వు ఖర్చు చేస్తావన్న భయంకొద్దీ నీ ముప్పైవేల రూపాయలు నా ఇనప్పెట్టెలో దాచాను. కాని ఆలోచిస్తే, నా భయం అనవసరం అని తేలింది. నీ సొమ్ము నీకు తక్షణం ఇచ్చేస్తాను. తీసుకో" అన్నాడు మామయ్య.

"అయ్యొ బాబో! ఆ దొంగనోట్లు మాత్రం నాకు మరి అవసరంలేదు" అన్నాడు శంకరం.

"అవి నువ్వు తెచ్చిన నోట్లని మరిచిపోకు. నీ సొమ్ము నీ వద్దనే ఉండడం న్యాయం" అన్నాడు మామయ్య.

"నీ కీ న్యాయాన్యాయ విచక్షణ ఆ నోట్లు అపహరించినప్పుడు ఏమైందని ? ఇప్పుడు పోలీసులు ఏ క్షణంలో వచ్చి పడతారో అన్నప్పుడు ఆ దొంగనోట్లు మళ్లీ నా చేతిలో పెట్టి నన్ను వాళ్లకి అప్పగిద్దామనా నీ ప్రయత్నం?" అన్నాడు శంకరం.

"నీ సొమ్ము నేను అపహరించలేదు. నావద్ద దాచానని చెప్తున్నాను. ఇప్పుడు తిరిగి నీ నోట్లు నిన్ను తీసుకోమంటున్నాను. వయస్సు మళ్లినవాడిని ఇన్నాళ్లూ మర్యాదగా బ్రతికాను. ఇప్పుడు నన్ను ఖయిదుచేస్తే ఎంత అమర్యాద ఎంత అవమానం! ఇంతకీ ఆ దొంగనోట్లు నావి కావాయె. నా తప్పులు క్షమించు. ఇవి చేతులు కావు" అని మామయ్య ప్రాధేయ పడ్డాడు.

"నువ్వు ఇంత బ్రతిమాలాలా మామయ్యా ! ఆ సొమ్ము నేనే తీసుకొంటాను. కాని, ముందు ఆ ఇనప్పెట్టె మీద చెయ్యివేసి ఏ షరతూ లేకుండా గౌరిని నాకు సాధ్యమైనంత త్వరలో వివాహం చేస్తానని ప్రమాణం చెయ్యి" అన్నాడు శంకరం.

"మహా ప్రభో, గౌరిని నీకే ఇచ్చి సాధ్యమైనంత త్వరలో వివాహం చేస్తాను. ఈ ఇనప్పెట్టెలో నీ దొంగనోట్లు మినహా ఉన్న ధనం సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఇక నీ సొమ్ము నువ్వు తీసుకో" అన్నాడు మామయ్య.

"ఒక్క నిముషం ఆగు. ఇప్పుడు పోలీసులు వస్తే, ఆ సొమ్ము నాకు ఎలా దఖలుపడిందీ చెప్తాను. నేను నిర్దోషిని అని చెప్తాను. వాళ్లు నా మాట నమ్మి, నన్ను విడిచిపెడ్తే గొడవలేదు. కాని నా ఖర్మం కొద్దీ నాకు శిక్షపడింది అనుకో. అప్పుడో" అని అడిగాడు శంకరం.

"ఏముంది ? నువ్వు జెయిలుకి వెళ్తావు, వస్తావు. కాని, అంతవరకు రాదని నా నమ్మకం" అన్నాడు మామయ్య.

"అంతవరకూ వస్తే ? జెయిలులో పడ్డవాడికి గౌరినిచ్చి పెళ్లిచేస్తావా ? నీకు అప్రతిష్ఠ కదూ ? నీ సంగతి నాకు బాగా తెలుసును. ఏదీ, ఇనప్పెట్టె మీద ఇంకొక్కసారి చెయ్యివెయ్యి. నేను ఖయిదుకు వెళ్లి ఎన్ని సంవత్సరాలకి తిరిగివచ్చినా అప్పటి వరకు గౌరిని నా కోసం అట్టేపెట్టి అప్పుడే నాకిచ్చి పెళ్లి చేస్తానని ఇంకొక్క ప్రమాణం చెయ్యి" అన్నాడు శంకరం.

"అదెలాగ అవుతుంది ?" అన్నాడు మామయ్య నిర్ఘాంతపోయి.

వీధి—తలుపు ఎవరో కొట్టిన శబ్దం అయింది.

"అదిగో, పోలీసులు వచ్చినట్లుంది" అన్నది గౌరి— ఇంతసేపు మౌనంగా ఉన్నది.

"వెంటనే ప్రమాణం చెయ్యి. లేకపోతే పోలీసులు వచ్చారు; నాళ్లూ,నువ్వూ తంటాలు పడండి. నాకేమీ సంబంధం లేదు" అన్నాడు శంకరం.

"నువ్వు పరమ దుర్మార్గుడివి. ఈనాటికి నీచేతికి దొరికావని నీ ఇష్టం వచ్చినట్లు నాచేత ప్రమాణాలు చేయిస్తున్నావ్. సరే, కానీ; భగవంతుడి నిర్ణయం తప్పించలేం" అంటూ మామయ్య రెండవ ప్రమాణం కూడా చేశాడు.

గౌరి—తల్లి లోపలికి వచ్చి: "ఏమిటే అమ్మా! మళ్లీ గొడవా" అని కూతుర్ని అడిగింది.

గౌరి, శంకరానికి రైలులో ముప్పైవేల రూపాయల నోట్ల కట్టలు దొరికాయని, అవి తీరా ఇప్పుడు దొంగనోట్లని తెలిసిందని, పోలీసులు వచ్చి పట్టుకుంటారని భయంగా ఉన్నదని, ఏమిటి చెయ్యాలో తెలియడంలేదని టూకీగా చెప్పింది.


"దానికి అంత ఆలోచ నెందుకు ? ఆ నోట్లు ఇలా పారెయ్యండి. కాల్చి పారేస్తాను." అన్నది గౌరి తల్లి.

వీధి—తలుపుమళ్లీతట్టినట్టు శబ్దం వినిపించింది.

"నీపాటి తెలివి మాకు లేకపోలేదు; చెవిటి మాలోకం. బయట పోలీసులు తలుపు తట్టుతున్నారు. ఆ నోట్లు నువ్వు తగలెయ్యడం వాళ్ల కంట పడితే, మన అందరికీ బందిఖానా తప్పదు" అన్నాడు మామయ్య.

"ఇక నేను సిద్ధంగా ఉన్నాను. ఇన్నాళ్లకు గౌరి నాది అనే ధైర్యం కలిగింది. ఇక పోలీసులు కాదు; మిలిటరీ దండు వచ్చినా నాకు భయం లేదు. మామయ్యా! ఆ నోట్లు ఇలా పారెయ్" అన్నాడు శంకరం.

మామయ్య నోట్లు తీసి ఇచ్చాడు. గౌరి వెళ్లి శంకరం హేండుబ్యాగు తీసుకువచ్చింది. శంకరం నోట్ల కట్టలు తిరిగి అందులో పెట్టాడు.



"మాక్లాస్‌లో అంతకన్నా పెద్దలెక్క ల్నేర్పుతారు...!"

మళ్లీ తలుపు కొట్టినట్టు ద్విగుణీకృతం అయిన శబ్దం వినిపించింది.

"మామయ్యా! ఇక మనం వెళ్దాం. పాపం! పోలీసులు చాలాసేపటినుంచి నిరీక్షిస్తున్నారు. వాళ్లని యిబ్బంది పెట్టడం క్షేమంకాదు. నేను హాల్లో నిలబడతాను. నువ్వు వీధి—తలుపు తీసి మాట్లాడకుండా, నన్ను వాళ్లకు చూపించు. తక్కిన వ్యవహారం నేను చూచుకుంటాను" అని మామయ్యతో చెప్పి, శంకరం "బై బై! గౌరీ! నాకోసం నిరీక్షిస్తావు కదూ" అని గౌరివద్ద శలవు తీసుకున్నాడు.

మామయ్య, శంకరం హాలులోకి వెళ్లారు. ఏమిటి జరుగుతుందో అని గౌరి, గౌరి తల్లి హాలులోకి వెళ్లి, ద్వారంవద్ద నిల్చున్నారు. చేతులు కట్టుకొని హాలు — మధ్య శంకరం నిలబడ్డాడు. మామయ్య వీధి—తలుపులు తెరిచాడు.

బయట పోలీసులు లేరు. వ్యక్తి నిలబడి ఉన్నాడు.

5

వ్యక్తిని గుర్తు పట్టడానికి రెండు క్షణాలు పట్టింది శంకరానికి. గుర్తుకురాగానే మహానందంతో "దొంగనోట్లబ్బాయ్, దొంగనోట్లబ్బాయ్" అని కేకలు వేస్తూ వెళ్లి అమాంతంగా వ్యక్తిని కౌగలించుకొన్నాడు.

"స్—వికలు వెయ్యకు" అన్నాడు వ్యక్తి, పట్టు విడిపించుకుంటూ.

"నీకు మా మామయ్య ఇల్లు ఎలాగ తెలిసింది? అసలు నేనిక్కడ ఉన్నట్లు ఎలాగ తెలుసుకున్నావ్? మంచి సమయానికే వచ్చావ్. నిన్ను చూస్తే నాకు ఎంత సంతోషంగా ఉన్నదో తెలుసా? దొంగనోట్లబ్బాయి మామయ్యా" అని శంకరం ఉభయులకీ పరిచయం చేశాడు.

"మీ ఇల్లు ఏలూరులో ఫలానా పేటలో ఉన్నదని చెప్పావు కదూ. అదే ఆధారం. నీ పేరైనా నాకు తెలియదు. ఎలాగో మీ ఇల్లు కనుక్కున్నాను. తీరా మీ యింటికి వెళ్తే నువ్వు లేవు. వాకబు చేస్తే, ఇక్కడకు వచ్చినట్టు తెలిసింది. ఆ సూటు కేసులు రెండూ మారిపోవడం ఇంత యాతన పడవలసివచ్చింది" అన్నాడు వ్యక్తి.

"భగవంతుడే మార్చేసేడయ్యా. దానివలన నా కెంత ఉపకారం జరిగిందో తెలుసా—అదిగో చూడు; మా మామయ్య కూతురు గౌరి. గౌరిని నా కిచ్చి పెళ్లి చేస్తానని మామయ్య ఇప్పుడే ప్రమాణం చేశాడు. అదంతా నీ దొంగనోట్ల పుణ్యమా అని" అన్నాడు శంకరం.

"చాలా సంతోషం. కాని మాటిమాటికీ దొంగ నోట్లని అనకు. గోడలకి చెవులుంటాయి" అన్నాడు వ్యక్తి.

"ఆ వచ్చింది ఎవరే? శంకరం నిన్ను చూపిస్తున్నాడు?" అని అడిగింది గౌరి—తల్లి.

వచ్చింది ఎవరో గౌరికి బోధపడింది. కాని అమ్మకి గట్టిగా చెప్పాలి. ఎదురుగా అతడు ఉన్నాడాయె. దొంగనోట్లు ఇతడివే అని ఎలాగ చెప్పడం? "ఎవరో బావ — స్నేహితుడి మళ్లే ఉన్నాడు" అని మాత్రం చెప్పింది గౌరి.

"స్నేహితుడా? పోలీసులేమోనని మీ తండ్రి అనవసరంగా భయపడి పోయారు. బాగుంది" అని లోపలికి వెళ్లిపోయింది గౌరి — తల్లి.

ప్రాప్తం

"పాపం! ఇంత కష్టపడి వచ్చావుకాని, నీ సూటు కేసు నావద్ద లేదు. ఏదో అయిపోయింది. నా సూటు కేసు నీవద్ద ఉన్నదికదూ; అది నువ్వు తీసుకో" అన్నాడు శంకరం.

"నా సూటుకేసు గురించి నేను రాలేదు. నా సొమ్ము నా కిచ్చేయ్. నీ గౌరిని నీవు పొందావు కదూ. ఇక నా నోట్లు నా కిచ్చేయి. అంతా కులాసాగా ఉందాము. కథ కంచికి, మనం మన ఇంటికి" అన్నాడు వ్యక్తి.

"నీకేమైనా మతి పోయిందా? ఇవ్వాళ పత్రికలు నువ్వు చూడలేదు? మీ దొంగనోట్ల వ్యాపారం పోలీసులకి తెలిసిపోయింది. మీ ముఠాపైన వారు చాలా నిఘాగా ఉన్నారు. దానికి తోడు నువ్వు ఈ దొంగనోట్లు పట్టుకొని తిరుగుతూంటే నిన్ను వాళ్లు తప్పకుండా పట్టుకుంటారు. నీకు జెయిలు తప్పదు. నా మాట విను. ఇక ఆ నోట్ల మీద భ్రాంతి పెట్టుకోకు" అన్నాడు శంకరం.

"అవి నీవద్ద ఉంటే, నీకు ప్రమాదం కదూ. ఆ బాధలేవో నేనే పడతాను. నా నోట్లు నాకిచ్చేయ్" అన్నాడు వ్యక్తి.

"గున్నశాస్త్రి ముద్దాయి గురుదక్షిణలోనే కొట్టాడని చెప్పగలరా?" అని గదమాయించాడు ఫెక్సలాయరు గారు.

"లేదు; ఆయన నన్ను కర్రతో కొట్టారు!" రంగయ్య.

"నీ నోట్లు నీకు ఇవ్వడానికి నాకు ఏ మాత్రం కూడా అభ్యంతరంలేదు. కాని నీవలన నా కింతటి ఉపకారం జరిగింది కాబట్టి నీ మేలు కోరి చెప్తున్నాను. ఇంకొకసారి బాగా ఆలోచించుకో" అన్నాడు శంకరం.

"నా నోట్లు నాకు వెంటనే ఇచ్చేయ్" అన్నాడు వ్యక్తి కాస్త తీవ్రంగా.

"ఆ నోట్లు ఇంకొక నిముషం నా ఇంట్లో ఉండడానికి వీలులేదు. శంకరం! వారి నోట్లు వారికి తక్షణం ఇచ్చి పంపించు" అన్నాడు మామయ్య.

"అయితే సరే, రావయ్యా. ఇంతకీ ఒకళ్ల ఖర్మానికి ఇంకొకరు కర్తలు కాదు" అని శంకరం వ్యక్తిని లోపలికి తీసుకొని వెళ్లాడు. మామయ్య, గౌరి, వెంట వెళ్లారు.

"ఇందు, నీ నోట్లు తీసుకో" అని శంకరం హేండ్‌బ్యాగులోనికి చేతిని పోనిచ్చాడు.

నోట్ల కట్టలు లేవు.

"అరే! ఇవి మళ్లీ మాయం అయిపోయాయే! నువ్వు తీశావా మామయ్యా?" అన్నాడు శంకరం.

"ఆ వెధవ నోట్లు చస్తే నేను మళ్లీ ముట్టుకుంటానా? ఇంతకీ ఒక్క క్షణమైనా నువ్వు చూడకుండా నేను ఎక్కడికైనా వెళ్లానా?" అన్నాడు మామయ్య కోపంగా.

"మరి ఏమైనట్టు? ఇంట్లో ఇకెవ్వరూ లేరే" అన్నాడు శంకరం.

వ్యక్తి మొహం ఎర్రబడుతోంది.

"అమ్మ తీసిందేమో" అన్నది గౌరి.

గౌరి—తల్లికోసం ఇల్లంతా గాలించారు. చివరకు స్నానాలగది కనబడ్డది. బాయిలర్ వెలిగించి, అది మండుతూంటే పిడికెడేసి నోట్లు చొప్పున తీసి గొట్టంలోంచి మంటలోకి తోస్తున్నది. శంకరాది బృందం స్నానాలగది చేరేసరికి ఆఖరి పిడికెడు నోట్లూ ఆమె మంటలో వేస్తూండడం కన్పడ్డది.

"ఏ—ఏమిటి చేస్తున్నాది ఈమె" అన్నాడు వ్యక్తి వణుకుతూ.

"నోట్లన్నీ తగలేశాను. ఇక ఈ బూడిద కూడా కనిపించకుండా చేసేస్తాను. పీడ వదిలిపోతుంది" అన్నది గౌరి—తల్లి విజయవంతంగా.

నిల్చున్నపాటుగా మూర్ఛపోయాడు వ్యక్తి.

"అయ్యో! మూర్ఛపోయాడు పాపం! గౌరీ! కొద్దిగా నీళ్లు మొహంమీద చల్లు. ఆ విసినిక్ర ఇలా పడెయ్యి; విసురుతాను" అన్నాడు శంకరంకంగారుగా.

"ఆ దొంగనోట్ల కోసం మూర్ఛ కూడా పోవాలా? తెలివితక్కువ" అన్నాడు మామయ్య.

"అంతమాత్రానికి మూర్ఛపోయాడనుకోను. ఈ బాయిలర్ వేడికి తట్టుకోలేకపోయి ఉండాలి. కొందరు ఏమాత్రం వేడీ భరించలేరు. మా ఊళ్లో ఒక వంట—బ్రాహ్మడు ఉన్నాడు. అతడి కొడుకు—పదహారేళ్లుంటాయి—భోగినాడు వాళ్లమ్మ తలంటి పోస్తూ, కాస్త వేడి ఎక్కువగా ఉన్న నీళ్లు ఒక చెంబు పోసేసరికి తెలివి — తప్పి పడిపోయాడు. పండగ మూడు రోజులూ మరి తెలివి రాలేదు—పదండి; ఇతణ్ణి బయటకు తీసుకుపోదాం" అన్నాడు శంకరం.

మామయ్యా, తనూ చెరొక వైపూ పట్టుకొని వ్యక్తిని బయటకు తీసుకువచ్చి పడుకోబెట్టారు. ముఖంమీద నీళ్లు చల్లి విసరడం మొదలు పెట్టింది గౌరి. ఐదు నిముషాలకి వ్యక్తికి తెలివి వచ్చింది. గౌరి ఇంట్లోకి వెళ్లి, వేడి కాఫీ తీసుకువచ్చి నోట్లో పోసింది. వ్యక్తి తెప్పరిల్లి లేచి కూర్చున్నాడు.

"నీకు బాయిలర్—వేడి పడదా? లేకపోతే ఆ దొంగనోట్లు మా అత్త కాల్చివేసిందనే మూర్ఛపోయావా?" అని శంకరం అడిగాడు.

వ్యక్తి నీరసంగా చెప్పడం మొదలెట్టాడు: "మీరు వట్టి అయోమయం మనుష్యులు. మీకేమీ తెలియదు. మేము నోట్లు అచ్చు వెయ్యడమే కాని, వాటిని మార్చి అసలు డబ్బు చేసుకోలేము. వాటిని చలామణీ చేసేవారు మాకు కొందరుంటారు—పెద్ద పెద్ద వర్తకులూ, వాళ్లూను. మేము తయారుచేసి యిచ్చిన నోట్లు వాళ్లు మార్చి, వెయ్యి రూపాయలకి తిరిగి రెండు వందల రూపాయలు మాత్రం మాకు ఇస్తారు. వాళ్లు లోనవుతున్న ప్రమాదానికి తక్కిన ఎనిమిది వందలు వాళ్ల కమిషనే. ఆ ప్రకారమే పదిహేను రోజుల క్రిందట బెజవాడలో నేను, ఒక లక్షా ఏభై వేల రూపాయల విలువగల నోట్లు ఇచ్చి వచ్చాను. ఇప్పుడు—అంటే మొన్న—మొన్న వెళ్లి—"

"ఏమిటీ, ఏమిటీ అయితే కొంపతీసి యివి—" అన్నాడు మామయ్య గడగడ లాడిపోతూ.

"అవును" అన్నాడు వ్యక్తి హీనస్వరంతో.

"ఆ!" అంటూ, ఈసారి మామయ్యా అల్లుడూ మూర్ఛపోయారు. ★

సావిత్రి జ్ఞాపకమొచ్చింది. ఆనంద్‌తో సావిత్రి విషయం చెప్పాలనిపించింది ఆమెకు:

"నాకొక స్నేహితురాలు ఉండేది. ఆమె చాలా మంచిది. ఇతరుల కష్టసుఖాల్ని, తన స్వంతంగా అనుభవిస్తుంది. నాకు కష్టసమయంలో ఎంతో నైతిక బలం యిచ్చింది. ఆమె సానుభూతే లేకపోతే, నేనేమయ్యేదాన్నో నాకే తెలియదు. ఆమె చాలా తెలివైనది. అన్ని విషయాలూ తెలిసినది. కాని దురదృష్టవశాత్తూ, ఆమెకు జీవితంలో ఎంతో ఆనందాన్నివ్వవలసిన సంఘటన చాలా విచారకరంగా పరిణమించింది."

"అదేమిటో చెప్తారా ?" అని మెల్లిగా అడిగాడు ఆనంద్. వెన్నెలా, ఏకాంతం, మనుష్యుల మనసుల్లో విషయాల్ని పైకి తీసుకురావడానికి ఉపయోగిస్తాయి. మునుపెప్పుడూ లేనంత సాన్నిహిత్యం వారిద్దరిమధ్యా ఏర్పడింది. శ్రీదేవి మనసులో ఎన్నడూ పైకి రాని విషయాలు, పైకి రావడానికి ఆయత్తమవుతున్నాయి:

"ఆమె ఒక యువకుణ్ణి ప్రేమించింది. అతను అకస్మాత్తుగా గోదావరిలో ప్రమాదం—జరిగి, చనిపోయాడు. ఆమె అతన్ని ఎంతో గాఢంగా ప్రేమించిందనుకుంటాను. పైకి అందరితోనూ సరదాగా తిరుగుతూనే ఉండేది. కాని, లోలోపల బాధవల్లనో ఏమో, ఆమెకు క్షయవ్యాధివచ్చి చనిపోయింది."

"పాపం! అంత గొప్పగా ప్రేమించిన స్త్రీ మామూలు వ్యక్తికాదు; దేవత! అటువంటి ప్రేమ చాలా అరుదు."

శ్రీదేవి ఆనంద్‌వైపు చూచింది. ఆమెకు అతడన్నమాటలు చాలా తృప్తి నిచ్చాయి. నిజంగా సావిత్రి దేవతే! ఆ విషయం తన మనస్సులో ఉన్నట్లే ఆనంద్ పైకి అన్నాడు. "మీరు ఆమెనలా భావించినందుకు నేను మీకు ఎంతో కృతజ్ఞురాల్ని. ప్రేమను ఒక గొప్ప భావంగా పరిగణించేవారు చాలా అరుదు. నేను చాలామంది స్నేహితురాళ్లను చూచాను. ప్రేమ గురించి వారి భావాలు నటనలూ కన్పిస్తాయి. వాస్తవ ప్రేమంటే వారికి తెలియదేమో ననిపిస్తుంది. ఒక పురుషుడియందు కొంత యిష్టం ఏర్పడగానే, అది ప్రేమఅనుకుంటారు. మళ్లీ కొన్నాళ్ల తరువాత అతన్ని సులభంగా మర్చిపోతారు. ప్రేమ అంత సులభంగా మనుష్యుల్ని వదిలేస్తుందా అని నా అనుమానం !" అంది శ్రీదేవి.

ఆనంద్ చిన్న చిరునవ్వు నవ్వాడు: "ప్రతి వ్యక్తి — జీవితంలోను, ప్రేమలాంటి సంఘటన జరుగుతూనే ఉంటుంది. కాని వ్యక్తుల్నిబట్టీ, పరిస్థితుల్నిబట్టీ, వారిలో కలిగించే మార్పును బట్టీ, ప్రేమవునో కాదో తెలుసుకుంటూ ఉంటాం. నా జీవితంలో కూడా అటువంటిదే జరిగింది. కాని అది నిజమైన ప్రేమ కాదని తరువాత తెలుసుకున్నాను" అన్నాడు.

"మీరన్నది నిజం. వేణుని నేను ప్రేమించానని, అనుకున్నాను అప్పటికి నాకు ప్రేమంటే కూడా ఏమిటో తెలియదు. అయినా అతని గురించి, మేము విడిపోయిన తరువాత నేను అంతగా బాధపడలేదు. తరువాత ప్రేమంటే ఏమిటో, సావిత్రిద్వారా తెలుసుకున్నాను. నాది పొరపాటని గ్రహించాను. అటువంటి పొరపాట్లకు శిక్ష అనుభవించక తప్పదు."

"నేను ఏ విషయంగురించి మాట్లాడదామను

శ్రీదేవి

19—వ పేజీ తరువాయి

కుంటున్నానో, మీరు అదే ప్రస్తావించారు. నేను కూడా ప్రేమంటే ఏమిటో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను. అది ఒకరిని చూచి కాదు; స్వానుభవం వలననే ! మిమ్మల్ని చూచినప్పటినుంచి నాలో క్రమంగా మార్పొచ్చింది. నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను...."

"మీరు పొరబడుతున్న...."

కొద్దిసేపు నా మాటలు వినండి. మీరు ఉద్రేకపడవద్దు. మనం కలుసుకొని సంవత్సరంపైన అయింది. మిమ్మల్ని మొదటిసారి చూసినప్పుడే నే నాకర్షింపబడ్డాను. కాని మీ పరిస్థితులగురించీ, మీ హృదయ భావాల గురించీ ఎంతో ఆలోచించాను. మీ జీవితంలో అడుగు పెట్టడానికి నా కెంతవరకూ హక్కుంది ? అని నాలో నేను ప్రశ్నించుకున్నాను. అనేకరోజులు ఆలోచించాను. చివరకు మీతో చెప్పుకుంటేనే గాని, నా బాధ తీరదనిపించింది. మిమ్మల్ని చూస్తున్నప్పుడు, మీతో మాట్లాడుతున్నప్పుడు ఎంత ఆనందాన్ననుభవిస్తానో మాటల్లో చెప్పలేను. కాని, నాలో మిమ్మల్నాకర్షించగల శక్తి ఏమీలేదు. మిమ్మల్ని ప్రేమిస్తున్నానని చెప్పగల అర్హతకూడా నాకు లేదు. అయినా నేను ఇక అణచుకోలేకుండా ఉన్నాను. మీరు నన్ను తృణీకరించినా కూడా, నేను ప్రేమించకుండా ఉండలేను. కాని మీ నోటంట ఏదో ఒక జవాబు వినకపోతే నా హృదయం బ్రద్దలయ్యేటట్లుంది. మిమ్మల్ని బలవంతంగా ప్రేమించమని కోరను. మీకు ఇష్టంలేకపోతే నిర్మొహమాటంగా మీ మనసులోని విషయం చెప్పెయ్యండి. నేను బాధపడతానని సందేహించవద్దు. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీరు అందుకంగీకరిస్తున్నారో లేదో చెప్పండి" అని ఆమెవైపు చూశాడు. అతను వణికిపోతున్నాడు. కండ్లు చెమర్చాయి. కూర్చోలేకపోతున్నాడు. బలవంతంగా తనను అదుపులో పెట్టుకుంటున్నాడు.

శ్రీదేవి హృదయం ఏదో శిఖరాలపైనుండే ఆకాశంలో విహరిస్తోంది. ఆనంద్ మాటలు ఆమెకు ఎంతో శాంతినీ, తృప్తినీ కలిగించాయి. ఎంత మంచివాడు— ఈ ఆనంద్! తనను మనస్ఫూర్తిగా ప్రేమించిన విషయం చెప్పడానికి ఎంత బాధపడ్డాడు ! ఎందుకంత బాధ ? తనలో ఏముంది ? అదంతా అతని మంచితనమే.

"మీరు ప్రేమిస్తున్నందుకు నేను మీకు చాలా కృతజ్ఞురాలిని. కాని, నా జీవితమార్గం అప్పుడే ఏర్పడిపోయింది. అందువలన నేను—"

"మీరు అలా అంటే, నేను ఒప్పుకోను. మీ జీవితమార్గం అప్పుడే ఏర్పడి పోయిందని అనుకోవడం నేను సహించలేను. వేణు మిమ్మల్ని మోసంచేశాడు. అంత మాత్రాన మీలాంటి తెలివిగలవారు అలా భావించటం తగదు. వేణు గురించి నేను కనుక్కున్నాను. అతను నళినిని వివాహం చేసుకున్నాడు. అతనిక మీ జీవితంలోకి రాడు. అందువలన నేను మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను."

"మిస్టర్ ఆనంద్! నాకుకూడా మీరంటే చాలా ఇష్టం. అయినా, మనయిద్దరిమధ్యా చాలా దూరం."

"లేదు !" అని నిల్చున్నాడు ఆనంద్: "మీరు అలా భావించవద్దు. మీ నోట వెలువడ్డ, ఆ మధుర వాక్యాలకోసమే నేను ఎదురుచూస్తున్నాను. మనిద్దరం వివాహం చేసుకుందాం. మనకెవ్వరూ అడ్డులేరు. మీరు నా గురించి ఏ విధమైన అనుమానం పెట్టుకోవద్దు. రజనిని, నా స్వంతపుత్రుడిలా చూసుకుంటాను. మీరేం చెప్పినా చేస్తాను" అన్నాడు. అతను చాలాసంతోషంతో నిల్చుని మాట్లాడుతున్నాడు. శ్రీదేవి అతని సంతోషం చూసి కొద్దిగా ఆశ్చర్యపోయింది:

"ఇలా కూచోండి. ముఖ్యమైన విషయాలు కొన్ని మీతో చెప్పాలి" అంది. ఆనంద్ ఆమెప్రక్కన కూర్చొని, "మీ ఇష్టం ! మీరేమి చెప్పినా వినడానికి సిద్ధంగా ఉన్నాను" అన్నాడు.

"ముందు ఈ విషయం ఆలోచించుకోడానికి నాకు కొంత వ్యవధి కావాలి. తరువాత నా చదువు పూర్తయ్యేవరకూ ఓపికపట్టాలి. రజని విషయం ఆలోచించాలి. ఇవన్నీ తేలాక నా భవిష్యత్తు నిర్ణయించుకోవాలి. అంతవరకూ మనం ఈ విషయం ఎత్తకుండాఉంటే మంచిది" అంది శ్రీదేవి.

"మీ యిష్టం; ఎంతకాలం ఓపిక పట్టమన్నా నేను సిద్ధమే. మీ కష్టసుఖాలలో నన్నుకూడా పాల్గొననివ్వండి; అంతే చాలు."

శ్రీదేవి మౌనంగా కొద్దిసేపు ఊరుకుంది. చుట్టూఉన్న వాతావరణం వారిద్దరిలోనూ ఒక నూత్న ఆవేశాన్ని కల్పించింది. ఆనంద్‌వైపు చూసింది. అతను ఆమెవైపు తదేక దీక్షతో చూస్తున్నాడు. ఈ సృష్టిలో సౌందర్యమంతా, స్త్రీ పురుషులు పరస్పరం ప్రేమించుకునేట్లు చెయ్యడం కోసమే పుట్టిందా ! నిరంతర పరిభ్రమణం చేసే భూమి, ఆ ఆకాశంవైపు, నక్షత్రాలవైపు, చంద్రునివైపు ఏదో ఒక ఆకర్షణతో పరిగెడుతోంది ! చల్లని వెన్నెల, భూమికి జాబిల్లి ఇచ్చే ప్రేమసందేశం ! లేకపోతే స్త్రీ జీవితం, పురుషుడి జీవితం ఇంత గాఢమైన అనుబంధంతో ఎందుకు సృజింప బడ్డాయి ? ప్రేమలేని జీవితం, ఏదో వెల్తితో బాధపడుతూనే ఉంటుంది. పువ్వులూ, పక్షులూ, జంతువులూ— అన్నీ తమలోని సౌందర్య

డక్టరు : వెనక మీ స్నేహితుడు మోహను కూడా ఇలాగే ఏదో బాధగా ఉందని వచ్చాడు. అతనికీ ఇలాగే చెప్పా; మనసులో ఉన్న బాధలన్నీ మరిచిపొమ్మని.

రోగి : నే నెలా మరిచిపోగలనండీ ! వాడికి నా దగ్గిర పుచ్చుకొన్న డబ్బు ఎలా ఇయ్యడమా అని బాధగా ఉండేది. మీరు చెప్పాక మరిచిపోయాడు. ఇప్పుడు నా డబ్బు ఎలా వస్తుందా అని...

కె, రంగారావు

శ్రీదేవి

మంతా ప్రేమకోసమే వినియోగపడాలని చూస్తాయి. బైట సృష్టిలోనూ, మనిషి మనసులోనూ, ఈ ఆకర్షణ వ్యాపించేఉంది. దీనికి లొంగక తప్పదు! అది నవల్ని ఆవరించుకొని ఉంది. శ్రీదేవికి మనసులో ఆనంద్‌పై ఎంతో అనురాగం కలిగింది: "నామీద మీకెందుకింత అభిమానం?" అని అడిగింది.

"మీలో ఒక్క బాహ్య సౌందర్యమేకాదు; హృదయ సౌందర్యం కూడా నన్నాకర్షించింది. మిమ్మల్ని చూసినదగ్గర్నుంచీ, నేను జీవితంలో అతివిలువైనదని భావించేదేదో నాకు లభించినట్లు తోస్తోంది. నేను మీ ప్రేమ కనర్హుడనని నాకు తోచినా, మీరు లేకపోతే నాకీ జీవితంలో సారమేమీ కన్పించక, మిమ్మల్నర్థించను."

"మీకు నాయందున్న అభిమానంకొద్దీ అలా అంటున్నారు. నేను మీ పొగడ్తకు అనర్హురాలిని. నాకు ఈ విషయాలు ఆలోచించుకోవడానికి కొంత వ్యవధి ఇస్తారని ఆశిస్తున్నాను" అని లేచి నిల్చుంది.

ఇరువురూ తేలిపోతున్న హృదయాలతో వచ్చి కారులో కూర్చున్నారు. కారు స్టార్టుచేశాడు ఆనంద్.

శ్రీదేవి, ఆనంద్ యొక్క ప్రేమను స్వీకరించటమా? నిరాకరించటమా? అనే విషయం గురించి కొన్ని రోజులాలోచించింది. అంతకుముందు, ఆమె తన జీవితంలో రెండు ధ్యేయాలు పెట్టుకుంది. ఒకటి: రజనిని ఎంతో జాగ్రత్తగా పెంచి పెద్దవానిని చెయ్యాలనీ; రెండు: సరస్వతీబాయ్‌వలె తన జీవితం మహిళాభ్యుదయ కార్యక్రమానికి వినియోగించాలనీ ఆమె నిర్ణయించుకొంది. రజనికి ప్రపంచంలో తను తప్ప ఎవరూ ఆత్మీయులు లేరని ఆమె ఉద్దేశం. వేణుకు తనమీద అభిమానంలేదు; రజనిమీద అసలుండదు. అందువల్ల తల్లైనా, తండ్రైనా, రజనికి తనేను. వాడికి ఏలోపం రాకుండా పెంచాలి! తను ఏ పొరపాటు చేసినా వాడి జీవితం అధ్వాన్నమైపోతుంది. అందువలన ఆమె, తన జీవితంలో మరొక పురుషుని గాని, మరొక బాధ్యత గాని రావడానికి అవకాశమివ్వదల్చుకోలేదు. అంతేకాక ఆమెకు పురుషులమీద నమ్మకం పోయింది. పురుషులు చాలా స్వార్థపరులనే నిర్ణయానికి వచ్చింది. వివాహపూర్వము ఎన్ని తియ్యటి కబుర్లు చెప్పి, స్త్రీని ఆకాశానికెత్తుతూ మాట్లాడినా, వివాహం అవగానే, స్త్రీమీద సర్వాధికారాలు చలాయిస్తూ, పాతాళానికి తొక్కేస్తారు. ఆమెకు మొదట ఎన్నో ఆశలు చూపిస్తారు. కాని, తరువాత అవగింజంత అవకాశమివ్వరు. శారదా, సుందరమ్మల జీవితాలలోనూ, తనజీవితంలోనూ ఈసత్యం స్పష్టంగా బుజువైంది. శ్రీదేవి ఆనంద్‌లమధ్య, రాత్రి వెన్నెలలో ఏకాంత సంభాషణ జరిగిన రెండుమూడు రోజులలో శ్రీదేవి, మళ్లీ తన వివేచనా శక్తిని పునరుద్ధరించుకొంది. ఆనంద్ చాలా ప్రేమను ప్రకటించిన మాట వాస్తవమే! అతని ప్రక్కన కూచొని అతని మాటలు వింటూంటే హృదయం ఆపుకోలేని మమతతో కొట్టుకొని, మనసూ, శరీరం వివశమై పోతూంటాయి. కాని ప్రేమా, ప్రణయం, తన జీవితంలో కొత్తవికావు? వేణు తన జీవితంలో ఇంతకన్నా విచిత్రమైన అనుభూతులు కలిగించాడు. ఎన్నో తియ్యని మాటలు చెప్పాడు. కాని చివరికి కాస్తైనా కనికరం లేకుండా తనను వదిలి పెట్టి వెళ్లిపోయాడు. ఆనంద్ మాత్రం అలా చెయ్యడని బుజువేముంది? తన అందం వలననే ఆకర్షింపబడి ఉంటాడు. వివాహమైన కొన్నాళ్లదాకా ఆ మోజు ఉంటుంది. తరువాత సూర్యరశ్మికి మంచులా, యథార్థ తత్వాలముందు పరస్పర అభిమానాలు కరిగిపోతాయి. 'నువ్వు నా భార్యవు, నే చెప్పినట్లు వినాలి!'— అంటే? రజనిని మనం పెంచొద్దు— ఇది నా ఆజ్ఞ!—భార్యవు కాబట్టి నువ్వు నా ఆజ్ఞను తిరస్కరించకూడదు!' అంటే? అమ్మో! రజని తనకు దూరమైతే తను బ్రతకగలదా? అసలా పరిస్థితికి తను అవకాశమెందుకు ఇవ్వాలి? తన జీవితంలో ప్రేమా, ప్రణయం ఒకసారి అనుభవించింది; చాలు! మిగిలిన జీవితం సంఘసేవకు వినియోగించాలి. అన్నిటి కన్నా ఆదర్శ జీవితమే గొప్పది. తనకు కొన్ని అవకాశాలున్నాయ్. వాటిని వినియోగించుకొని పైకివచ్చి, ఇతరులకు సేవ చెయ్యగలదు. తను బొత్తిగా బీదది కాదు. ఎంతమంది, తెలివితేటలూ, సమర్థతా ఉన్న స్త్రీలు బీదరికంవల్ల అణగారి పోతున్నారు? వారికి తనలాంటి వారు ఎన్నో విధాల సేవ చెయ్యొచ్చు. ముఖ్యంగా వారికి ఆశ్రయ మివ్వాలి! భర్త—రాక్షసత్వం నుండి వారినుద్ధరించాలి. సంఘంలో భర్తో మరణమో తప్ప వేరే శరణ్యం లేనివాళ్లెంతమంది, భర్త పెట్టిన బాధలు భరిస్తూ అలాగే పడి ఉంటారు! శ్రీదేవికి శారదద్వారా కొన్ని ఆ వీధిలోని కుటుంబాల చరిత్రలు తెలిశాయి. అందులో ఒక కుటుంబంలో భర్తకు వయస్సు ఏభై! రెండవ పెండ్లి పెళ్లాం ఆరుగురు పిల్లల్ని కని చనిపోయింది. ఆయనకు ఆదాయం నెలకు నూటఏభై! మూడో పెళ్లికి పదహారేళ్ల అమ్మాయిని చేసుకున్నాడు. ఆ పిల్ల తలిదండ్రులు అంతకన్నా మంచి సంబంధం తేలేక, ఆ ఏభైఏళ్ల బాలా కుమారుడికి ఇచ్చారు. ఆయనకు, భార్యమీద అనుమానం — అందువల్ల చాలా కట్టడి చేస్తాడు. అదికాక ఈ సవతి పిల్లలు ఆమెను నానాబాధలూ పెట్టడం! లేనిపోని మాటలు కల్పించి సాయంకాలం తండ్రి వచ్చేటప్పటికి, 'పిన్ని ఇలా చేసింది— అలా చేసింది' అని చెప్పడం— దాంతో ఆయన ఆమెనొక రంకులాడిగా భావించి, సవతి పిల్లల్ని హింసపెట్టేదానిగా పరిగణించి ఆమెను చావబాదడం! ఇందులో ఆమె గొడవ ఎవరికి కావాలి? లోకం అంతకన్నా, 'సవతితల్లి' 'ముసలి మొగుడి పడుచుపెళ్లాం' అనేలోనే ఏదో లోపం ఉందంటారు! ఎందుకొచ్చిన పెళ్లిఅది? 'అంతకన్నా, ఆమెను ఏ నూతిలోకో గోతులోకో తోసి చంపేసినా బావుండును — తన తలిదండ్రులు'— అంటుందట ఆ అమ్మాయి! మరొక కుటుంబంలో భర్త విపరీతంగా పేకాట ఆడి, భార్యను ఏడ్పిస్తాడట! అలాగే చాలా కుటుంబాలలో వాళ్ల వ్యసనాలూ, దురలవాట్లూ సాగించుకోడానికి భార్యల నేడ్పించే వాళ్లెంతమందిలేరు! అత్తవారు తమకు లాంఛనాలు సరిగా జరపలేదని, భార్యల్ని కోపధారాలకు తీసుకువెళ్లని ప్రబుద్ధు లెంతమంది లేరు? భార్యను దుఃఖపెట్టడానికి, తాము శుభ్రంగా కాఫీ హోటళ్లో తినేసి, ఇంటికి వచ్చి చిన్న తగువేదో భార్యతో కల్పించుకొని అన్నం మానేసి, తమతో పాటు, భార్యల్ని పస్తుపడుకోబెట్టి— తాము ఘన

కార్యం చేసినట్లు సంతోషించే మహానుభావులెంతమందిలేరు? వీరు కట్టుకున్న పెళ్ళాలందరూ విస్సహాయులనీ నిరాధారులనే కదూ— వీరి ధీమా? భార్యకు వేరే జీవించే అవకాశం— అలా జీవిస్తే గౌరవం— ఉంటుందని తెలిస్తే, ఈ పురుష పుంగవులంతా, భార్యలనింత బాధిస్తారా?

అలా బాధపడే స్త్రీల గురించి తను పాటుపడాలి. వారి అభివృద్ధికోసం ఏదో చెయ్యాలి. అందుకు. తను వంటరిగా ఉండడమే తగిన మార్గం అని శ్రీదేవి నిర్ణయించుకొంది. ఆమెఆ నిర్ణయానికి రావడానికి దోహదమైన మరొక సంఘటన శ్రీదేవి, శ్యామలను కలియడం.

సుమారు తొమ్మిదేళ్ళ అనంతరం శ్యామలను శ్రీదేవి చూసింది. ఒకనాడు రజనికోసం ఏవో బట్టలు కొనడానికి శ్రీదేవి షాపుకి వెళ్ళింది. అక్కడ తనుకూడా బట్టలు కొనడానికి వచ్చిన శ్యామల కన్పించింది. మనిషి బాగా లావయింది. పరస్పరం పరామర్శించుకొన్నాక, ఇద్దరూ శ్రీదేవి ఇంటికి వచ్చి చాలాసేపు మాట్లాడుకున్నారు. సావిత్రి గురించి ఇద్దరూ చాలా విచారించారు. శ్రీదేవి, తన వివాహ విషయం, సావిత్రి తనకు చేసిన సహాయం, తను చదువుకోవడం మొదలైన విషయాలు శ్యామలతో చెప్పింది. శ్యామల, తన జీవితం కూడా కొద్ది తేడాలతో, శ్రీదేవి జీవితంలాగే ఉందని చెప్పింది. శ్యామల భర్త, మొదట్లో భార్యయందు చాలా అనురాగంతో ఉండేవాడట. కాని తరువాత, తన తల్లిదండ్రుల మాట విని, ఎప్పుడూ, అత్తవారిల్లైన ఒక పల్లెటూరిలోనే ఉంచేవాడట గాని, బొంబాయి తీసుకు వెళ్ళేవాడుకాడట. శ్యామల అత్తమామలకు, తలిదండ్రులకు పెళ్ళిలోనే కొన్ని మాట—పట్టింపులు రావడంవల్ల, శ్యామల అత్తగారు శ్యామలను చాలా హింసించేదట. అది భరించలేక శ్యామల తలిదండ్రులు, ఎన్నోవిధాల శ్యామలభర్తను, శ్యామలను బొంబాయికి తీసుకువెళ్ళమని ప్రార్థించారట గాని, భర్త—ఇదిగో అదిగో అంటూ గడిపేసేవాడట గాని ఎప్పటికీ తీసుకు వెళ్ళలేదట. చివరికి, ఇలా అయిదేళ్ళు గడిచాక, శ్యామల అత్తవారింటినుంచి పుట్టింటికి వచ్చేసిందట. రాజమండ్రీలో ఆమె విషయం ఎవరికీ తెలియనీయకుండా, బెనారస్‌లో ఆమెచేత 'లా' చదివించాడట వాళ్ళ నాన్నగారు. ఆమె ప్రస్తుతం హైదరాబాదులో ప్రాక్టీసు చేదామనుకుంటోందిట. తన భర్త స్వతహాగా మంచివాడే అయినా, తలిదండ్రులకోసం తనను బాధిస్తున్నాడని ఆమె అభిప్రాయం. తను స్వయంగా ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబియ్యడట. అతని అడ్రసుకూడా తనకు తెలియకుండా మార్పించేశారట, అత్తవారు.

శ్యామల జీవిత గాథ విన్నాక, శ్రీదేవికి మగజాతి మీదే పూర్తిగా అసహ్యం కలిగింది. తను మళ్ళీ వివాహం చేసుకొని ఈలాటి చికాకులు పడడంకన్నా, హాయిగా చదువుకొని ఉద్యోగం చెయ్యడం మంచిదనుకొంది.

ఆరోజు సాయంకాలమే డాక్టరుఆనంద్‌కు తన అభిప్రాయం తెలియబర్చింది. తను ఇక వివాహం చేసుకోదల్చుకోలేదని, ఇంటర్ పాసవగానే, ఆనర్సు కోర్సులో చేరతాననీ అతనితో చెప్పింది. ఆనంద్ మొహం చాలా చిన్నబోయింది. అతను చాలా బాధపడ్డాడు. చివరకు ఏమీ అనలేక, "శ్రీదేవీ! మీరు నా ప్రేమను అంగీకరించకపోయినా, నా స్నేహాన్ని తృణీకరించరని విశ్వసిస్తున్నాను. నేను రజనినీ, మిమ్మల్నీ దూరంనుంచైనా చూసి ఆనందించడానికి అనుజ్ఞ ఇవ్వండి" అని అడిగాడు. అందుకామె, స్నేహంగా మెలగడానికి తనకేమీ అభ్యంతరం లేదనీ, వెనుకటివలెనే ఆనంద్ తన ఇంటికి వస్తూపోతూ ఉండవచ్చనీ చెప్పింది. శ్రీదేవి—గదిలో ఆమెవద్ద సెలవుతీసుకొని బరువుగా మెట్లు దిగుతూ, విచారంగా వెళ్ళి, తన కారులో కూర్చున్న ఆనంద్—రూపం, శ్రీదేవి—మనసులో చెరగని ముద్రవేసింది. కొద్దిసేపు, ఆమె స్త్రీత్వం అతనిని వెనుకకు పిల్చి తన నిర్ణయం మార్చుకున్నట్లు చెప్పమన్నట్లు బోధించింది. కాని, మళ్ళీ తన కర్తవ్యం —తనయెదుట నిల్చొని—మానసిక బలహీనతకులోను కావద్దని హెచ్చరించింది. మేడమీదనుంచి, కారు కనుమరుగయ్యేదాకా చూస్తూనే వుంది. ఆమె కళ్ళల్లో, దిగులుగా తలవంచుకొని తిరిగి వెళ్ళిపోతున్న ఆనంద్ రూపమే కన్పించింది.

"బాబేరమ్మా?" అని అంటూ, ప్రవేశించిన రజని—మాటలు ఆమెను ఉలిక్కిపడేట్టు చేశాయి.

"బాబు వెళ్ళిపోయారు" అని చెప్పి రజనిని ఎత్తుకుంది శ్రీదేవి. "ఊ! ఊ! ఊ! బాబు నన్ను తీసికెళ్ళలేదూ!" అంటూ ఏడవసాగాడు రజని.

ఒక పెద్దమనిషి రివాల్వర్ లైసెన్సుకి అర్జీ పెట్టుకున్నాడు. కొంత కాలం పట్టవచ్చునని చెప్పారు.

"అయితే ఆగలేను! ఈ లోపుగా కత్తి కొనుక్కుంటా!" అని వెళ్ళిపోయాడు. (పె. ను.)

ఆనంద్‌దగ్గర రజనికి చాలా చనువైపోయింది. ఆనంద్, విధిగా ప్రొద్దున్నా, సాయంకాలం రజనిని తన ఇంటికి తీసుకెళ్ళి, కొంతసేపు వాడిని ఆడించి వాడికి కావలసినవన్నీ కొనిపెట్టి సరదాగా గడిపేవాడు. రజనికి ఆనంద్‌వద్ద ఉన్నంత చనువు తన తాతగారివద్దగాని, మరెవరివద్దగాని లేదు. తనని తీసుకెళ్ళకుండా ఆనంద్ వెళ్ళిపోయాడని, రజని అవాళ విపరీతంగా ఏడ్వసాగాడు. శ్రీదేవి వాణ్ణి ఎత్తుకుని మేడంతా తిప్పసాగింది. కాని వాడు ఏడుపు మానలేదు. చివరికి విసుగెత్తి వాడినొక దెబ్బ వేసింది— కోపంకొద్దీ. ఆ దెబ్బ తినగానే వాడు, 'బాబూ' అనడం మానేసి, "అమ్మా" అని ఏడవడం మొదలెట్టాడు. దెబ్బవేసిన మరుక్షణంలో ఆమెకు కళ్ళవెంట నీళ్ళుతిరిగాయి. అదే సమయంలో ఆనంద్, వెనుకనుంచి "మర్చిపోయి వెళ్ళిపోయాను. సగం దూరంలో జ్ఞాపకంవచ్చి తిరిగివచ్చాను. రా! రజనీ! మా ఇంటికి వెళ్దాం" అని రజనిని పిల్చాడు. తల్లి చంకనుండి దిగి, ఏడుపు ఆపి, రజని ఆనంద్ వద్దకు పరిగెత్తాడు. ఇద్దరూ వెళ్ళిపోతూంటే శ్రీదేవి నిట్టూర్చింది!

ఆయేడు కళాశాలకంతటికీ 'ఫస్టు'గా, శ్రీదేవి ఇంటర్ పాసయింది. అందరూ అమితానందంతో అభినందించారు. సుందరమ్మగారూ, శారదా ఎంతో ఎంతో ప్రోత్సహించారు. శ్రీదేవిని ఇంకా చదవమని ప్రోత్సహించారు. యూనివర్సిటీలో బి. యస్‌సి. (ఆనర్సు) చదవాలని ఆమెకోరిక. సీటుకొరకు అప్లైచేసింది. కొద్ది రోజులతరువాత సీటు లభించినట్లు తెలిసింది.

రెండురోజులలో తను వాల్తేరు బయల్దేరుతోందనగా, ఒకనాడు శారద—ఇంట్లో కూర్చుని మాట్లాడుతూ, సుందరమ్మతో, ఆనంద్ తను వివాహమాడమని అడిగిన సంగతి చెప్పి, తను వివాహమాడటానికి నిరాకరించినట్లుకూడా చెప్పింది. తను కర్తవ్య నిర్వహణనే తనదృష్టిలో పెట్టుకున్నట్లూ, వ్యక్తిగత సౌఖ్యానికి ఆశించననీ చెప్పింది. ఆమెఉద్దేశం సుందరమ్మ తనతో ఏకీభవిస్తుందని; కాని, సుందరమ్మ ఏకీభవించలేదు.

సుందరమ్మ, "విశాలదృక్పథంగల వ్యక్తి భర్తగా లభించినప్పుడు స్త్రీకి—తన కర్తవ్య నిర్వహణకు వివాహం ఎంతమాత్రం అడ్డురాదు. అవివాహితయైన తరుణప్రాయ స్త్రీకి, ఆమె ఏకాకిత్వం చాలా సమస్యలను తెచ్చిపెడుతుంది. వివాహం ఆమెకొక రక్ష. పురుషుడు వివాహితుడైనా తన విధ్యుక్త ధర్మాన్ని ఎలా నిర్వహిస్తున్నాడో, స్త్రీకూడా అలాగే నిర్వహించవచ్చు. సమాజంలో మనకు కావలసింది, స్త్రీకి, పురుషునితోబాటు సమాన గౌరవం, స్వేచ్ఛ గాని, వైవాహిక వ్యవస్థ రద్దు పడ్డంకాదు. భార్యను గౌరవించి, ప్రేమించే పురుషులు, వారి కార్యక్రమాలకు అడ్డురారు" అనిచెప్పింది. శ్రీదేవికి సుందరమ్మ మాటలు, తను తప్పుచేశానేమో అనే భావనను కల్గించాయి. కాని, ఏమైనా తను చదువు పూర్తయ్యేదాకా వివాహ విషయం తలపెట్టననీ, వీలైతే వివాహమే చేసుకోనని అంది. వేణుతో ఆమెకు విడాకులు కోర్టుద్వారా లభించి, సుమారు అప్పటికి ఏడాది దాటింది.

శ్రీదేవి వాల్తేరు వెళ్ళేరోజున ఆనంద్, హేమలతలు ఆమెకు వీడ్కోలు ఇవ్వడానికి వచ్చారు. హేమలత కూడా, ఇంటరు ఫస్టుక్లాసులో పాసయింది. కాని ఆమె రాజమండ్రిలోనే బి. యస్‌సి. లో చేరదల్చింది.

అనసూయమ్మ కూడా వాల్తేరు బయల్దేరింది తన పుట్టింటికి. ఆమె, శ్రీదేవి, రజనీ—ముగ్గురూ రైలెక్కారు. ఆనంద్ మొహం చాలా వివర్ణమై ఉంది. హేమలతకు కూడా శ్రీదేవి కూడా వెళ్ళిపోవడం చాలా విచారం కలిగిస్తోంది. ఆఖరి నిముషం దాకా, రజని తను ఆనంద్‌తో కలిసి వెళ్ళిపోతానని గోలచేశాడు. ఆనంద్, రజనికి ఎన్నో ఆటవస్తువులు కొనిచ్చాడు.

రైలు కదిలింది. ఆనంద్, శ్రీదేవుల చూపులొక్కసారి కలుసుకున్నాయి. ఇద్దరూ నమస్కరించుకొన్నారు. రజని ఏడవడం మొదలెట్టాడు. కదిలిపోయే రైలుతో వెళ్ళలేక హేమలతా, ఆనంద్‌లు తిరిగి వచ్చారు. హేమలత, తన అన్న హృదయం చాలా బాధపడ్తోందని గ్రహించింది.

రజని, ఆనంద్‌కోసం చేసిన గోల ఇంతా అంతా కాదు. శ్రీదేవి ఎంతో సముదాయించడానికి ప్రయత్నించింది కాని, వీలుకాలేదు. చివరకు, ఏడ్చి ఏడ్చి, రజని రైలు—కుదుపుకి నిద్రపోయాడు. వాల్తేరు చేరిన తరువాత కూడా రజని, ఆనంద్‌కోసం కలవరిస్తూ, బెంగపెట్టుకోసాగాడు. శ్రీదేవికి ఏం చెయ్యాలో తోచలేదు. శ్రీదే—[illegible] లా,

తమ్ముడు శేఖర్—ఇద్దరూ ఎంత ప్రయత్నించినా రజని—బెంగ మాన్పలేకపోయారు.

యూనివర్సిటీలో చేరిన వెంటరోజుల అనంతరం ఒకనాడు శ్రీదేవి, రజనీ, సాయంకాలం మార్కెట్‌కు బస్సులో వెళ్తూంటే, హేమలత కన్పించింది.

"ఇదేమిటి ? నువ్వెప్పుడొచ్చావు ఇక్కడికి ?" అని శ్రీదేవి హేమలత నడిగింది.

"హమ్మయ్యా ! మొత్తానికి మిమ్మల్ని కలుసుకున్నాను. ఎప్పుడు కలుసుకుంటానా అని చాలా ఆత్రుతగా ఉన్నాను. అన్నయ్య చాలా ప్రమాద పరిస్థితిలో ఉన్నాడు."

"ఆఁ ! ఎక్కడ?" శ్రీదేవి ఖంగారుగా అడిగింది.

"హాస్పిటల్లో"

"పద ! వెళ్దాం" అంది శ్రీదేవి. రజని, "బాబు వచ్చారా, అమ్మా ?" అని అడిగాడు. తను అవునంది.

హేమలత దారిలో విషయమంతా చెప్పింది. శ్రీదేవి వెళ్ళిపోయిన దగ్గర్నుంచీ, ఆనంద్ చాలా విచారంగా ఉండసాగాడట. ఎప్పుడూ గదిలో కూర్చొని సిగరెట్లు కాలుస్తూ, ఏదో ఆలోచిస్తూ ఉండేవాడట. ప్రాక్టీసు పూర్తిగా మానేశాడట. అతని వాలకం చూసి రాజుగారు, ఆయన—భార్యా చాలా బెంగ పెట్టుకున్నారట. ఇంట్లో ఆనంద్ ఎవరితోనూ మాట్లాడడం మానేశాడట. అయిదు రోజుల క్రితం, రాజుగారు కొడుకు—మనసు మార్పుకై, ఎవరో పేషెంటును చూడడానికి బలవంతంచేసి ఆనంద్‌ను పంపారట. పరధ్యానంగా కారు డ్రైవ్

శ్రీదేవి

చేస్తూ, 'యాక్సిడెంట్'లో చాలా గాయాలు తగిలించుకున్నాడట. ఒంటినిండా గాయాలతో అతన్ని ఇంటికి చేర్చారట ఎవరో ! చేతి ఎముకకు ప్రమాదకరమైన గాయం తగిలిందట. వెంటనే రాజుగారి కుటుంబమంతా వాళ్లేరు వచ్చి, ఆనంద్‌ను కె. జి. హెచ్.లో అడ్మిట్ చేశారట. ఆ క్రితంరోజే ఆపరేషను జరిగిందట. డాక్టర్లు ఫరవాలేదని చెప్తున్నారట గాని, తల్లిదండ్రులు చాలా బెంగపెట్టుకుంటున్నారట.

"ఎప్పుడూ మిమ్మల్నీ, రజనినీ తల్చుకుంటూ ఉంటాడు" అంది హేమలత. శ్రీదేవికి దుఃఖం పొంగుకొచ్చింది. తనెంత కఠినహృదయురాలు ! ఆనంద్—ప్రేమను తిరస్కరించింది గాని, తననూ, రజనినీ అంతగా ప్రేమించే వ్యక్తి ఈ జీవితంలో తనకు లభిస్తాడా?

స్పెషల్‌వార్డులో, గదిద్వారంవద్ద రాజుగారు నిల్చొని ఉన్నారు. శ్రీదేవినీ, రజనినీ చూసి, వరండాలోనే ఆగమని సౌంజ్ఞచేశారు. శ్రీదేవి ఆగింది. రాజుగారు ఆమెను, తనతో కొద్దిదూరం తీసుకెళ్లారు. హేమలత గదిలోకి వెళ్లింది.

"చూడమ్మా ! ఆనంద్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. వాడు నీకోసం, రజనికోసం చాలా బెంగపెట్టుకుంటున్నాడు. వాడు నిన్ను ప్రేమించినట్లు తోస్తోంది. నీ అభిప్రాయం వాడికి చెప్పావా?" అని అడిగారు.

శ్రీదేవి తలవంచుకొని, ఏమీ జవాబివ్వలేదు. ఆమె కంటినుండి అశ్రువులు రెండు రాలిపడ్డాయి.

"వాడి పరిస్థితి చాలావరకు నీమీద ఆధారపడి ఉందని నా నమ్మకం. నువ్వు వాడిని అంగీకరించినట్లయితే వాడు మనకు దక్కుతాడని నా నమ్మకం. ఈ ముసలివాడిమీద ఆమాత్రం దయచూపించగలవా, తల్లీ !" అన్నాడాయన మెల్లిగా.

ఇక ఆపుకోలేక వెక్కివెక్కి ఏడ్చింది శ్రీదేవి. రజనికూడా, ఏం చెయ్యాలో తెలియక ఏడ్చేశాడు.

"ఆయన మనసు గ్రహించలేక, పొరపాటుపడి ఆయన్ని కష్టపెట్టాను. నన్ను క్షమించండి" అంది.

ఆ సమయంలో, అంతవరకు రజని—చెయ్యి పట్టుకున్న శ్రీదేవి, తన కళ్లు తుడుచుకోడానికి వాడి చెయ్యివదిలింది. వెంటనే రజని పరిగెత్తి ఆనంద్‌-గదిలోకి వెళ్లిపోయాడు. అది చూసి, రాజుగారూ, శ్రీదేవీ నవ్వారు.

"నువ్వుకూడా వెళ్ళమ్మా; నీ సాన్నిధ్యంలో వాడు పూర్తిగా కోలుకుంటాడు. నీ భవిష్యత్తును గురించి గాని, రజని గురించి గాని ఏమీ భయపడకు. ఆనంద్ చాలా మంచివాడు. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాడు. మీరిద్దరూ సుఖంగా ఉండాలని నే నాశీర్వదిస్తున్నాను" అన్నారాయన.

శ్రీదేవి ఆయనవద్ద సెలవు తీసుకొని, ఆనంద్ వైపు నడచి వెళ్లింది...

—ఐపోయింది. ★

లమ్మ తిరణాలకి ప్రయత్నాలు సాగుతున్నాయి. పీటపాడుగునా దిక్కూ దివాణం లేనట్లుగా పడి ఉన్న గంటాలమ్మ గుడి అందరూ కలిసి బాగుచేశారు. నాయుడులో ఉత్సాహం ఏ కోశానా లేదు.

నాయుడు

12 వ పేజీ తరువాయి

దొరని కసితీరా తిట్టుకొన్నాడు. ఖర్మ కాలి దొర సాంగత్యం కలిసింది. మేడగుట్ట సంతకెళ్లి ప్రొద్దు క్రుంకిన తర్వాత కావిడేసుకొని ఉలవలు మోసుకొస్తుంటే, దారి అటకాయించాడు దొర. "రంగసామి—దుకాణం దోచుకొస్తుంటే, పోలీసులకు కబురంది, మన ఊరుచుట్టూ మాటు పెట్టారు. ఈ అయిదు వందలూ నీ దగ్గర దాచు. తర్వాత నే వచ్చి తీసుకొంటా. చెప్పినట్టు చేస్తే పాతిక రూపాయి లిస్తాను. ఏమంటావ్ ?" మీసం మెలివేస్తూ అన్నాడు దొర. "నీ దొంగసొమ్ము నా దగ్గర దాచను. నీ కే సహాయం చెయ్యలేను" అన్నాడు నాయుడు బిక్కుబిక్కు మంటూ.

"నా మాట నెదిరించి బ్రతకలేవు నాయుడూ" అంటూనే దొర అయిదు వందలూ ఉలవలకింద దాచాడు. నాయుడు కిక మార్గం లేకపోయింది. మాట్లాడకుండా ఊళ్లోకి దారితీశాడు.

అయితే పోలీసులు దొరని పట్టుకొన్నారు. డబ్బు దొరకలేదు. నాయుడుకి గాభరా వేసింది. డబ్బు ఎక్కడ దాచేది. పోలీసుల కందజేస్తే, నమ్మరేమో ? తనకే బేడీలు తగిలించవచ్చు. ఒకవేళ నమ్మినా, దొర జైలునుంచి తిరిగివచ్చాకతనని బ్రతుకనిస్తాడని నమ్మక మేమిటి ? డబ్బు ఎక్కడ దాచేది. తాతల కాలం నుంచి వస్తూన్న కావిటిపెట్లో దొంగసొమ్ము దాచడానికి నాయుడు మనస్సు అంగీకరించలేదు. ఉలవల కావిట్లోనే ఉంచేసి మూల—గదిలో ఉంచాడు.

కరణంగారి పొలంలో పనికెళ్లి తిరిగి వచ్చేసరికి పెరటి గుమ్మం తెరచిఉంది. మూల—గదికి వేసిన తాళం బ్రద్దలుకొట్టా రెవరో. గదంతా ఉలవలు చిందరవందరగా పడున్నాయి. ఆత్రుతతో చూశాడు. అయిదు వందలూ లేవు. నాయుడు గుండె ఝల్లుమంది. దొర—ముఠాలోవాడే ఎవడో కాజేసుంటాడు. ఎవరితో చెప్పుకునేది ?

దొర విడుదలయి బయటికి వచ్చాడు. "నాటకమాడుతున్నావా, నాయుడూ ? దొరని మోసం చెయ్యలేవు. పదిహేను రోజులు గడువిస్తున్నాను. డబ్బు యిచ్చి తీరవలసిందే" నాయుణ్ణి దబాయించి పోయాడు దొర ఆ లోపుగానే మున్సబుగారు కబురంపారు పైడిపాలెం వెళ్లవలసిందిగా. తిరిగి వచ్చేసరికి వారం మయిపోయింది. మరిడయ్య చేత కబురంపాడు అప్పుడే ! ఊరు విడిచి పారిపోవాలి ! కాని ఎలా ? దొర దగ్గర పప్పు ఉడకవు. పోలయ్యనాయుడు—కూతురు 'రామి' ని వదలి ఎలా పారిపోయేది ? అయిదు వందలూ యిచ్చి తీరాలి. రామితో మనువాడ్డానికని నిలవేసుకుంటూ వచ్చిన సొమ్ము వంద—దాకా కావిడిపెట్లో ఉంది. ఇంకా నాలుగు వందలు ఎక్కణ్ణించి తెచ్చేది ? కూర్చుంటే లాభంలేదు. ఏదో ప్రయత్నం చెయ్యాలి.

పేరినాయుడుతో చెప్పాడు జరిగిందంతా. "నీ ఖర్మ కాలి అలా జరిగింది. నేనూ ప్రయత్నిస్తాను. ఈలోపులో నీ ప్రయత్నాల్లో నువ్వుండు" అన్నాడు పేరినాయుడు సిగరెట్టు పొగ వదుల్తూ.

అప్పటికే చీకటి పడింది. చలిగాలి వీచసాగింది. యింటికి పోయి ముసుగు తన్నాడు నాయుడు. రాత్రి తెల్లవార్లూ పీడ—కలలే.

ఝాము ప్రొద్దెక్కిన తర్వాత మెలకువ వచ్చింది నాయుడికి. శేషయ్య—కొట్టుకెళ్లి టీ తాగి, స్నానం చేశాడు. కావిడి—పెట్టె తెరచి, తల్లి యిచ్చిన ఒంటిపేట—గొలుసూ, ఉంగరం తీసుకొన్నాడు. నాయుడు మనస్సు వేదనతో నిండిపోయింది. "కోడలు—పిల్ల గడపలో కాలు పెట్టగానే నా పేరున దాని కివ్వాలి సుమా ఈ రెండూనూ" తల్లి ఆఖరి కోరిక తను తీర్చలేక పోతున్నాడు. రామిని పెళ్లి చేసుకొన్న తర్వాత గొలుసు ముచ్చటగా దాని మెళ్లో అలంకరిద్దా మనుకొన్నాడు. బావి దగ్గర చంద్రుడి సాక్షిగా రామి వ్రేలికి ఉంగరం తొడుగుదా మనుకున్నాడు. ఎన్నో కలలు; అన్నీ కల్లే!

"రెండింటిమీదా ఏభై రూపాయిలకన్నా ఎక్కువ ఇవ్వలేను" అన్నాడు షావుకారు.

"నీకు పుణ్యముంటుంది. రెండు వందలు యివ్వరాదూ?" నాయుడు బ్రతిమిలాడుకొన్నాడు.

"ధర లేదు నాయుడూ ! ఎక్కు విచ్చినా తాకట్టు విడిపించుకోలేవు. ఏభై కంటే కాసి

కూడా యివ్వలేను." మాట్లాడకుండా డబ్బు తీసుకు బయలుదేరాడు నాయుడు.

కరణం సుబ్బరాజింటి కెళ్లి అడిగాడు అప్పుగా ఓ మూడు వంద లిమ్మని.

"బ్రహ్మచారి ముండావాడివి నీ కేమని అవసర మొచ్చింది ? అయినా నా దగ్గర అంత డబ్బు లేదు. ఈ పాతికా ఉంచుకో.. తిరిగి యివ్వనక్కర్లేదులే." అడిగినప్పుడల్లా కాదనకుండా పనిచేసి నందుకు, అప్పుగా మూడు వంద లడిగితే దానంగా పాతిక రూపాయలు నాయుడు తీసుకున్నాడు.

ముప్పబింటికి వెళ్లాడు. ఇంచుమించుగా అదే సమాధానం. తనూ ఓ పాతిక యిచ్చుకుని చేతులు దులుపుకొన్నాడు.

"ఏరా, సోమరాజా ! క్రితం సంక్రాంతికి పెళ్లాం—చావు మీద కొచ్చిందని ఏడుస్తే, వంద రూపాయ లిచ్చాను. ఇంతవరకూ నిన్నడగలేదు. ఇప్పుడు నా కవసర మొచ్చింది. ఏమంటావు ?" నాయుడు అడిగాడు.

"సంగతి తెల్పండీ అడుగుతే ఎలా ? అయినా నీ డబ్బు పుచ్చుకొని పారిపోతా ననుకొన్నావా ?" సోమరాజు దూరంగా పోసాగాడు, నాయుడుకి సమాధానం యిస్తూ. నిజానికి సోమరాజు ఈ ఏడాదిలోనూ చాలా బాగుపడ్డాడు. నాయుడుకి వళ్లు మండుకుపోయింది. సోమరాజుని నిలదీసి అడిగాడు: "నా చావు—బ్రతుకుల సమస్య. నువ్వు లేదంటే కుదరదు." ఫలితం మరో పాతిక. ఓ చిన్న నవ్వు నవ్వుకొని నాయుడు బయలుదేరాడు. అయినవాణ్ణి, కానివాణ్ణి అడిగాడు. లాభంలేక పోయింది. పదో పరకో యిచ్చినవాళ్లు ఎందుకని అడుగుతున్నారు ? ఏమని సమాధాన మిచ్చేది ? మూడురోజు లయ్యేసరికి దగ్గరున్న వందతో కలిపి మూడు వందల పాతిక కూర్చగలిగాడు. ఈ డబ్బు ఇస్తే, దొర గడువిస్తాడేమోనని ఆశపడి, మరిడయ్యచేత కబురంపాడు. "దొర నీ మొర ఆలకించలేదు" మరిడయ్య సమాధానం తీసుకొచ్చాడు.

గంటాలమ్మ తిరణాలు మొదలయ్యాయి. ఊరి జనమంతా తిరణాల సంబరంలో పడ్డారు. దొంగ తనం చేస్తేనో! నాయుడికి చిన్న ఊహ కల్గింది.

"ఛా ఛా! యింత బ్రతుకూ బ్రతికి, దొంగ తనమా ?!" నాయుడు కసితీరా తిట్టుకున్నాడు అటువంటి ఆలోచన కల్గినందుకు.

ఇల్లు తాకట్టు—పెడ్దామని బయలుదేరాడు చివరి ప్రయత్నంగా. "ఆ పాడు కొంపమీద నీకు డబ్బు యిచ్చి నష్టపడలేము" అని ఉన్నవాళ్లు అన్నారు. నాయుడికి ఏడుపొచ్చింది.

రెండు రోజులు గడువుంది. నూట్ల ముప్పాతిక రూపాయలు సంపాదించాలి, దొర—పీడ వదుల్చుకోవాలంటే. తర్వాత రామిని పెళ్లాడి గుట్టుగా జీవితం గడపవచ్చు. మిగిలిన సొమ్ము ఎలా సంపాయించేది. చిన్నతనంలో ఆడిన మూడు ముక్కలాట జ్ఞాపకం వచ్చింది. ప్రోగయిన డబ్బులోంచి పాతిక రూపాయలు తీసుకొని తిరణాల్లోకి వెళ్లాడు. నాలుగైదు చోట్ల చాలా జాగ్రత్తగా ఆడాడు. చీకటి పడేసరికి పాతికని ఏభై చేయగలిగాడు. అంతే. ఉసురోమంటూ యింటికి పోయాడు. 'చెయ్యగల్గినదంతా చేశాను. రేపు దొరని కల్సుకొని అడుగుతాను. మిగిలిన సొమ్ముకి మరో పది రోజులు గడువిమ్మని' అనుకొంటూ కలత నిదుర పోయాడు నాయుడు.

సాయంత్రం లోపుగా దొర— సొమ్ము యివ్వాలి. దొరని కల్సుకొన్నాడు. "లాభంలేదు నాయుడూ ! ఖర్చు పెట్టుకొన్నప్పుడు ఏమయింది బుద్ధి ?" లంక—పొగాకు చుట్ట నములుతూ అన్నాడు దొర. మరిడయ్యా, సావాసగాడూ బాణాకర్రలు పట్టుకొని నిల్చున్నారు.

చెరువుకట్టమీద పేరినాయుడు కల్సుకొన్నాడు. "నాయుడూ, ఏమయింది కథ ?" నవ్వుతూ అడిగాడు.

"పిల్లికి చెలగాటం, ఎలుక్కి ప్రాణ—సంకటంలా ఉంది. ఎంత గింజుకొన్నా నూటయాభై తక్కువొస్తోంది" అన్నాడు నాయుడు దీనంగా.

"దానికేనా ? నేను రెండు వందలు సర్దగలను." పేరినాయుడు—మాట విని, నాయుడు ఒక్కసారిగా పేరినాయుడి రెండు చేతులూ పట్టుకొన్నాడు. పోయిన కళ తిరిగి వచ్చింది. "చచ్చి నీ కడుపున పుడతాను పేరినాయుడూ ...."

"అంత పనొద్దులే. నీ దగ్గర్నుంచి చిన్న సహాయం కావాలి మరి. ప్రతిఫలంగా నువ్వు డబ్బు తిరిగి యివ్వనక్కర్లేదు." పేరినాయుడు నాయుణ్ణి క్రీగంట చూస్తూ అన్నాడు.

మిసెస్ ఎండ్ మిస్టర్ రామారావులు స్టేషన్ ప్రవేశిస్తూ ఉండగా రైలుబండి వెళ్ళిపోయింది.

"నీ మూలంగానే ఇంత ఆలస్యమై బండి తప్పిపోయింది!" అన్నాడు మిస్టర్ రామారావు.

"మీ రంత తొందర పెట్టకపోతే తర్వాతి బండికి సరైన టైముకే వచ్చేవాళ్ళంగా !" అన్నది మిసెస్ రా. రా.

కె. వి. ఎస్. (చీరాల)

"నువ్వేం అడిగినా కాదనను" నాయు డన్నాడు ఆశగా. "మాట తప్పవుకదూ ?" పేరినాయుడు ప్రశ్నించాడు. సమాధానంగా చేతిలో చెయ్యి వేశాడు నాయుడు.

"నువ్వు కష్టాల్లో ఉన్నప్పుడు నీమీద దెబ్బ తీస్తున్నా ననుకోకు. రామిమీద నాకు మనసు కల్గింది. దాన్ని మనువాడ్దా మనుకొన్నా. నువ్వు ఈ ఊళ్లో ఉన్నంతకాలం దాన్ని పెళ్లాడ్డం కుదరదు. దొరకి డబ్బిచ్చిన తర్వాత, నువ్వీ ఊరు వదలిపెట్టి వెళ్లిపో. నీ యిల్లు కూడా అమ్మిపెట్టే బాధ్యత నాది. ఆలోచించుకో. మధ్యాహ్నం ఇంటిదగ్గ రుంటా." పేరినాయుడు సమాధానం కోసం ఆగక, పెడమొహం పెట్టి వెళ్లిపోయాడు.

నాయుడి నెత్తిమీద పిడుగు పడ్డట్లయింది. దొర—పీడ ఒదిలించుకొని జీవించాలని ఉంటే, పేరినాయుడు తప్ప మరో మార్గం లేదు. అయినా ఆ ఊళ్లో రామి—పాత్ర ఉండదు. రామితో పారిపోవడమనేది అసంభవం. దొర ఏనాటికైనా దెబ్బతీస్తాడు. పోలీసులకి చెప్తే, దొంగలకి సహాయం చేసినందుకు జైల్లో పడేస్తారు. ఒకసారి జైలుకి వెడ్తే, రామితో మనువు మసిలో కలిసినట్టే. అన్ని విధాలా చెడ్డాడు. పండులాంటి తన జీవితాన్ని నాశనం చెయ్యడానికి పూనుకొన్నా రందరూ. నాయుడి రక్తం ఉడికిపోయింది. నరనరాలు, ద్వేషం, కసీ, అసహ్యంతో నిండిపోయాయి. సంఘం అంటే చీదరింపు కల్గింది. కోపంతో వళ్లు వణకసాగింది. అదే పరిస్థితిలో ఒక నిశ్చయానికి వచ్చేశాడు. తల భారం దిగినట్లయిపోయింది.

పేరినాయుడు—దగ్గరకెళ్లి రెండు వందలూ తీసుకొన్నాడు. తిరణాల్లో కెళ్లి ఇరవై రూపాయలెట్టి చీర కొన్నాడు. చీర గంటాలమ్మ పాదం దగ్గర పెట్టాడు; పసుపూ, కుంకుమా చీరలో ఉంచుతూ. "నే చేసేదంతా నీ సాక్షిగా చేస్తున్నాను. నా క్షోభని అణచుకోలేక బలహీనతతో నే చెయ్యబోయే దురాగతాన్ని నువ్వు క్షమిస్తే చాలు, లోకం ఏమనుకొన్నా నాకు ప్రసక్తి లేదు. చీర నీ పాదాల దగ్గర పెట్టాను. ఆశీర్వదించు. రామికి దాన్ని కానుకగా యిస్తాను." నాయుడు కళ్లమ్మట నీళ్లు కారాయి. పూజారి రంగడు విస్తుపోయాడు.

చీర తీసుకుని పోలయ్యనాయు డింటికి వెళ్లాడు. పోలయ్య ఇంట్లో లేడు. రామి బయటికి వచ్చింది. నుదుట కాణీ అంత బొట్టు. గోచీ పోసిన కట్టు. కొప్పులో పచ్చ — గడ్డి తురుముకొంది. ముక్కుకి చీపురుపుల్ల పుడక. చెవులకి తిరణాల్లో కొన్న కర్ర — కమ్మలు. జీవకళ ఉట్టిపడుతూ వసంత లక్ష్మిలా ఎదుట కొచ్చిన రామిని చూడగానే, నాయుడు ఆవేదనతో కొంతసేపటివరకూ మాట్లాడలేక పోయాడు. చీర చేత్తో పట్టుకొని నిలబడ్డ నాయుణ్ణి చూసి రామి సిగ్గుతో అంది:

"మనువుకు ముందే బహుమాన మిస్తున్నావా మావా ?" రామి — మాటలు నాయుణ్ణి మరింతగా కలచివేశాయి. మరో సమయంలో ఆ మాటలు వింటే, అమృతం చిలికినట్లూ, ఆనంద డోలికలలో ఊగినట్లూ అనిపించేది నాయుడికి. ఇప్పుడో ఆ మాటలు తన నరాల్ని నలిపివేస్తున్నాయి. వ్యథిత హృదయాన్ని మరింతగా ఛిద్రం చేస్తున్నాయి. ఆవేశం అణచుకొంటూ, "గంటాలమ్మ దీవించి యిచ్చింది రామీ! నిన్ను పెళ్లి చేసుకొనే అదృష్టం నాకు లేదు. పేరినాయుణ్ణి పెళ్లాడి పది కాలాల పాటు సుఖంగా జీవించు" అని నాయుడు, చీర రామి చేతిలో పెట్టి వెనక్కి చూడకుండా వెళ్లిపోయాడు. నోట మాట రాక అచేతనురాలై, నాయుడు వెళ్లినవైపే చూస్తూ ఉండిపోయిందిరామి.

చింత — తోపులో మర్నా డుదయం పోలీసులు మూగాగు. రక్తపు మడుగులో బుర్ర బద్దలయిన దొర — శవం దారుణంగా పడిఉంది. రక్తపు మరకలతో ఉంది బాణాకర్ర పక్కనే. దొర మొలసంచిలో ఉన్న అయిదు వందలూ రక్తంతో తడిసిపోయి ఉన్నాయి. పక్కనున్న చెట్టు కొమ్మకి ఉరి పోసుకొన్న నాయుడు—శవం వ్రేలాడుతోంది. నలుగురూ నాలుగు విధాలుగా అనుకొన్నారు.

నిజం మట్టుకు గంటాలమ్మకి తెలుసు. పేరినాయుడు ఊహించగల్గాడు. నాయుడు అంత అఘాయిత్యం తలుస్తాడని పేరినాయుడు కలలో కూడా ఊహించలేదు. అసలు జీవితాలు నాశన మవడానికి కారణమయిన మరిడయ్య పిచ్చివాడై పోయాడు. ★

మనమూ-మన దేహస్థితి

17-వ పేజీ తరువాయి

వస్తుండగా, అవి పూర్తిగా నివారణ అయ్యేవరకు పరిపూర్ణ విశ్రాంతి, సమగ్రమయిన చికిత్స తీసుకోవాలి.

(6) స్వల్ప పరిమాణములలోనూ, ఆహారమధ్యంలోనూ తప్ప, ఆల్కహాలు అధికంగా ఉన్న పానీయములు తీసుకోరాదు. పరగడుపున అసలు తీసుకోరాదు. కొద్ది పరిమాణములలో బీరూ (ఆల్కహాలు 6%), నీళ్లతో పల్చబడిన వైనూ తీసుకోవచ్చును. అసలు తీసుకోకపోవడం ఉత్తమమైన పద్ధతి

(7) కూరలయొక్క, పళ్లయొక్క చర్మములూ, పీచుపదార్థమున్న వస్తువులూ, చిరుసై అరగని వస్తువులూ తీసుకోరాదు.

(8) నిలవవున్న మాంసాహారమూ, క్షారపదార్థాలూ, ఊరవేసిన ఆహారములూ, నిలవవున్న ఇతర వస్తువులూ పనికిరావు.

(9) వేపడం కూరలు తినరాదు.

(10) ఘాటయినవీ, కారమైనవీ అయిన వస్తువులు విసర్జించాలి

(11) ఎల్యూమినియం హైడ్రాక్సైడూ, మెగ్నీషియం ట్రైసిలికేట్ కలిపి తయారుచేసిన చూర్ణమును ఆహార—మధ్య—కాలములో రోజుకు రెండు మూడు సార్లు, రెండు మూడు చెంచాలు నమిలి మింగుతూ ఉండాలి. మధ్యాహ్నం, సాయంత్రం టీ ఆల్కలీలు తీసుకోడం మంచిది.

(12) మలబద్ధకం లేకుండా జాగ్రత్త పడాలి. అయితే ఇందుకు, లిక్విడ్ పేరఫిన్ (Liquid Paraffin) మెగ్నీషియా పాలు (Milk of Magnesia) తప్ప ఇరిటేట్ చేసే పదార్థాలు ఏవీ వాడరాదు.

(13) దంతములను శుభ్రంగానూ, రోగరహితంగానూ ఉంచుకోవాలి.


(14) ఏ ఔషధమునూ మాత్రగా తీసుకోరాదు. చూర్ణం చేసి, నీళ్లలో కలిపి తీసుకోవాలి.

(15) అల్సరు—రోగులు ఏస్పిరిన్ (Aspirin) వేగనిన్ (Veganin) వంటి ఔషధములు సేవించరాదు.

(16) ఏ కారణంచేతనయినా రోగం తిరగబెట్టినట్లు తోస్తే, వెంటనే అల్సర తీవ్ర స్థితిలో ఇవ్వవలసిన చికిత్స వెంటనే ఆరంభించాలి. లక్షణములు ముదిరేవరకు తాత్సారం చేయరాదు.

(17) వీలయినంతవరకు మనశ్శాంతి కలిగే పరిస్థితులను కల్పించుకోవాలి.

ఈ పై నియమములు చెప్పినంత తేలికగా అవలంబించదగినవి కావు. కాని ఆర్థిక స్తోమత ఉన్నవారూ, ఇంగితజ్ఞానమున్న వ్యక్తుల మధ్య జీవించేవారూ ప్రయత్నిస్తే, ఈ జాగ్రత్తలన్నీ అవలంబించవచ్చును. అప్పుడు మానిపోయిన అల్సర్లు మళ్లీ రావడం అసంభవమనే అనవచ్చును ★



రాజధాని కబుర్లు

9—వ పేజీ తరువాయి

తొంగిచూశాడు. అక్కడ దీపంకూడా లేక పోవటంవలన అతని హృదయం యింకా ద్రవించి పోయింది, పాపం! ఒంటరిగా రాత్రిళ్ళ అంధకారంలో ఇట్లా పడిఉండాలి అన్నట్లు నిట్టూర్చాడు. మళ్లీ వెళ్లి తన స్టేజీ దగ్గర నిలబడ్డాడు. కొంత వెనక్కు తిరిగి చూస్తే, అగాధం, వెనకాల. అగాధంలో పూరిపాకలు మిణుకు మిణుకు మంటు న్నాయి. వాటిని దాటితే, కొద్ది గజాల దూరంలో రైలుపట్టాలు; వచ్చే రైలు, పోయే రైలు, ఏకకాలంలో చూడచ్చు. అంటే రెండురైళ్ళున్నాయి లెండి! అటూ యిటూ చూస్తూ, గట్టిగా భూమిమీద కాళ్ళు మోపి, బస్సు కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ రూట్ ఆయనకు కొత్త కాదు. అయితే ఎప్పటికప్పుడు అక్కడ నుంచున్నప్పుడల్లా ప్రాణాలు బిగపట్టుకుంటున్నట్లుంది. బ్రతుమని బస్సు అమాంతం రావటం; అగాధానికి, సిమెంటు రోడ్డుకు మధ్యగా ఉన్న పాదం మేర, రాతి కట్టడం మీద కాళ్ళు పెట్టి సర్కస్ చెయ్యటం, ఈలోగా రయ్‌మంటూ ఏ రైలో పెద్ద కూత పెట్టుకుంటూ వస్తే, అదిరిపోయి 'పాతాళలోకం'లో పడిపోకుండా నిలబడటం ఎప్పటికప్పుడు సమస్యే. అక్కడ బస్సుస్టాండు అంటూ యేమీ లేదు. ప్రకృతి చల్లటి చూపు చూసింది. చెట్లు గుబుర్లుగా పెరిగి, ప్రయాణికులకు రక్షగా ఉన్నట్టున్నాయి. బహుశా యిదే కారణమేమో, బస్సుస్టాండు లేకపోవటానికి అని అనుకుంటూ ఉంటాడు. ఆయనకు ఎవరైనా నిందించాలంటే మనస్కరించదు. విమర్శ చేసేముందు సత్యాసత్యాలు తెలుసుకుని, తాను ముందు సంతృప్తిపడటానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. అవసరమొస్తే మాత్రం విసుర్లు విసరటానికి వెనుదీయడు. ఇంకా బస్సుకోసం నిరీక్షిస్తూనే ఉన్నాడు. చాలా బస్సులు వస్తున్నాయి; వెళుతున్నాయి. తానెక్కాల్సిన బస్సు మాత్రం రాలేదు.

ఈ బస్సుల విషయంలో ఆయనకు తీవ్రమైన అభిప్రాయాలున్నాయి. టైముకు రావు. క్రమశిక్షణ శూన్యం. బాధ్యతాయుతంగా ప్రవర్తించటం అంతకంటే లేదు. ప్రయాణికుల సౌకర్యాల కోసం ఏర్పడ్డ యీ బస్సులు వాటి విషయమే ఆలోచించవు. ఎంతోమంది ఎన్నో రకాలుగా వీటి విషయమై ఫిర్యాదులు చేసి విఫలమనోరథులయిన సంగతి కూడా ఆయనకు తెలుసు. దీనికి పరిష్కార మార్గము ఏమిటా అని, మనస్సులో తెగ వ్యథ పడుతూ ఉంటాడు. ఆశాకిరణం ఒకటి మెరిసింది, హఠాత్తుగా. సక్రమంగా, సమర్థవంతంగా ఈ బస్సులను నడపటానికి, రిటైరయిన మిలిటరీ అధికారి యీ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆదేశాలను తు. చ. తప్పకుండా అమలుచేయటం నేర్చుకుని, ఆదేశాలు ఇవ్వగల సర్వసేనాధిపతిగా పదవిని నిర్వహించిన వారు. అయితే ఆయన మంచి ప్లాను ఒకటి వేసి, దాన్ని అమలుచేయటానికిగానూ, ఉత్తర్వులవుతే జారీచేస్తారు. మరి వాటిని అమలుపరచటానికి అలాంటి మనస్తత్వం గల సిబ్బంది దొరకాలికదా మరి! లోపం ఎక్కడుందో మరి. ఈయనగారొచ్చి నాలుగు నెలలే అయిందనుకోండి. అయినా మార్పులేవీ చెప్పుకోతగినంతగా, రాకపోయేటప్పటికి మిస్టర్ శ్రీనివాస్, తీవ్రంగా నిరుత్సాహపడిపోయాడు. సనత్‌నగర్ నుంచి, నాంపల్లి వరకు 'ట్రైలర్ బస్సు' ఒకటి నడుపుతున్నారు. 'డబుల్‌డెక్' బస్సుమీద బస్సు. రాజధాని ప్రజలకు కొత్త కాదు గాని, బస్సు వెనకాల బస్సు మాత్రం ఇదే మొదటిసారిగా రోడ్డుమీద వెళ్లటం. దీన్ని ప్రవేశపెట్టి దాని ఉపయోగాన్ని చూసి, మిగతా చోట్ల కూడా ప్రవేశపెడదామని కార్పొరేషన్ వారి అభిప్రాయం. అయితే ఇంకోచోట కూడా ఇలాంటి బస్సు వెనకాల బస్సును చూసి, మిస్టర్ శ్రీనివాస్ ఆశ్చర్యపోయాడు; ఎన్ని రూట్లలో ప్రవేశపెట్టారేమిటి అన్నట్టు. తీరా ఎంక్వయిరీ చేస్తే, చెడిపోయిన బస్సును తీసుకువెళ్ళటం లక్షణంగా! ఇలాంటి దృశ్యాలు ఆయన కప్పుడప్పుడు తగులుతూనే ఉంటాయి కూడా! టైముకు రాకపోవటాలు కూడా బస్సులు తరుచూ 'ఫెయిల్' అవుతూ ఉండటంవలనేనని కూడా తెలుసుకున్నాడు. ఎండాకాలం అప్పుడే ముదిరిపోయింది. చాలాచోట్ల బస్సు స్టాండులు లేవు. ఎక్కడోదాకా ఎందుకు? సికింద్రాబాద్ రైలుస్టేషన్ ఎదురుగానే, ప్రయాణికులు ఎర్రటి ఎండలో వేడయిపోతూ నిలబడి ఉంటారు. వాళ్ల గతేమిటి అని జాలిపడ్డాడు. ఇది ఎవరో చెప్పాల్సింది కాదు; అందరికీ తెలిసిందే! రైల్వేవారే యీ పుణ్యకార్యానికి పూనుకోవటానికి ఒప్పుకున్నట్టు తెలుస్తోంది. వచ్చే వేసవికాలానికైనా మోక్షం కలుగుతుందేమో చూడాలి. ఆలోచనలు ఈ విధంగా ముక్కలు ముక్కలుగా అయిపోయి. కలవర పెడుతున్నాయి. ఇంతలోకి తా నెక్కాలసిన బస్సు వస్తున్నట్లు గమనించాడు. పలకరిస్తున్న ఆలోచనలను వెనక్కు తోసేసి, బస్సులోకి చొరబడి ఎక్కేశాడు. ఆ రోడ్డుమీద ట్రాఫిక్ మహా ఎక్కువయిపోయింది. ఈమధ్యనుంచే ప్రయివేటు కార్లు గాని, లారీలు గాని ముప్పై మైళ్లలోపు నడవవు. తా నెక్కిన బస్సు కదిలి పది గజాలు వెళ్లిందో లేదో, కీచుమంటూ వికృతంగా చప్పుడయింది. ఏ కార్నో 'సడెన్' బ్రేక్ వేసి ఆపేసినట్టున్నాడు. ఏమయిందో మరి! ★

'జంతువులు ఆలోచించగలవా?'

పై వారం సంచికలో డేవిడ్ ఎట్రిక్ ఈ ప్రశ్న చర్చిస్తారు! విజ్ఞానదాయకమయిన ఈయన వ్యాసాలు అందరూ చదివి ఆనందించ వచ్చు!

కలన నిర్మాణం కూడా తగినంత ముందడుగానే జరుగుతున్నది.

ఈ ట్రక్కుల్లో ఉండే స్వదేశీ పాలు 28.15 శాతంకన్నా ఎక్కువ ఉండదు. ఇందులో కూడా దేశంలోని ప్రయివేటు రంగంనుండి లభించే ట్యూబులూ, బ్యాటరీలూ, టైర్లు వగైరాలు 23.28 శాతం ఉంటుంది.

న్యూఢిల్లీ లేఖ

7—పేజీ తరువాయి

1964 నాటికి 50 శాతము, 1966 సంవత్సరాంతానికి 90 శాతము స్వదేశీ వస్తువుల పాలు పెంచేందుకు ప్రభుత్వం ఇటీవల 1962 నవంబరులో సుమారు రు. 2.11 కోట్ల విలువతో అదనపు కర్మాగారం, తత్సంబంధమైన సామగ్రి కొనుగోలుకు నిశ్చయించింది. ఇందువల్ల సుమారు 1.25 కోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యం ఖర్చవుతుంది.

ఆయుధాల మందుగుండు సామాను తయారీలో జాప్యం: 1959 ఏప్రియల్లో ప్రభుత్వం

ప్రస్తుత ఆయుధోత్పత్తి కర్మాగారాల విస్తృతి కవకాశాలను కల్పిస్తూ ఆయుధాలూ, మందు గుండు సామగ్రి తయారీకి పథకాన్ని ఒకదాన్ని ఆమోదించి మంజూరు చేసింది. వీటికి కావల్సిన వివిధ వస్తు సముదాయాన్ని సమకూర్చేందుకు, భారీగా నిర్మాణం కొనసాగించేందుకు ఒక విదేశీ సంస్థతో ఆ నెలలోనే ఒప్పందాలు కూడా జరిగాయి.

ఒప్పందం ప్రకారం ఈ యంత్రసామగ్రిని విదేశీ సంస్థ 1960—జులై, 1961 మధ్య సరఫరా చేయాల్సి ఉంది. కాని, దేశంలో తయారయ్యే భాగాలకు, విదేశం నుంచి వచ్చే దిగుమతి భాగాలను పోల్చి చూచుకునేందుకుగాను, ఆయుధోత్పత్తి కర్మాగారాల డైరెక్టరు జనరల్ కోరికపైన ఈ సరఫరాలు ఓ ఆరునెల్లపాటు వాయిదా వేయటం జరిగింది.

1962 మార్చికల్లా ఈ పథకంమీద—దిగుమతి వస్తువులపైన రు. 127. 89 లక్షలు, కర్మాగార యంత్రాలు, పనిముట్లు తదితరమైన వాటికి రు. 30.47 లక్షలూ, మొత్తం రు. 166.72 లక్షలు ఖర్చయింది. అయితే 1962 ఏప్రిల్ నెలాఖరుకు ఒక యూనిట్ మాత్రం నెలకొల్పి 11% స్వదేశీ యంత్రభాగాలను ఉత్పత్తి చేయటం జరిగింది. పథకం ప్రకారం ఈ తేదీ నాటికి 60 యూనిట్ల స్థాపనం, 31% దేశీయంగా భాగాలూ తయారుకావాలి.

వివిధ దుకాణాల్లోను మెట్రిక్ పనిముట్లు సమకూర్చేందుకుగాను, పనివారిని మెట్రిక్ పరిమాణాలు గూర్చి శిక్షణ గరపటం చాలా కష్టమైన పనిగా ఉందని పేర్కొనటం జరిగింది. విదేశాలనుండి యంత్రసామగ్రి రానందువల్ల భారీగా మందుగుండు సామాన్లను తయారుచేయటం ఇంకా ప్రారంభించనేలేదు.

కర్మాగారం నెలకొల్పటంలోను పని ప్రారంభించటంలోను గల జాప్యం : ఆయుధోత్పత్తి శాలల్లో, అల్యూమినియం మిశ్రమలోహం ఉత్పత్తిలో ఉపయోగించే త్రోపుడు యంత్రం (ఎక్స్ట్రూషన్ప్రెస్) కావాలని దరఖాస్తును 1952 ఫిబ్రవరిలో పెట్టుకోటం జరిగింది. ముఖ్య కర్మాగారానికి కావలసిన భాగాలో కలిపి 1954 ఏప్రియల్‌లో వచ్చింది. ఆ తరవాత అంటే 1955 సెప్టెంబరు 1957 జూన్‌లలో అనుబంధ సామగ్రికి పెట్టిన దరఖాస్తులు పొరపాటునో ఏమో సత్వర ఫలితాన్నిచ్చాయి ఈ సామాగ్రి 1957 జూన్, 1959 సెప్టెంబరులో వచ్చింది. ఈ యంత్రాల స్థాపనలకు కావలసినభవనాలనిర్మాణం1956మార్చిలో ప్రారంభమైనా నిర్మాణం పూర్తయింది మాత్రం 1960 మేలోనే. అంటే ముఖ్య భవనం నిర్మాణం 1958 లోను, భవనానికి గచ్చు చేయటం, విద్యుత్తు, నీటిసరఫరాలు, క్రేన్‌లు ఏర్పాటుకు పట్టాలు వేయటం 1960 మేలోనూ పూర్తయ్యాయి. 1961 లో ఈ కర్మాగారం పని ప్రారంభించింది. ఈ పథకంమీద 1962 నవంబరు నాటికి సుమారు రు. 37.20 లక్షలు వ్యయమైంది. దినసరి 8 గంటలు ప్రకారం పనిలో పెలినా 600 టన్నుల పరిశుభ్రమైన అల్యూమినియం, 300టన్నుల మిశ్రమలోహంతయారయ్యే బదులు 1962 సెప్టెంబరుతో అంతమయ్యే ఏడాదికి సుమారు 72 మెట్రిక్ టన్నుల అల్యూమినియం మిశ్రమలోహాన్ని మాత్రమే ఉత్పత్తి చేయటం జరిగింది.

సుమారు ఆరేళ్ల జాప్యంతో 1954 నాటికి పని చేయటం ఆపని ఉపయోగించుకోవటంలో గల అసమర్థత చూస్తే ఈ పథక నిర్ణయం ఎంత దోషభూయిష్టంగా ఉందో తెలుస్తుంది.

మరమ్మతుచేసిన తూటా గొట్టాలు వినియోగించటంలో అయిన దుబారా: ఒకే తరహా శక్తి కల మూడు రకాల తూటాలు 60,000 ఆయుధోత్పత్తి కర్మాగారంలో తయారుచేయాలని 1948 సెప్టెంబరులో ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 1950 లో ప్రభుత్వం, ఈ విధంగా ముందు సుమారు 100 రౌండ్లకు పనికివచ్చే మందుగుండు తయారుచేసి ఆ మందు పాత తూటా గొట్టాలు మరమ్మతుచేసి వాటిలో కూరి వాడాలని నిర్ణయించుకుంది. అందువల్ల ఈ ప్రయోగం సఫలమైన తర్వాతనే భారీగా నిర్మాణం కొనసాగించాల్సిన స్థితి ఏర్పడింది. దరిమిలా పాత తూటా గొట్టాలతో తయారైన తూటాలు టెక్నికల్ డైరెక్టరేట్ ఆమోదంపొందటం, 1951 ఏప్రియల్ నుండి భారీఎత్తున తూటాల ఉత్పత్తి ప్రారంభం జరిగాయి. ఆ పథకం ప్రకారం ఇంకొక ఆయుధోత్పత్తి కర్మాగారంలో 1951—52 లో సుమారు 59,982 పాత తూటా గొట్టాల మరమ్మతు జరిగింది. ఆ గొట్టాలకు మందుగుండు తయారీ కర్మాగారానికి అందచేయటం, ఇలా తయారైన తూటాలను 1957—58 లో ఉపయోగించటం జరిగింది.

ఈ పాత తూటా లుపయోగించి కొత్త తూటాల తయారీలో చాలా ప్రమాదాలు జరుగుతున్నట్లు వివిధ రక్షణ శాఖల నుండి వార్తలు, వ్యాఖ్యలు వచ్చినందువల్ల ప్రభుత్వం, 1960 మార్చిలో ఈ తూటాలను పూర్తిగా నిషేధిస్తూ ఉత్తర్వు చేసింది. సుమారు రు. 6.88 లక్షల విలువకు మరమ్మత్తయిన తూటాలు వోమూల పడటం పైగా ఇదివరకు మరమ్మతు తూటా గొట్టాలతో తయారైన మందుగుండు సామగ్రిని కూడా పూర్తిగా వినియోగం నుంచి తొలగించటం వల్ల ధనం బాగా దుబారా అయినట్లే.

సుమారు వో వంద ఇలాంటి తూటాల పరీక్షా, ప్రయోగాలు ఫలితాలు పూర్తి అయిన తర్వాతనే ఈ భారీ నిర్మాణం వాయిదా వేసిఉంటే ఇంత ధనం బూడిదపాలయ్యేది కాదు.

విదేశీ వ్యవహారాల శాఖకు సంబంధించినంతవరకు దాని తప్పేమీ లేదని, ఆ శాఖను విమర్శించేవారికి ఆ శాఖను గూర్చి అసలేమీ తెలీదని వాళ్ళేం మాట్లాడుతున్నారో వాళ్లకేమీ తెలియదని ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయం. వాళ్ళు మాట్లాడేదంతా అభాండాల పుట్టట! ★

లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు' (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమను గూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడి పదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం – యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13/- తపాలగుసుము రూ. 1-50· Phone: 229835·

COTTAGE INDUSTRY, (WN-52), P. B. 1262, Jamuna Road, Delhi-6.

నెలకు రు. 400 సంపాదించండి

డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్

ఫ్రీ హాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్, కలర్ స్కీముతో పెయింటింగ్, ఇతర డ్రాయింగ్‌పనులు నేర్చుకోడానికి 400 బొమ్మలుగల పూర్తి గైడ్. దీని సహాయంతో మంచి డ్రాయింగ్‌మాస్టరు, పెయింటరు, డ్రాఫ్ట్స్‌మన్ డిజైనరు(ఆర్టిస్టు) కావచ్చును. ధర రు. 6/– ట్రాన్సిస్టర్ రేడియో గైడ్: ధర రు 4. ఫోటోగ్రఫీ రు 3. ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు 1 అదనం.

VANDANA BOOK DEPOT,
(DP) Rafatganj, ALIGARH (U.P.)

జమ్మి వారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



సలహాలు యిచ్చుటకు నెలవారి మకాములు

స్థలము	తేదీ	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12	అజంత హోటల్, ట్రంక్ రోడ్:
సికిందరాబాద్	8	ఉ. 9 నుండి 12	తాజ్ మహల్ హోటల్. సరోజిని దేవి రోడ్.
హైదరాబాద్	9	ఉ. 9 నుండి 12	న్యూ తాజ్ మహల్ హోటల్, రెసిడెన్సీ రోడ్.
తెనాలి	12	ఉ. 9 నుండి 11	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	సా. 3 నుండి 5	రాజ్ మహల్‌లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర.
గుంటూరు	14	ఉ. 9 నుండి 12	ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16	ఉ.10నుండి 12	ఆనంద ఫార్మసీ, మెయిన్‌రోడ్.
రాజమండ్రి	19	సా. 3 నుండి 6	ఈశ్వరదాస్ కంపెనీ, ఇన్నీస్‌పేట
కాకినాడ	20	ఉ. 9నుండి 11	వి. ఎల్. మూర్తి & సన్, మార్కెట్ రోడ్
మదనపల్లి	28	ఉ. 9నుండి 11	బృందావన్ లాడ్జి.
చిత్తూరు	30	ఉ. 9 నుండి11	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్రా మంటపం వీధి.
ఖర్గపూర్	4	ఉ. 9 నుండి 11 సా. 3 నుండి 5	మెసర్స్ యునైటెడ్ మెడికల్ స్టోర్స్, ఎస్ టి.ఇ.155, రైల్వే మార్కెట్.
జంషడ్‌పూర్	15	ఉ. 9 నుండి 11 సా. 3 నుండి 5	మెసర్స్ సిటీ కెమిస్ట్సు, సాక్చి.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

17/283, హిందీ వీధి, గాంధీనగర్ పోస్టు, విజయవాడ-3.

బ్రాంచి: ఓరుగంటివారి వీధి, విజయనగరం.

గమనిక: అన్ని రోజులలో ఎప్పటివలే మా క్లినిక్ వద్ద సంప్రదించవచ్చును

కుటికురా ఆయింట్‌మెంట్

చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.



మూటవది సంవత్సరాలు ! ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట !

కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చలు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మారేడు కాయలూ, మొటిమలూ, గజ్జి మొదలైన వాటిని రూపుమాపి అవి మళ్లీ రాకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార నూనెలు, ఒరపును, చమట పొక్కులను, పురుగుల కాట్లనూ నయంచేస్తాయి ; కోతలూ, కాల్పులను మాన్పుతాయి.

కుటికురా ఆయింట్‌మెంట్

కుటికురా టాల్కం పౌడరు డబ్బా కొనండి — కుటుంబానికి అంతటికీ ఉపయోగపడే బహుళ వినియోగ టాల్కం పౌడరు



NATIONAL CO 3006

సినిమాలూ

11-వ పేజీ తరువాయి

"చిన్నమ్మ" తమిళంలోని "వీరపాండ్య కట్టబ్రహ్మన్" మనలో జాతీయతాభావాన్ని సమగ్రంగా పోషిస్తాయి. అలాగే మన మూఢ విశ్వాసాలను, కుల మత భేదాలను కూడా—ఈ చలన చిత్రాలు పారద్రోలుతున్నాయంటే అతిశయోక్తి కాదేమో! తమిళచిత్రమైన "పాసమలర్" హిందూ మహమ్మదీయ ఐక్యతను చక్కగా మనకు బోధిస్తోంది. అలాగే హిందీ చిత్రమైన ధర్మపుత్ర కూడా. గురుదత్ తీసిన "చౌదవీన్ కా చాంద్" ఘోషా పద్ధతివల్ల కలిగే అనర్థాలనూ, మిత్ర ధర్మాన్ని మనకు సుందరంగా చెపుతోంది. ఇటీవల వచ్చిన రాజకపూర్ చిత్రం "జిస్ దేశ్ మే గంగా బహతీ హై" మనలో, సమాజంలో అనేక కారణాలవల్ల దొంగతనాన్ని వృత్తిగా స్వీకరించినవారిని, సానుభూతితో సంస్కరించాలనే అభిలాషను రేకెత్తిస్తుంది. తెలుగు చిత్రమైనా కె. వి. రెడ్డిగారి "పెద్ద మనుష్యులు" చిత్రం మన సంఘంలోని కపట వ్యక్తుల (Hypocrites) విషయమై జాగ్రత్తగా ఉండమని హెచ్చరించదా! ఇక ప్రపంచ ప్రసిద్ధి పొందిన సత్యజిత్‌రాయ్ "అపూ సంసార్", "పథేర్ పాంచాలి" మొదలైన చిత్రాలు, వంగ దేశీయుల జీవనపథాన్ని మనకు పరిచయం చేస్తూ, కరుణారసంతో మన హృదయాలను భవభూతి నాటకాలవలె క్షాళన చేస్తాయి. ఈ చిత్రాలు ఇలా ఒకరి నొకరు అర్థంచేసుకొనటానికి సహకరిస్తూ జాతీయైక్యతకు మూలమైన భావైక్యమును కలిగిస్తున్నాయంటే విప్రతిపత్తి యేముంది!

ఇక ఒక్క విషయం. మన భారతీయ సంప్రదాయానికి చెందిన సంగీతాన్ని ఏ భాషా చిత్రంలోనుంచైనా మనము స్వీకరించవచ్చు. "బైజు బావ్‌రా", "బసంత్ బహార్" మొదలైన హిందీచిత్రాలలోని సంగీతము మనకు ఉపాదేయమే. అయితే ఇటీవల కొందరు ఇంద్రియాలను రెచ్చగొట్టే Rock-N-Roll సంగీతాన్ని హాలీవుడ్ చిత్రాలనుండి దిగుమతి చేసుకొంటున్నారు. అలాగే కొన్ని పాశ్చాత్య చిత్రాలను చూచి Crime చిత్రాలు తీస్తున్నారు. వీని అవాంఛనీయమైన ప్రభావం ఈనాడు ముఖ్యంగా మన యువక ప్రపంచంమీద బాగా కనుపిస్తోంది. దాని ఫలితాలను మనం చూస్తున్నాము. ప్రభుత్వం వీనిని అదుపులో పెట్టి మన సంస్కృతికి దూరం గాని విధంగా, ఉత్తమ సారస్వత కళాఖండాలను చిత్రాలుగా తీసేటట్లు చూస్తే, జాతీయ సమైక్యత అచిరకాలంలోనే సాధిస్తామనుకోవటానికి ఏ సందేహమూ లేదు. ★

[ఈ వ్యాసం పోటీలో బహుమతి పొందక పోయినా ఇక్కడ ప్రచురించాము.]



లలితా శివజ్యోతివారి "లవకుశ" రంగుల చిత్రంలో ఒక నృత్య సన్నివేశం

నికో
క్రిమిసంహార సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి

మీ చర్మాన్ని, మొటిమలు, పొక్కులు, పేయడంనుంచి కాపాడి పరిశుభ్రంగా ఆరోగ్యంగా వుంచుతుంది. దీనితో నిత్యం తల రుద్దుకొంటే, దీని క్రిమిసంహారసురగ, చుండ్రు రాకుండా కాపాడుతుంది. నిరుపమానమైన నికో క్రిమిసంహార సబ్బు మీకు మూడు విధాల లాభం చేకూరుస్తుంది: అది పరిశుభ్రంచేయడం, క్రిములను నాశనంచేయడం, సంరక్షించడం. మీ చర్మానికి కావలసిన సంరక్షణ నిత్యంచేయండి.



NATIONAL PD 9142

—మొట్టమొదటి క్రిమిసంహార సబ్బు, నిత్య ఉపయోగానికి.

అవీ - ఇవీ - అన్నీ

నేనుచూసిన హాలీవుడ్

[మా బృందం లాస్ ఏంజిలిస్‌లో నాలుగు రోజులు ఉన్నప్పటికీ హాలీవుడ్‌కి వెళ్లే ఏర్పాట్లు ఏమీ చేసుకోలేదు. కాని కొందరు హాలీవుడ్ స్టూడియోలలో ఒకటి చూసి తీరాలంటే కోక్స్ న్యూస్ పేపర్స్‌లో పనిచేస్తున్న శ్రీమతి పాట్‌స్మిత్ ఒక స్టూడియో చూసే ఏర్పాట్లు చేసింది. ఒకప్పుడు ఇది శామ్ గోల్డ్‌విన్‌ది. ప్రస్తుతం యూనివర్సల్ ఇంటర్‌నేషనల్ సంస్థ నడుపుతున్నట్లు తెలుస్తున్నది.]

మేము మొత్తం పదిహేడుమంది ఉన్నాము. నలుగురయిదుగురు గా టాక్సీలలో స్టూడియోకి బయలుదేరాము. దారిలో టాక్సీ డ్రయివర్ మాతో చెప్పాడు: ఎం. జి. ఎం, ట్వెంటియెత్ సెంచురీ మొదలయిన స్టూడియోలు కొన్ని ఊరికి చాలా దూరంగా ఉన్నాయని.

స్టూడియో బయటనుంచి చూడటానికి అంత గొప్పగా కనిపించలేదు! గేటువద్ద చిన్న గదిలో ఒక పోలీసు కూర్చుని ఉన్నాడు. అందరం పోగయిన తర్వాత శ్రీ స్మిత్—ఈయన ఒకప్పుడు సినిమాలలో పనిచేసేవాడు—ఈ పోలీసుతో వచ్చిన పని చెప్పాడు. ఆయన టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఉండగా మాకు స్టూడియో చూపించబోయే వ్యక్తి—శ్రీ ఉడ్ వచ్చి మమ్మల్ని కలుసుకున్నాడు. ఈయన ఒక ప్రొడక్షన్ కంపెనీలో పనిచేస్తాడు.

ఒక ఎత్తయిన జింక్ షెడ్ నిర్మాణం చుట్టూ చాలా కార్లు ఆగి ఉన్నాయి. ఒక్కొక్క కారు పక్కనా, కారు—యజమాని పేరు చిన్న నల్లని పలక మీద వ్రాసిఉంది—కార్లలో ఎక్కువగా కాడిలాక్‌లు రోల్స్‌రాయస్‌లు, జాగ్వార్‌లు ఉన్నాయి!

మేము గేటు దగ్గర నుంచుని ఉండగా చాలా కార్లు వచ్చి వెళ్లాయి. లోపలికి వచ్చే కార్లన్నీ తనిఖీ చేయబడివచ్చినా, బయటికి వెళ్ళేవారుకూడా పోలీసుకు చెప్పి—సెలవు తీసుకుని—వెళ్ళేవారు. అతను ఒకవేళ వేరెవరితోనయినా మాట్లాడుతూ అటు చూడకపోయినా హారన్ మోగించి, పలకరించి మరీ వెళ్ళేవారు.

కొంతసేపటికి జింక్ షెడ్డు లోపలికి వెళ్లాము. బయటికి ఎంత సామాన్యంగా కనిపించిందో లోపల అంత అట్టహాసంగా ఉన్నది.

సుమారు ముప్ఫయ్ నలభయ్ సంవత్సరాల క్రితం పారిస్ (ఫ్రాన్స్) లో ఒక వీధిని పోలిన సెట్టుమీద షూటింగు జరుగుతోంది. టెక్నికలర్—లేదా డీలక్స్ అయి ఉండవచ్చు!—చిత్రం కాబట్టి అంతా అతి వాస్తవంగా కనిపించేట్లు చేశారు. వీధికి ఎడమవైపు ఒక బార్, కుడివైపు మూడు నాలుగు అంతస్తుల కట్టడాలూ, వీధి చివర స్క్రీన్ మీద వేసిన, దూరంగా కనిపించే దృశ్యాలూ, రాత్రి సీను కాబట్టి వీధి—లైట్లూ, ఆకాశం—రంగుసూచించే లైట్లు స్క్రీన్ వెనుకా—నిజంగా పారిస్ వీధిలాగే ఉన్నది. పైన పంపుల లోనుంచి నీటిజల్లు పడే ఏర్పాటు కనిపించింది—మేము చూసే సీను వాన కురుస్తున్నప్పుడు తీసేది.

షూట్ అయ్యే సినిమా పేరు 'ఎమ్మాలదూస్'. ఇది ఒక ప్రఖ్యాత అమెరికన్ రచయిత నవల ఆధారం **చేసుకొని తీసే సినిమా, డైరెక్టర్ శ్రీ బిల్లీ వైల్డర్**



కానిస్టేబుల్ కూతురు సెట్ మీద ప్రొడ్యూసర్ సత్య హీరో కాంతారావు (రూప)



'మమకారం' చిత్రంలో సావిత్రి

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

నేను చూసిన హాలీవుడ్

—'సమ్ లైక్ ఇట్ హాట్' మొదలైనవి ఈయనే తీశాడు. పొట్టిగా, బట్టతలతో, షర్టువంటి చొక్కా వేసుకుని సిగరెట్ కాలుస్తూ కెమెరామాన్‌తో మాట్లాడుతున్న ఒక వ్యక్తిని చూపి ఆయనేనని చెప్పాడు శ్రీ ఉడ్.

నటీనటులు అందరికీ కాలానికి సరిపోయే దుస్తులు వేశారు. చివరికి 'వీధి' లో అతికించి ఉన్న పోస్టర్లూ, ఒక 'న్యూస్ స్టాండ్' లో వేలాడుతున్న పత్రికలూ కూడా సినిమా కథ జరిగిన కాలానికి సంబంధించినవే! తలుపులవద్ద, మూలలలో కొందరు స్త్రీలు నిలబడి ఉన్నారు. వీరు పారిస్ వారకాంత లన్నమాట. (పారిస్‌లో నేడు ప్రతి 10,000 మందికీ 122 మందీ, లండన్‌లో 83 మందీ, బెర్లిన్‌లో 248 మందీ ఉన్నారని వినికిడి. భారతదేశానికి సంబంధించిన వివరాలు ప్రచురణ అయినట్లు లేవు.)

వీధి చివర 'హీరో, హీరోయిన్' లు నిలబడి ఉన్నారు. వీరు జాక్ లెమన్, షర్లీ మెక్‌లెయిన్‌లని తెలిసింది. ('ది అపార్ట్‌మెంట్'లో వీరిద్దరూ నటించారు.)

ఇంతలో షూటింగు ప్రారంభమయింది పైనుంచి వాన కురిపించటం మొదలుపెట్టారు. శ్రీ విల్డర్ 'డైరక్ట్' చేశారు. కొంతసేపటికి షూటింగు ఆగిపోయింది. మా బృందంలో కొందరు సినిమా నాయకనాయికల వైపుకి వెళ్లబోయారు. మొదట అయిష్టము చూపినా, అక్కడ స్టూడియోవారు చివరికి వారిని వెళ్లనిచ్చారు. అంతటితో ఆగక ఫోటోలు కూడా కావలిస్తే తీసుకోవచ్చునన్నారు. అయితే వీరిద్దరికీ మరీ దగ్గరగా పోవద్దన్నారు.

ఈ విధంగా కొంచెంసేపు గడిచినా, మాలో కొందరికి విసుగుపుట్టి మేము చూస్తున్న సెట్ కాక, ఇంకా ఏవయినా ఉన్నాయా అని ఇటూ అటూ చూశాము. మాకు వెనుకగా మరొక సెట్ ఉందని తెలిసి అక్కడికి వెళ్లగా అదీ ఒక పారిస్ దృశ్యమేనని తెలిసింది. ఒక ఫవున్‌టెన్ వగైరాలు ఉన్నాయి. ఎక్‌స్ట్రాలు మొదలయినవారు కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు. మాలో ఒకరు—హాంకాంగ్ న్యూలైఫ్ ఈవెనింగ్ పోస్ట్ సంపాదకుడు శ్రీ సిడ్నీ లూ—వారితోబాటు ఫొటోలు తీయించుకున్నాడు!

మరొక రెండు మూడు సార్లు సీను షూటింగు జరిగిన తర్వాత సెట్టుమీదనుంచి బయటికి వచ్చేశాము. గమనించదగిన ఒక విశేషం—కెమెరా పని చెయ్యటం మొదలుపెట్టేముందు 'నిశ్శబ్దం' గా ఉండమని ఎవరో అరిచినా, మిగతావారు అంతగా పట్టించుకున్నట్లు కనిపించలేదు! అక్కడ పని చేసుకుంటున్నవా రెవరూ మమ్మల్ని అంతగా పట్టించుకోవటలేదు కూడా.

జింక్‌షెడ్ వదిలి బయటికి వచ్చేస్తూ ఉండగా శ్రీ ఉడ్ చెప్పాడు: సెట్టింగ్ చాలా బాగుండటంచేత 'లైఫ్' (వారపత్రిక) వారు దాని 'కలర్ ఫొటో' లు తీసి, ప్రచురించబోతున్నారుట.

స్టూడియో వదిలి వెళ్లిపోయేముందు శ్రీ ఉడ్ మాకు మరికొన్ని విషయాలు చెప్పాడు: (1) హాలీవుడ్‌లో నటీనటులు—కనీసం పెద్ద రకంవారు—ఒకే సారి ఒక సినిమాలో కన్నా నటించరు. (2) ఒకటి కంటే



'లవకుశ' చిత్రంలో గిరిజా, రేలంగి



కృష్ణార్జున యుద్ధంలో సరోజాదేవి, నాగేశ్వరరావు

పిక్చర్ కాబట్టి కొంచెం ఎక్కువ కాలం పట్టినా నిర్మాణం ఆరు, ఏడు నెలలలో (సాధారణంగా) సినిమాలు ముగించివేస్తారు. (3) షూటింగ్ ఎప్పుడు జరగాలి అనేది ప్రొడ్యూసర్, డైరెక్టర్ల మీద ఆధారపడి ఉంటుంది. నటీనటులు, పిలిచినంత వరకూ పేరు చెప్పినట్లు వస్తారు.

గేట్‌వద్ద పోలీసుకి మా 'థాంక్స్' చెప్పి, శ్రీ ఉడ్ వద్ద సెలవు తీసుకున్నాము.

మర్నాడు రాత్రి ఏదో విందుకు వెళ్ళాము. అక్కడ శ్రీ స్మిత్‌తో ఇవీ అవీ మాట్లాడుతూ, స్టూడియో చూపించినందుకు కృతజ్ఞులమని చెప్పాను. అప్పుడు అతను, "ఈ సెట్‌ని చూద్దామని జె. ఎఫ్. కె. కూడా ప్రయత్నించినా, స్టూడియోవాళ్లు ఒప్పుకోలేదు తెలుసా?" అని అడిగాడు. మాతో ఇది విన్నవారమంతా ఉచితమైన ఆశ్చర్యం ప్రకటించా.....

శ్రీ॥ రా॥

అవీ - ఇవీ - అన్నీ

బంగారుపతకం పుచ్చుకున్న బెంగాలీ సినిమా

బెంగాలీవాళ్లదగ్గర మంచి బయస్కోపులున్నాయన్నసంగతి తెలుగువాళ్లేకాదు; సెంట్రల్ కమిటీకూడా మరోసారి ఒప్పుకుంది. "దాదా ఠాకుర్" అనే బెంగాలీ ఫీచర్ చిత్రం 1962 వ సంవత్సరపు ఉత్తమచిత్రంగా 'అవార్డు' పుచ్చుకుంది. దాని ప్రొడ్యూసర్‌కు 20 వేల రూపాయలు రొక్కం, దానిదర్శకునికి రు 5వేల రొక్కం పురస్కారంగా లభిస్తుంది. అఖిలభారత స్థాయిని రెండో చిత్రంగా 'అభిజన్'(సత్యజిత్‌రాయ్)వచ్చింది.ఇందులో ఆశ్చర్యం లేనేలేదు. ఇదీ బెంగాలీదని వేరే చెప్పనూ అక్కరలేదు. దీని నిర్మాతకు రు 10 వేలు, దర్శకునికి 2500 రూ. లు రొక్కం యిస్తారు. పోతే, మెరిటు సర్టిఫికేటు రాజభాషాచిత్రం "పితేలాభాయ్"కి వచ్చింది.



చదువుతున్న అమ్మాయిలలో ఒక దృశ్యం

ప్రాంతీయ స్థాయి అవార్డులు

కొన్ని అనుకున్న చిత్రాలు—ముఖ్యంగా తెనుగు తమిళం ఈ గౌరవాన్ని పుచ్చుకోడం మనల్ని ఆనందింపచేస్తుంది.సాధారణంగా చరిత్ర—చిత్రాలుతీస్తే మాంచి ప్రశంసలు వస్తాయన్నది మనం ఎరిగివున్నాము.

ఉదా : తెనాలి రామకృష్ణ, మహాకవి కాళిదాసు రెండూ చరిత్రలు కావేమో గాని, చారిత్రాత్మకాలు) అలాంటివిగాదు; అంతకంటే చరిత్రాత్మకం శ్రీ కృష్ణదేవరాయులు కథ. దీన్ని ఆధారంగా తీసిన చిత్రం "మహామంత్రి తిమ్మరుసు"— ఈ చిత్రానికి, రాష్ట్రపతి—రజితపతకం వచ్చింది. ఒక మంచి "అటెంప్ట్"ను గౌరవించడమేకాదు— ప్రోత్సాహమివ్వడంకూడా యిది.

"మహామంత్రి తిమ్మరుసు" లాగే, ఆ కోవలో రజిత పతకాలను పుచ్చుకున్న చిత్రాలు "నెంజిల్ ఒర్ ఆలయం" (తమిళం : శ్రీధర్) "సాహెబ్ బీబీ ఔర్ గులామ్" (హిందీ: గురుదత్) చిత్రాలున్నాయి. గొప్పతనం దాని కొలతబద్దలా యిలాంటివి అని మనం అనలేంగాని, 'తిమ్మరుసు' చిత్రం దర్శకత్వం వహించిన శ్రీ కామేశ్వరరావు, కాళిదాసును డైరెక్టు చేసిన శ్రీకామేశ్వరరావుఒక్కరేకావడంగమనార్హం.అదేఆయన ప్రత్యేకత. 'తిమ్మరుసు'చిత్రం బాక్సాఫీసుదగ్గర బాగా పోలేదని అనుకున్నాం గాని, ఈ గౌరవం రావడంతో మనం అంతాఆనందించుతున్నాము.చిత్రీకరణలోనేగాక కథావస్తువులలో కూడా కొత్తదనం రాణిస్తుందనడానికి యిదో ఉదాహరణ. ఈ రజితపతకం అందుకున్న నిర్మాతలను దర్శక సాంకేతిక నటీనటులను అభినందిస్తున్నాము. "సాహెబ్ బీబీ ఔర్ గులామ్" రాసిన రచయిత సినిమా చూస్తే "ఆహా! నే రాసినంత బాగా సినిమా కూడా తీస్తారన్నమాట" అని సంతృప్తికరంగా నిట్టూర్చవచ్చును. "నవల"ను తెరకెక్కిస్తారూ అంటే రచయితకి స్ఫురించే మొదటి పదం "ఖూనీ"కాని యీ చిత్రం దారి వేరు. మీనాకుమారి గురుదత్‌ల నటనా, వహీదారహమాన్



వర్ధమాన నటి కుమారి రాజశ్రీ (రూప)


సహజసిద్ధమైన లావణ్యం యీ చిత్రాన్ని "ఓహో" అనిపింపజేస్తే, దీని చిత్రీకరణంలోని చిత్తశుద్ధి మురిపింప జేస్తుంది మనల్ని. ఇక పతకాలను పరిగ్రహించేయ. యోగ్యతా పత్రాల జాబితాలోకి వస్తే "కులగోత్రాలు", "సిరిసంపదలు" అనే మన రెండు చిత్రాలు ఈ "యోగ్యత"ను పొందాయి. "కులగోత్రాలు" దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మకు ఈ పద్యమే పతకులకు అందించడం జరిగింది. "భార్యాభర్తలు"కు కూడా ప్రైజువచ్చింది. ఆసంగతి మనం మరువలేదు కదా.

ఏయితే ధైర్యంగా కొత్త పోకడలు పోయి పెద్ద అవార్డులను పొందడానికి యీ రెండుచిత్రాలూ ఒక "మెట్టు." ఈ చిత్ర నిర్మాతలకు, దీని దర్శక సాంకేతిక నిపుణులకు, నటీనటులకు అభినందనలు. 'కథానాయిక'కు ఆంధ్ర సచిత్రవారపత్రిక యిదివరకే పేర్కొన్నట్టు యిదో మంచి మలుపు. ఈమెన "తెరమీద తెరవెనుకల" పాఠకులు యీ వారమే చదువుతారు కూడా ఇక 'సిరిసంపదలు' అనుభవం గల వ్యక్తుల సహకారంతో తీసిన చిత్రం యిది(పి. పుల్లయ్య) దీనికి యోగ్యతా పత్రం రావడం సమంజసమే. ఇందులో శ్రీమతి శాంత కుమారి నటన మెచ్చదగదిగా ఉంది. దీని దర్శక సాంకేతిక, నిర్మాత, నటీనట బృందానికి మన అభినందనలు.

తమిళ చిత్రాలలో ఈ కోవ యోగ్యతను "అన్నై", "శారద"లు చూరగొన్నాయి. "అన్నై" చిత్రం బహుశా 'భానుమతి' నటన మినహాయిస్తే ఎలా పరిణమించేదో ఊహించలేంగాని, ఆమె నటన ఈ చిత్రంలో ఉత్తమస్థానం అందుకున్నది. 'అన్నై' పాత్రచిత్రణలో ఉన్న లోపాలు గనుక యీమె నటన కప్పిపుచ్చకపోతే ఆ 'పాత్ర' సానుభూతి నోచుకోకపోయేది. చిత్రంలోని తతిమ్మా సరంజామా అంతా యీమె ప్రదర్శించిన నటనముందు వెలవెలబోవడంతో యీ చిత్రానికి విజయమూ, యోగ్యతకూడా లభ్యమయ్యాయి. ఈ చిత్రంలోని 'అమ్మ' నిజంఅమ్మకాదు. 'పెంపుడు తల్లి' ఈమె లోనిది "కడుపు తీపి"కాదు పెంచిన మమకారం— మమకారంకూడా కాదు; అహంకారం— 'భానుమతి' ఈ పాత్రను ప్రేక్షకులనించి కన్నీళ్ళు పిండి పోసింది. నటి 'పాత్రను' అధిగమించి నటించడం అంటే ఏమోఅనుకునేవాళ్ళమునుగాని, "భానుమతి"లో 'అన్నై' "పాత్ర" జీవించడంవల్లనే ఈ చిత్రానికి 'ఈ స్థాయి' వచ్చిందనిపిస్తోంది. 'భానుమతి' "పరిణతి" పర్యాయపదాలు గనుక ఈ యోగ్యత హర్షదాయకం. ఈవిధంగా ఆయా చిత్రాల నిర్మాత, దర్శక సాంకేతిక నటీనట బృందాలకు అభినందన పరంపర కురిపించాక మరొక సంగతిని గమనించాలి మనం. 'కథ'లకు "ప్రథమ" "ద్వితీయ" బహుమతుల నిస్తామని అన్నట్టు జ్ఞాపకం— కాని అలాంటిదేమీ జరుగలేదు. అంటే 'కథ'లకొక స్థాయి నిర్ణయించి రచయితకు అవార్డు నివ్వడం సాధ్యపడలేదన్నమాట. ఇది కేవలం పొరపాటేగాక, సీరియస్‌గా ఆలోచించాల్సిన సంగతి అనిపిస్తోంది. "ఫామిలీ ప్లానింగ్"మీద తీసిన సినిమాకి యిద్దామనుకున్న 'అవార్డు'ను యివ్వలేక పోయారు. కారణం ఒకే ఒక్క చిత్రం ఈ పోటీకి వెళ్ళింది. అది ఏమీ నెగ్గలేకపోయిందని తెలుస్తోంది. 'ప్రి'

పరువు ప్రతిష్ఠ

[illegible] 1 [illegible] 'పరువు ప్రతిష్ఠ'



పార్లమెంటు సభ్యులు, మహారాజ్ కుమార్ డా॥ విజయకుమార్, కుమార్తె కళా కామాక్షీదేవికి, కుమార్ ధీరేంద్ర ప్రతాప్‌సింగ్‌తో వివాహం జరిగినప్పుడు రాష్ట్రపతి తరఫున ఒరిస్సా గవర్నర్ శ్రీ విశ్వనాథ్‌దాస్ బహుమతిని అందజేశారు.

అని నామకరణం చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అంజలి, రామారావు, రేలంగి ప్రభృతులు నటిస్తున్నారు. సాతనూర్ డామ్‌వద్ద ఒక పాట చిత్రీకరణం మొన్న ఈ మధ్య చేయడంతో, ఈచిత్రం ఇంచుమించు పూర్తి అయినట్లే.

రేలంగికి ప్రభూఫిలింస్ సన్మానం

పోయిన నెల షోలాపూర్ లో శ్రీ రేలంగికి సన్మానం జరిగింది. ఆ సందర్భంలోనే ఈ హాస్యనటుని ప్రభూఫిలిమ్స్‌వారు వారి ఆఫీసుకు తీసుకొని పోయి పూలమాలలతో సత్కరించినట్లు తెలుస్తోంది. ఆ సంస్థ అధిపతి శ్రీ యస్. దుర్గారావు శ్రీ రేలంగిని పూలమాలలతో సత్కరించారు. ఈ సన్మానోత్సవంలో శ్రీయుతులు మాధవపెద్ది, చదలవాడ, వల్లం రామమూర్తి పాల్గొన్నట్లు తెలుస్తోంది.

సినీమాతారల చిరునామాలు

సంకలనం: "సోమ" వెల: 40 పైసలు.

సుమారు 50 పేజీలు త్రివర్ణ ముఖచిత్రంతో తారలు మొదలు స్టూడియోలు వరకూ అన్ని చిరునామాలు పొందుపరచిన ఈ పుస్తకం ముద్రణ బాగుంది. గెటప్ కూడా బాగుంది. వెల సరసము. దీని ప్రచురణ: చలనచిత్ర ప్రచురణలు. 7, నాగేశ్వరరావు రోడ్, మద్రాసు-17

వచ్చేవారమే ప్రత్యేకవ్యాసం!

- శ్రీమతి 'జగత్ ప్రఖ్యాతి గాంచిన అందాల అగ్రశ్రేణి తార' ఐతే, శ్రీవారి కైసందిన జీవితం ఎలావుంటుంది?
- అర్ధాంగి అంతర్జాతీయ అందాలతార ఐనప్పుడు భర్త్ర జీవితంలోని 'థ్రిల్' ఎలాంటిది ?
- ఇల్లాలు పాపులర్ స్టార్ : ఆమె భర్తగారి అలవాట్లూ పొరపొచ్చాలూ పోట్లాటా అవీ ఎలా వుంటాయి ?

ఒక అనుభవజ్ఞుని సమాధానాలను వచ్చేవారమే మా పాఠకులకు వ్యాస రూపంలో అందిస్తాము.

ఆంధ్రసచిత్రవార పత్రిక ముఖచిత్రం పోటీ!

బహుమతి రు 300

ముఖచిత్రంలో కొత్తదనం కల్పించేందుకని పై పోటీ నిర్వహించదలిచాము. చిత్రకారులు మాతో సహకరించి పై పోటీ జయప్రదంగా జరిగేట్లు చేస్తారని ఆశిస్తున్నాము.

నిబంధనలు:

- చిత్రం వర్ణచిత్రమై ఉండాలి.
- చిత్రం సుమారు 20×28 సెంటిమీటర్ల సైజుకి సరిపోయేట్లు ఉండాలి కాని, చిత్రపటాలు 40×56 సెం మీ. ను మించి ఉండరాదు.
- చిత్రాలు కాగితం మీదనే వేయాలి. కాన్వాస్‌లు మొదలయినవి స్వీకరించబడవు.
- చిత్రం వస్తువు ఏదయినా ఉండవచ్చు కాని, 1. వ్యంగ్య చిత్రాలయితే మంచిది; 2. ప్రబంధ సుందరీ మణుల చిత్రాలు మొదలయినవి పంపవద్దని ప్రార్థన; 3. ప్రాచీన శిల్పాలకు నకిళ్లు కాకుంటే మంచిది.
- చిత్రంమీద చిత్రకారుని పేరు తప్ప వేరే ఏదీ వ్రాసి పంపరాదు.
- చిత్రాలు 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1'కి 30.4.'63 లోపల మాకు అందేట్లు పంపాలి.
- చిత్రాలు తిప్పించుకోగోరేవారు తగుమాత్రం తపాలా బిళ్లలు జతపరచి పంపాలి.
- పోటీ తుది నిర్ణయం సంపాదకునిదే. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
- పోటీలో బహుమతి పొందని చిత్రాలు కొన్ని మామూలుగా వాడుకోవచ్చు.
- ఫలితాలు 24-5-'63 సంచికలో తెలియచేస్తాము.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra PatrikaPress 6 & 7, Thambuchetty Street



విశాలాంధ్ర ప్రజానీకానికి మరో శుభవార్త!
ఇంతకుముందు
ముద్దుబిడ్డ
ఎం.ఎల్.ఏ
అత్తా ఒకింటి కోడలే!
ANUPAMA
ముచ్చటైన చిత్రాలతో మిమ్ములను మురిపించిన సంస్థ
అనుపమ ఫిలిమ్సు
పెండ్యాల సంగీతంతో
ఆరుద్ర పాటలతో
తిలక్ దర్శకత్వంతో
త్వరలో సమర్పించు సాంఘిక సమస్య
ఈడూ జోడూ
పినిశెట్టి అన్నట్టు—ఈ చిత్రంలో మాటలు ముత్యాల మూటలు
ఇది పూర్ణా విడుదల
REVA